Published from Ananthapuramu
PRGI NO:APTEL/2023/90641

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




అనంతపురము ANANTHAPURAMU | సంపుటి:03 Vol.No.03 | సంచిక:30 Issue No.30 | శుక్రవారం Friday | మార్చి 13, 2026 13, December 2026 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor: Ankireddypalle Ramamohan Reddy | పేజీలు :12 Pages 12 | వెల: 3 రూ Rs 3\-

published from Vijayawada, Ananthapuramu, Eluru, Kadapa, Kakinada, Tirupathi Circulated at AndhraPradesh & Telangana




# పెట్టుబడులను ఆకర్షించండి

◆స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో కలెక్టర్లకు ర్యాంకింగులిస్తాం
◆కమిట్మెంట్... కన్విన్స్... కో-ఆపరేట్
◆పెట్టుబడులను రాబట్టేందుకు కలెక్టర్లకు 3C ఫార్ములాను నిర్దేశించిన ముఖ్యమంత్రి
◆అమరావతిలో క్రియేటీవ్ సిటీ, హిందూపూర్‌లో ఎలక్ట్రానిక్ సిటీ ఏర్పాటుపై సీఎం చంద్రబాబు ప్రకటన
◆6వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో పెట్టుబడులు, టూరిజం శాఖలపై సీఎం సమీక్ష

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:-

పెట్టుబడులు రాబట్టడం ఆయా శాఖలకు సంబంధించిన అంశంగా కాకుండా... జిల్లా కలెక్టర్లు కూడా బాధ్యతగా తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశం చేశారు. ఈ మేరకు పెట్టుబడులు రాబట్టుకునేలా సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు. జిల్లాల్లో పెట్టుబడులను రాబట్టేలా కలెక్టర్లు కమిట్మెంట్‌తో పెట్టుబడిదారులను అన్వేషించి... పెట్టుబడులు పెట్టేందుకు కన్విన్స్ చేసి... ముందుకు వచ్చిన వారికి పూర్తిగా కో-ఆపరేట్ చేయాలంటూ జిల్లా కలెక్టర్లకు 3C ఫార్ములాను సీఎం చంద్రబాబు నిర్దేశించారు. 6వ జిల్లా కలెక్టర్ల సమావేశం రెండో రోజున ముఖ్యమంత్రి వివిధ అంశాలపై సమీక్షించారు. పెట్టుబడి, టూరిజం శాఖలపై జరిగిన చర్చలో సీఎం కీలకాంశాలు ప్రస్తావనకు వచ్చాయి. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..."రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులను వేగంగా గ్రౌండ్ అయ్యేలా చర్యలు చేపట్టాలి.

మిగతా 2లో..

## అటవీ శాఖ పనితీరు మారాలి

❖ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా పెద్ద ఎత్తున ఆవిష్కరణలు రావాలి
❖ ఏఐ సాయంతో వైద్య ఖర్చులు తగ్గించేలా చర్యలు
❖ వేసవిలో వడగాలుల మరణాలు ఉండకూడదు
❖ 6వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో సీఎం చంద్రబాబు

2లో




## ఇది ప్రారంభం మాత్రమే... గ్యాస్ కొరతతో దేశం అల్లాడుతోంది: రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ:లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, దేశ ఇంధన భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ తప్పుడు విదేశాంగ విధానాల కారణంగా దేశం త్వరలో గ్యాస్, పెట్రోల్ వంటి ఇంధనాల విషయంలో తీవ్ర సవాళ్లు ఎదుర్కోబోతోందని హెచ్చరించారు. గ్యాస్ కొరతతో దేశం అల్లాడుతోంది... ఇది ప్రారంభం మాత్రమే అని అన్నారు. ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం తక్షణమే మేల్కొని, తగిన ఏర్పాట్లు చేయాలని గురువారం డిమాండ్ చేశారు.పార్లమెంట్ వెలుపల విలేకరులతో మాట్లాడిన రాహుల్ గాంధీ, దేశంలో నెలకొన్న గ్యాస్, ఎల్పీజీ పరిస్థితిపై సభలో మాట్లాడేందుకు తాను ప్రయత్నించగా, తనకు అనుమతి లభించలేదని తెలిపారు. "సాధారణంగా సభలో మాట్లాడటానికి ఒక పద్ధతి ఉంటుంది. కానీ ఇప్పుడు కొత్త విధానం మొదలైనట్లుంది. నేను మాట్లాడాలనుకున్న అంశంపై ముందు మంత్రి నిర్ణయిస్తారు, ఆ తర్వాతే నేను మాట్లాడాలి. మళ్ళీ ఆ తర్వాత మంత్రి స్పందిస్తారు.

మిగతా 2లో

## అటానమస్ మారిటైం షిప్ యార్డ్, సిస్టమ్స్ డెవలప్ మెంట్ సెంటర్ ఏర్పాటు

దేశంలోనే తొలి అటానమస్ మారిటైం షిప్ యార్డ్ ను అభివృద్ధి చేయనున్న సాగర్ డిఫెన్స్ సంస్థ
మొదటి దశలో రూ.45 కోట్ల పెట్టుబడి, వెయ్యి మందికి పైగా ఉద్యోగాల కల్పన
ప్రాజెక్ట్ కు శంఖుస్థాపన చేసిన మంత్రి లోకేష్



ప్రజాభూమి ప్రతినిధి,కావలి:

దేశీయ రక్షణ తయారీ సామర్థ్యాలను బలోపేతం చేయడంతో పాటు దేశ సముద్ర సాంకేతిక సామర్థ్యాలను అభివృద్ధి చేయడంలో కీలకమైన ముందడుగు పడింది. నెల్లూరు జిల్లా బోగోలు మండలం జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ వద్ద దేశంలోనే తొలి అటానమస్ మారిటైం షిప్ యార్డ్, సిస్టమ్స్ డెవలప్ మెంట్ సెంటర్ ఏర్పాటుకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ అటానమస్ మారిటైం షిప్ యార్డ్, సిస్టమ్స్ డెవలప్ మెంట్ సెంటర్ ను అభివృద్ధి చేయనుంది.

మిగతా 2లో..




2లో

గిరిజన మిల్లెట్ ఫుడ్ మెనూను ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు

## 'అరకు కౌని' పేరుతో సాంప్రదాయ గిరిజన వంటకాలతో మిల్లెట్ మీల్ తయారీ

## క్రికెట్ స్కాం... ఫరూక్ అబ్దుల్లాపై నాన్ బెయిలబుల్ వారెంట్



శ్రీనగర్ :జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి, నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సీ) అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లాకు శ్రీనగర్ కోర్టులో గట్టి ఎదురు దెబ్బ తగిలింది. జమ్మూకశ్మీర్ క్రికెట్ అసోసియేషన్ (జేకేసీఏ) నిధుల దుర్వినియోగం కేసులో ఆయనపై గురువారం నాన్ బెయిలబు ల్ వారెంట్ జారీ అయింది. ఈ కేసు విచారణలో భాగంగా వ్యక్తిగత హాజరు నుంచి తనకు మినహాయింపు ఇవ్వాలని ఫరూక్ అబ్దుల్లా దాఖలు చేసిన పిటిషన్‌ను శ్రీనగర్ చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు తిరస్కరించింది.

2లో

## ఏపీలో మైనింగ్ ఆదాయం 27 శాతం వృద్ధి: ముకేశ్ కుమార్ మీనా



రూ.4,000 కోట్ల లక్ష్యానికి చేరువలో వసూళ్లు... ఎన్ఓసీల జారీ వేగవంతం చేయాలని కలెక్టర్లకు సూచన

అమరావతి ప్రజా భూమి ప్రతినిధి

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025–26)లో ఆంధ్రప్రదేశ్‌లో మైనింగ్ ఆదాయం 27 శాతం వృద్ధి సాధించిందని గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా తెలిపారు. గురువారం అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర మైనింగ్ రంగం స్థిరంగా అభివృద్ధి దిశగా సాగుతోందని పేర్కొన్నారు. మైనింగ్ రంగానికి సంబం ధించిన గ్రాస్ వ్యాల్యూ యాడెడ్ (GVA) కూడా 15.74 శాతం వృద్ధి సాధించిందని, గతేడాది రూ.29,344 కోట్లుగా ఉన్నది ఈ ఏడాది రూ.33,956 కోట్లకు పెరిగిందని వివరించారు.

ఈ ఆర్థిక సంవత్సరానికి మేజర్, మైనర్ మినరల్స్ ద్వా రా రూ.3,320 కోట్ల ఆదాయం సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఫిబ్రవరి నెలాఖరు నాటికి రూ.2,654 కోట్లు వసూలు చేసినట్లు మీనా తెలిపారు. డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ (DMF), మెరిట్ అమౌంట్లు, సెక్యూరిటీ డిపాజిట్లు వంటి పద్దులను

2లో

# విలువలు, విశ్వసనీయతకు మారుపేరు వైయస్సార్‌సీపీ

❖ అదిగో మా పార్టీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అని..
❖ ఆ దిశలోనే వైయస్సార్‌సీపీ అడుగులు వేస్తుంది
❖ వైసీపీ అధినేత వైయస్ జగన్

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయానికి పెద్ద ఎత్తున తరలి వచ్చిన అభిమానులు, కార్యకర్తలు, నాయకులు. దీంతో పార్టీ కార్యాలయం జనసంద్రంగా మారింది.



❖ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దేశంలోనే ఒక మార్క్‌గా నిల్చింది
❖ రాష్ట్రంలోనే కాదు.. దేశ రాజకీయాల్లోనూ ప్రబలమైన పార్టీ
❖ వైయస్సార్‌సీపీ నా ఒక్కడిదే కాదు. కోట్లాది అభిమానులది
❖ వైయస్సార్‌ను గుండెలో పెట్టుకున్న ప్రతి ఒక్కరిది
❖ వైయస్సార్‌సీపీపై కాంగ్రెస్, టీడీపీ కుట్రలు, కుతంత్రాలు
❖ కానీ, జగన్ ఏనాడూ భయపడలేదు,వెనక్కి తగ్గలేదు
❖ జగన్ నమ్ముకుంది పైన ఉన్న దేవుడిది. కింద ఉన్న మిమ్మల్ని
❖ ఆ దేవుడి ఆశీస్సులు, మీ అభిమానంతో గట్టిగా నిలబడ్డాను
❖ విలువలు, విశ్వసనీయతకు మన పార్టీ కట్టుబడి ఉంటుంది
❖ నాతో నడిచే ప్రతి ఒక్కరూ గర్వంగా కాలర్ ఎగరేసుకుని చెప్పొచ్చు

2



# ప్రజాభూమి

శుక్రవారం, మార్చి 13, 2026 2


## సంపాదకీయం

### యుద్ధం ముగిసిందా? లేక ఇప్పుడే మొదలైందా?.. ట్రంప్ వర్సెస్ ఎఫ్‌బీఐ



పశ్చిమాసియాలో ఇరాన్‌తో సాగుతున్న యుద్ధం ఇప్పుడు కేవలం రణరంగంలోనే కాదు.. అమెరికా అధికార వర్గాల మధ్య 'మాటల యుద్ధం'గా మారింది. ఒకవైపు అంతర్జాతీయ స్టాక్ మార్కెట్లు కుప్పకూలుతుంటే, మరోవైపు చమురు ధరలు చుక్కలను తాకుతున్నాయి. అమెరికా మాత్రమే కాకుండా భారత్ వంటి అనేక దేశాలు గ్యాస్ కొరతతో, చమురు నిల్వపై గందరగోళంతో సతమతమవుతున్నాయి. ఈ క్లిష్ట సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఎఫ్‌బీఐ ఇరాన్ విషయంలో భిన్నమైన వాదనలు వినిపించడం ప్రపంచ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది.యుద్ధం ఎప్పుడు ముగుస్తుందనే ప్రశ్నకు సమాధానంగా ట్రంప్ తనదైన శైలిలో స్పందించారు. 'ఇరాన్‌ను లక్ష్యంగా చేసుకోవడానికి లేదా నాశనం చేయడానికి మాకు ఇక ఏమీ మిగిలి లేదు. ఇప్పటికే ప్రతిదీ పూర్తయింది.' అని ప్రకటించారు. అంటే, ఇరాన్ సైనిక శక్తిని పూర్తిగా నిర్వీర్యం చేశామని, వారు ప్రతీకారం తీర్చుకునే స్థితిలో లేరని ట్రంప్ భావిస్తున్నారు. అమెరికా సంపూర్ణ సైనిక అధికారంతో తాను ఎప్పుడైనా ఈ యుద్ధానికి ముగింపు పలకగలననే ఆత్మవిశ్వాసం ఆయన మాటల్లో కనిపిస్తోంది.అయితే, ట్రంప్ చేసిన ఈ ప్రకటనకు ఎఫ్‌బీఐ నుంచి వచ్చిన కమ్యూనికేషన్ పూర్తి విరుద్ధంగా ఉంది. పశ్చిమ తీరం వెంబడి ఇరాన్ సంభావ్య క్షిపణి దాడులకు పాల్పడే అవకాశం ఉందని, దీనికి సిద్ధంగా ఉండాలని ఎఫ్‌బీఐ అమెరికా పరిపాలనా యంత్రాంగాన్ని అప్రమత్తం చేసింది. ఇరాన్ తన సుదూర క్షిపణులతో నేరుగా అమెరికా తీర ప్రాంతాన్ని లక్ష్యంగా చేసుకుంటుందని దర్యాప్తు సంస్థ స్పష్టం చేసింది. ట్రంప్ 'శత్రువు ఖతమైపోయాడు' అని చెబుతుంటే, ఎఫ్‌బీఐ మాత్రం 'శత్రువు ప్రతీకారానికి సిద్ధమవుతున్నాడు' అని హెచ్చరించడం గమనార్హం.అమెరికా వంటి అగ్రరాజ్యంలో అధ్యక్షుడు, దర్యాప్తు సంస్థల మధ్య ఇలాంటి భిన్నమైన అభిప్రాయాలు ఉండడం వెనుక రాజకీయ, వ్యూహాత్మక కారణాలు ఉండవచ్చు. రాజకీయ కోణంలో పరిశీలిస్తే.. యుద్ధంలో విజయం సాధించామనే భావనను ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా ట్రంప్ తన రాజకీయ బలాన్ని పెంచుకోవాలని చూస్తూ ఉండవచ్చు. స్టాక్ మార్కెట్ కుప్పకూలుతున్న తరుణంలో, ఇన్వెస్టర్లలో భరోసా నింపడానికి ఆయన 'అంతా ముగిసిపోయింది' అని చెబుతూ ఉండవచ్చు. నిఘా వర్గాల ఏమంటున్నాయి.. ఎఫ్‌బీఐ వంటి సంస్థలు కేవలం క్షేత్రస్థాయి నిఘా సమాచారం ఆధారంగా పని చేస్తాయి. ఇరాన్ రహస్య కదలికలు లేదా క్షిపణి మోహరింపుల గురించి వారికి అందిన సమాచారం ప్రకారం అప్రమత్తం చేస్తున్నారు. నిఘా వర్గాల దృష్టిలో శత్రువు ఎప్పుడూ అంత సులభంగా లొంగిపోడు. అంతర్జాతీయ మార్కెట్లపై ప్రభావం ఈ గందరగోళం వల్ల చమురు మార్కెట్లు తీవ్రంగా ప్రభావితం అవుతున్నాయి. ఇరాన్ యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో తెలియని అనిశ్చితి వల్ల భారత్ వంటి దేశాల్లో గ్యాస్ సరఫరా పరిమితమైంది. ఒకవేళ ఎఫ్‌బీఐ చెప్పినట్లుగా అమెరికా తీరంపై దాడి జరిగితే, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఊహించని దెబ్బ తినే ప్రమాదం ఉంది. ట్రంప్ మాటలను నమ్మి అప్రమత్తత తగ్గించాలా? లేక ఎఫ్‌బీఐ హెచ్చరికలను నమ్మి భద్రతను పెంచాలా? అనే విషయంలో అగ్రరాజ్య యంత్రాంగం సతమతమవుతోంది. దేశాధ్యక్షుడు, ప్రధాన దర్యాప్తు సంస్థ ఒకదానికొకటి విరుద్ధంగా ఉండడం వింత మాత్రమే కాదు.., ప్రమాదకరం కూడా.. ఒకవేళ ఇరాన్ నిజంగానే ప్రతీకారానికి సిద్ధమైతే, ట్రంప్ ధీమా అమెరికాకు శాపంగా మారవచ్చు. అదే సమయంలో, ఎఫ్‌బీఐ హెచ్చరికలు కేవలం అత్యంత జాగ్రత్త కోసం చేస్తున్నవి కూడా కావచ్చు. ఏది ఏమైనా, ఈ యుద్ధం పర్యవసానాలు సామాన్య భారతీయుడి వంటింటి బడ్జెట్ నుంచి ప్రపంచ కుబేరుల స్టాక్ మార్కెట్ వరకు అందరినీ వణికిస్తున్నాయి. ఈ వైరుధ్యాలు తొలగి, యుద్ధం ఎప్పుడు శాంతియుతంగా ముగుస్తుందో వేచి చూడాలి.

## ఇది ప్రారంభం మాత్రమే...

ఈ కొత్త పద్ధతి ఆశ్చర్యంగా ఉంది" అంటూ ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ, "రాబోయే రోజుల్లో గ్యాస్, పెట్రోల్, అన్ని రకాల ఇంధనాలు పెద్ద సమస్యగా మారనున్నాయి. ఎందుకంటే మన ఇంధన భద్రత దెబ్బతింది. ప్రభుత్వ లోపభూయిష్ట విదేశాంగ విధానం ఈ సమస్యను సృష్టించింది. ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రధాని మోదీ మేల్కొని సన్నాహాలు ప్రారంభించాలి. లేకపోతే కోట్లాది మంది ప్రజలు తీవ్రంగా ప్రభావితమవుతారు" అని స్పష్టం చేశారు.ఈ సమస్య కేవలం ఇరాన్ వంటి దేశాలు ఇంధన సరఫరాను అనుమతిస్తాయా లేదా అనేదాని కంటే చాలా పెద్దదని రాహుల్ అన్నారు. "మనం ఒక అస్థిరమైన కాలంలోకి అడుగుపెడుతున్నాం. భవిష్యత్తులో ఎలాంటి పరిస్థితులు ఎదురైనా మన ప్రజలు ఇబ్బంది పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది" అని తెలిపారు.తాను చేస్తున్నది రాజకీయ విమర్శ కాదని, రాబోయే పెను ప్రమాదం గురించి కేవలం హెచ్చరిస్తున్నానని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. "ఇది రాజకీయ ప్రకటన కాదు. నా కళ్లకు ఓ పెద్ద సమస్య కనిపిస్తోంది. ప్రపంచం మారుతోంది, దాని నిర్మాణం కూడా మారుతోంది. కాబట్టి మనం కూడా మన ఆలోచనా ధోరణిని మార్చుకోవాలి. స్పష్టతతో పనిచేయకపోతే, మారుతున్న ప్రపంచంలో భారత్‌ను 'కేంద్రంగా' నిలపకపోతే సమస్యలు తప్పవు" అని ఆయన పేర్కొన్నారు.

## ఫరూక్ అబ్దుల్లాపై నాన్ బెయిలబుల్ వారెంట్

తక్షణమే ఆయనపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. ఈ కేసుకు సంబంధించిన తదుపరి విచారణను మార్చి 30వ తేదీకి వాయిదా వేసింది.జేకేసీఏలో జరిగిన ఆర్థిక అవకతవకలకు సంబంధించిన ఈ కేసులో నిందితులపై అభియోగాల నమోదు ప్రక్రియ కోసం గురువారం కోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగానే న్యాయస్థానం ఈ కీలక ఆదేశాలు జారీ చేసింది. జేకేసీఏ అధ్యక్షుడిగా ఫరూక్ అబ్దుల్లా ఉన్న సమయంలో క్రికెట్ అభివృద్ధి కోసం కేటాయించిన నిధులను పక్కదారి పట్టించారని, భారీగా దుర్వినియోగం జరిగిందని ప్రధాన ఆరోపణగా ఉంది. ఈ కుంభకోణంపై ఇప్పటికే దర్యాప్తు చేపట్టిన కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ), ఫరూక్ అబ్దుల్లాతో పాటు పలువురిపై రణబీర్ పీనల్ కోడ్ (ఆర్‌పీసీ)లోని సెక్షన్ 120-బి (కుట్ర), 406 (విశ్వాసఘాతుకం), 409 (ప్రభుత్వ ఉద్యోగిగా నిధుల దుర్వినియోగం) కింద ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది.ఫరూక్ అబ్దుల్లాతో పాటు జేకేసీఏ మాజీ అధికారులు అహ్సన్ అహ్మద్ మీర్జా, మహ్మద్ సలీం ఖాన్, బషీర్ అహ్మద్ మిస్గర్‌లను కూడా సీబీఐ నిందితులుగా చేర్చింది. కోట్లాది రూపాయల నిధులు పక్కదారి పట్టినట్టు దర్యాప్తులో తేలిందని సీబీఐ తన ఛార్జ్‌షీట్‌లో పేర్కొంది. చాలాకాలంగా కొనసాగుతున్న ఈ కేసులో, తాజా కోర్టు ఆదేశాలతో విచారణ ప్రక్రియ వేగవంతం కానుంది.

## పెట్టుబడులను ఆకర్షించండి

పెట్టుబడులను ఆకర్షించేలా జిల్లా కలెక్టర్లు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలి. పెట్టుబడులు వస్తే... స్థానికంగా యువతకు ఉపాధి, ప్రజల తలసరి ఆదాయం పెరుగుతాయి. విశాఖ, అమరావతి, తిరుపతి ప్రాంతాలను ఎకనామిక్ రీజియన్ డెవలప్మెంట్ పేరుతో అభివృద్ధి చేస్తున్నాం. విశాఖ రీజియన్ కు పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, అమరావతికి పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్, తిరుపతి రీజియన్ కు ముఖేష్ కుమార్ మీనా బాధ్యత వహిస్తారు. రీజియన్ల వారీగా పరిశ్రమలు, పెట్టుబడులు, ఆయా ప్రాంతాల ఆర్థికాభివృద్ధి బాధ్యతను ఈ అధికారులు తీసుకుంటారు. పెట్టుబడులపై ఎప్పటికప్పుడు కలెక్టర్లు సమీక్షించి ప్రాజెక్టులు గ్రౌండ్ అయ్యేందుకు తక్షణం చర్యలు చేపట్టాలి. అనుమతులు వేగంగా ఇవ్వటంతో పాటు భూ కేటాయింపులు కూడా యుద్ధ ప్రాతిపదికన జరిగేలా చూడాలి. పరిశ్రమలకు నీటిని ఇస్తేనే వేగంగా ఉత్పాదన ప్రారంభిస్తారు. ఓర్వకల్లులో పారిశ్రామిక క్లస్టర్ రూపకల్పన చేశాం. ఇప్పుడు ఎయిర్ పోర్టు లాంటి మౌలిక సదుపాయాలు కూడా వచ్చాయి. ఇప్పుడు భవిష్యత్తులో ఓ మేజర్ పారిశ్రామిక హబ్ గా మారుతుంది. కడప జిల్లాలో కొప్పర్తి కూడా ఆ పారిశ్రామిక క్లస్టర్ గా తయారు కావాలి."అని ముఖ్యమంత్రి చెప్పారు.

**పెట్టుబడులపై జిల్లాల్లోనూ సమావేశాలు పెట్టాలి**

"పెట్టుబడులపై జిల్లాల్లో కూడా సమావేశాలు నిర్వహించాలి. పెట్టుబడులు రాబట్టేందుకు కలెక్టర్లు చొరవ తీసుకోవాలి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంపై జిల్లాల వారీగా ర్యాంకులిస్తాం. 2019-24లో రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టడానికి ఎవ్వరూ ముందుకు రాలేదు. అమర్ రాజా కంపెనీ తిరుపతిలో కార్పోరేట్ ఆఫీస్ పెట్టింది... వారినీ గత పాలకులు పారిపోయేలా చేశారు. 2014-19లో పరిశ్రమలకు ఇచ్చిన భూములను గత ప్రభుత్వం వేరే అవసరాలకు వాడేసింది. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ఏపీని బెంగళూరుకు పోటీగా తీర్చిదిద్దాం. మోస్ట్ లివబుల్ సిటీగా హైదరాబాద్ ను తీర్చిదిద్దాం... ఎకో సిస్టం కల్పించాం. ఇప్పుడు ఆ ఫలితాలు హైదరాబాద్ అనుభవిస్తోంది. ఇప్పుడు రాష్ట్రం మొత్తం అదే తరహా ఎకో సిస్టం ఏర్పాటు చేస్తున్నాం. ఏదైనా జిల్లాల్లో పరిశ్రమలు రాకుంటే ఆ జిల్లాల్లో టూరిజం ప్రమోట్ చేయాలి... లేదా ఐటీని ప్రమోట్ చేయాలి... ఎంఎస్ఎంఈలు ప్రమోట్ చేయాలి.. అగ్రికల్చర్ ప్రమోట్ చే యాలి. ఇలా ఏదో ఒక రంగంలో ఆయా జిల్లాలకున్న ప్రత్యేకతలను, అనుకూలతలను దృష్టిలో పెట్టుకుని ఆయా రంగాల్లో అభివృద్ధి చేయాలి. జిల్లాలకున్న అడ్వాంటేజీలను ప్రమోట్ చేసి పెట్టుబడులను ఆకర్షిం చాలి. పెట్టుబడులు పెట్టేవారందరూ తమ దగ్గరకే రావాలని జిల్లా కలెక్టర్లు... మంత్రులు అనుకోకూడదు. పెట్టుబడులు పెట్టే వారెవరో గుర్తించి వారిని కలెక్టర్లు, మంత్రులు సంప్రదించే పరిస్థితి రావాలి. ఇదే విధంగా హైదరాబాద్ ను ప్రమోట్ చేయడం వల్లే ISB వచ్చింది. జిల్లాల్లో వచ్చిన పెట్టుబడులు, ఉద్యో గాలు, తలసరి ఆదాయం ఎంతమేర పెంచాం అన్నదానిపై జిల్లా కలెక్టర్లు దృష్టి పెట్టాలి. తదుపరి సమా వేశం నుంచి ఏ జిల్లా కలెక్టర్ ఎంతమేర పరిశ్రమల్ని ప్రోత్సహించారన్న దానిపై సమీక్షిస్తాం. పోర్టులు, ఎయిర్ పోర్టులు, రైల్వే లాంటి ఇన్ఫ్రా ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. హిందుపూర్ సమీపంలో ఎలక్ట్రానిక్స్ సిటీని ఏర్పాటు చేయాలని ఆలోచన చేస్తున్నాం."అని సీఎం చంద్రబాబు చెప్పారు.

**ఆతిథ్య రంగంలో అభివృద్ధికి ఆస్కారం**

"ఏపీలో ఆతిథ్య రంగానికి పెద్ద ఎత్తున అవకాశాలు ఉన్నాయి. అందుకే పర్యాటకానికి పారిశ్రామిక హోదాను కల్పించాం. ఏమీ లేని ప్రాంతాల్లోనే కొన్ని దేశాల్లో టూరిజం అభివృద్ధి చేస్తున్నారు. ఏపీలో అనేక చరిత్రాత్మక ప్రాంతాలు.. ఎన్నో పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. వాటిని అభివృద్ధి చేసే అంశంపై ఫోకస్ పెట్టాలి. పురాతన కట్టడాలు చాలా ఉన్నాయి.. వాటికి ఎంతో చరిత్ర ఉంటుంది.. వాటిని ఎంకరేజ్ చేయాలి. రాష్ట్ర వ్యాప్తంగా 50 వేల హోటల్ గదులు సిద్ధం కావాలి. వివిధ ప్రాంతాల్లో హోమ్ స్టేలు పెద్ద ఎత్తున రావాలి. కన్వెన్షన్ సెంటర్లు, మైస్ సెంటర్లు నిర్మాణం చేయాలి. యుద్ధ ప్రభావాల నేపథ్యంలో విదేశాల కంటే స్థానికంగా ఉండే పర్యాటకానికి ప్రాధాన్యత పెరుగుతోంది. దేవాలయాలు పవిత్రమైన ఆధ్యాత్మిక క్షేత్రాలతో పాటు... మానసిక ఉల్లాసాన్ని కలిగించే ప్రాంతాలను వాటిని అభివృద్ధి చేయాలి. పాపికొండలు, గండికోట భారత్ కే గ్రాండ్ కాన్యన్, సూర్యలంక మరో గోవాగా తయారవుతుంది. జిల్లాల వారీగా ఆయా ప్రాంతాల్లో ఉన్న పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేయాలి. టూరిజం ఎక్స్‌పీరియన్స్ సెంటర్లను ఏర్పాటు చేయటంతో పాటు మాన్యుమెంట్లను కూడా అభివృద్ధి చేయాలి. తిమ్మమ్మ మర్రిమాను వద్ద మౌలిక సదుపాయాలు కల్పిస్తే మంచి పర్యాటక ప్రాంతంగా మారుతుంది. కంభం చెరువు ఆసియాలోనే అతిపెద్ద మానవ నిర్మిత నీటి వనరు. పులికాట్ సరస్సులో పర్యాటక ప్రాజెక్టులను ప్రతిష్టాత్మక కంపెనీలకు అప్పగించి అభివృద్ధి చేయాలి. స్థానికులు ఈ ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం చేయటం ద్వారా ప్రాంతం అభివృద్ధి జరుగుతుంది. జాతీయ రహదారులపై వే సైడ్ అమెనిటీస్, ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు, నైట్ హాల్ట్ కోసం గదులు నిర్మాణం చేపడితే పెట్టుబడులు వస్తాయి. ఏపీటీడీసీ ద్వారా చేసే ల్యాండ్ అలాట్మెంట్ లో 5 ఎకరాల వరకు కేటాయింపులు చేసేలా జిల్లా కలెక్టర్లకు అథరైజేషన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి. విజయవాడలోని డిస్నీల్యాండ్, భవానీ ఐ ల్యాండ్ లను పర్యాటకంగా అభివృద్ధి చేద్దాం. అమరావతిలో క్రియేటివ్ సిటీ ఏర్పాటు చేస్తాం. అమరావతిలో కంటెంట్ క్రియేషన్ చేసే వారిని ప్రోత్సహిస్తాం. ఏఐ, ఫిలిం, కంటెంట్ క్రియేషన్ పరిశ్రమలకు పెద్ద పీట వేస్తాం. రాష్ట్రంలో క్రియేటివ్ ఎకానమీ పెరిగేందుకు వీలుగా ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం."అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ సమావేశంలో మంత్రులు, వివిధ శాఖల అధికారులు, జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు.

**గిరిజన మిల్లెట్ ఫుడ్ మెనూను ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు**

## 'అరకు కౌని' పేరుతో సాంప్రదాయ గిరిజన వంటకాలతో మిల్లెట్ మీల్ తయారీ

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:-

'అరకు కౌని' పేరుతో రూపొందించిన తొలి గిరిజన ఆర్గానిక్ మిల్లెట్ ఫుడ్ మెనూను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. రాష్ట్ర సచివాలయంలో గురువారం 6వ జిల్లా కలెక్టర్ల సదస్సు రెండో రోజున ఏర్పాటు చేసిన ఈ ఆర్గానిక్ మిల్లెట్ ఆహార ఉత్పత్తుల స్టాల్ ను సీఎం చంద్రబాబు సందర్శించారు. గిరిజనులు పండించిన కొర్రలు, రాగులు, సామలు, కాకిజొన్నలు, గంట్లు, మొక్కజొన్న, కొండ కందులు, రాజ్మాతో చేసిన కొర్ర పాయసం, రాగి చపాతీ, సామల పులిహోర, కాంట్ల అంబలి, కార్న్ వడ, తూర్ దాల్ కర్రీ వంటి ఆహార ఉత్పత్తులను అక్కడ ప్రదర్శించారు.

ఈ ఆహార ఉత్పత్తులను ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలించి రుచి చూశారు. గిరిజనుల ఆహార సంప్రదాయాలను గౌరవిస్తూ ఆరోగ్యకరమైన మిల్లెట్ ఆహారాన్ని మరింత ప్రోత్సహించాలని సీఎం చంద్రబాబు సూచించారు. టూరిజం, ఇండియన్ కలినరీ ఇన్‌స్టిట్యూట్ కలిసి రాష్ట్రంలోని స్టార్ హోటళ్లు, ఆతిథ్య సంస్థలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సీఎం అధికారులకు తెలిపారు. ప్రముఖ హోటళ్లు, రెస్టారెంట్లలో 'అరకు కౌని' వంటకాలను వారి మెనూలో చేర్చడం ద్వారా గిరిజన మిల్లెట్ మీల్స్‌ను ప్రోత్సాహించాలన్నారు. మిల్లెట్ థాళీని పరిశీలించిన ముఖ్యమంత్రి చంద్రబాబు...జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, మంత్రి గుమ్మిడి సంధ్యారాణిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అచ్చెన్నాయుడు, అధికారులు పాల్గొన్నారు.

## ఏపీలో మైనింగ్ ఆదాయం 27 శాతం వృద్ధి: ముకేశ్ కుమార్ మీనా

కలుపుకుంటే మొత్తం రూ.4,000 కోట్ల లక్ష్యానికి గాను ఇప్పటికే రూ.3,331 కోట్లు వసూలైనట్లు చెప్పారు.జిల్లాల వారీగా మైనింగ్ ఆదాయం, ఎన్‌ఓసీల జారీపై కూడా సమీక్ష నిర్వహించినట్లు ఆయన తెలిపారు. లక్ష్యంలో 80 శాతం కంటే తక్కువ ఆదాయం సాధించిన గుంటూరు (61%), వైఎస్సార్ కడప (64%), అన్నమయ్య (69%), చిత్తూరు (69%), నంద్యాల (73%), పల్నాడు (74%) జిల్లాల కలెక్టర్లు మైనింగ్ ఆదాయం పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ముఖ్యంగా మైనర్ మినరల్ పాలసీ-2025 కింద భవన నిర్మాణ సామగ్రి, గ్రానైట్ లీజులకు సంబంధించి వచ్చిన దరఖాస్తుల్లో ఎన్‌ఓసీల జారీలో ఆలస్యం జరుగుతోందన్నారు. మొత్తం 1,788 దరఖాస్తులు రాగా అందులో 1,125 ఇంకా క్లియర్ కావాల్సి ఉందని చెప్పారు. కలెక్టర్లు తరచుగా సమీక్షలు నిర్వహించి ఎన్‌ఓసీల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల్లో కనీసం 50 శాతం క్లియర్ చేసినా మూడు నెలల్లోనే దాదాపు రూ.100 కోట్ల ప్రీమియం ఆదాయం వచ్చే అవకాశం ఉందన్నారు. నిర్ణీత గడువులోగా అనుమతులు ఇవ్వకపోతే స్వయంచాలకంగా ఆమోదం లభించేలా 'డీమ్డ్ ఎన్‌ఓసీ' విధానాన్ని తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిపారు.

కొత్త మైనింగ్ బ్లాకుల వేలం, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత ఇసుక విధానం గురించి కూడా మీనా వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరం తొలి అర్ధభాగంలోనే 10 మేజర్ మినరల్ బ్లాకులను విజయవంతంగా వేలం వేశామని, ఈ నెలాఖరుకు వాటి సంఖ్యను 20కు పెంచనున్నట్లు తెలిపారు. మైనింగ్ బ్లాకుల వేలంలో దేశవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ టాప్-4లో నిలిచిందని చెప్పారు. అయితే వేలానికి ముందు అవసరమైన భూముల వర్గీకరణ (ల్యాండ్ క్లాసిఫికేషన్) నివేదికలు పంపడంలో పల్నాడు, కడప, నెల్లూరు, విజయనగరం జిల్లాల్లో జాప్యం జరుగుతోందని, రెండు వారాల్లోగా ఈ ప్రక్రియ పూర్తి చేసి నివేదికలు పంపాలని అధికారులను కోరారు. రాష్ట్రంలో ఎక్కడా ఇసుక కొరత రాకుండా చూడాలని, అక్రమ రవాణా మరియు అధిక ధరలకు అమ్మకాలను అరికట్టేందుకు సప్లై పాయింట్లు, చెక్ పోస్టుల వద్ద పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేయాలని అధికారులకు సూచించారు.

## అటవీ శాఖ పనితీరు మారాలి

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:

ప్రభుత్వంలోని అన్ని విభాగాలు ప్రజా కోణంలోనే ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని, జరుగుతోన్న ప్రగతికి సహకరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. ముఖ్యంగా అటవీ శాఖ పనితీరు పీపుల్స్ ఫ్రెండ్లీగా మరింతగా మారాల్సిన అవసరం ఉందని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఇక జూనియర్ ఐఏఎస్‌లకు హ్యాండ్ హోల్డింగ్ ఇచ్చేలా సీనియర్లు సహకరించాలని దిశా నిర్దేశం చేశారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో 6వ జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్ రెండో రోజున వివిధ అంశాలపై సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."ఏఐ సాయంతో వైద్య పరీక్షలు నిర్వహించే వ్యవస్థలను అందుబాటులోకి తీసుకురావటం అభినందనీయం. తక్కువ వ్యయంతో పోర్టబుల్ గా ఉండేలా మెడ్ టెక్ టూల్స్ తయారు చేయాలి. ఆర్టీఐహెచ్ ద్వారా మరిన్ని ఆవిష్కరణల్ని చేసి ప్రజారోగ్యం కోసం వినియోగిద్దాం. రూట్, రోడ్ ఆప్టిమైజేషన్ కూడా చేసుకుని 108 అంబులెన్సులు త్వరితగతిన చేరుకునేలా చూడాలి. మారుమూల ప్రాంతాల్లో ఉండే వ్యక్తులను కూడా అతి తక్కువ టైమ్ లో 108 చేరుకోవాలి. ఈసారి వేసవి ప్రభావం ఎక్కువ ఉంటుందని అంచనాలు ఉన్నాయి. వడగాలుల ప్రభావంపై ముందుగానే ప్రచారం చేపట్టాలి. వేసవిలో ప్రజలు సురక్షితంగా ఉండేలా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. పశువులకు నీటి తొట్టెలను పెద్ద ఎత్తున నిర్మించాం... ఆ తొట్టెల్లో నీళ్లు నింపేలా చర్యలు తీసుకోవాలి. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల నిధుల నుంచి పశు భీమా పథకాన్ని కూడా సమర్థంగా అమలు చేయాలి. ఎండలో పని చేసే ఉపాధి హామీ కూలీలకు సంబంధించి జాగ్రత్తలు తీసుకోవాలి. వడగాలుల వల్ల ఒక్క మరణం కూడా జరగడానికి వీల్లేదు"అని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

**అభివృద్ధికి అటవీ శాఖ ఆటంకంగా మారకూడదు**

"అభివృద్ధికి, మౌలిక సదుపాయల కల్పనకు అటవీ శాఖ సహకరించాలి. నాలుగోసారి సీఎంగా చేస్తున్నాను.. కానీ గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి అటవీ శాఖ విషయంలో చాలా ఫిర్యాదులు వస్తున్నాయి. దీనిపై ఇప్పటికే డిప్యూటీ సీఎంతో మాట్లాడాను... మళ్లీ మరోసారి మాట్లడతాను. పోలీసు డిపార్ట్మెంట్ పీపుల్ ఫ్రెండ్లీగా మారిపోయింది... కానీ ఫారెస్టు డిపార్టుమెంట్ పీపుల్ ఫ్రెండ్లీగా లేరు. మారాల్సిన అవసరం ఉంది. అటవీ శాఖ గ్రీన్ కవర్ పెంచే అంశంపై దృష్టి పెట్టాలి. బయోడైవర్సిటీకి వెళ్లాలి. ప్రజలు ఆహ్లాదంగా పర్యటించేందుకు ఉపయుక్తంగా పరిస్థితులు మారాలి. ఫారెస్టు అధికారులు జిల్లా కలెక్టర్ కిందే పనిచేయాలని గుర్తుంచుకోవాలి. కలెక్టర్లు చెబుతున్నా... అటవీ అధికారులు పట్టించుకోవడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయి. నిబంధనలకు అనుగుణంగానే పర్యావరణహిత ప్రాజెక్టులకు సహకరించాలి. సర్వే చేస్తున్న సమయంలో ప్రైవేటు, అటవీ, ఎండోమెంట్ తదితర క్లాసిఫికేషన్ల ప్రకారం రిజర్వు ల్యాండ్ గుర్తించాలి. కొందరు అటవీ శాఖ అధికారుల ఇంప్రాక్టికల్ థింకింగ్ వల్ల ఇబ్బందులు వస్తున్నాయి. గిరిజన ప్రాంతాల్లో కూడా మౌలిక సదుపాయాలు కల్పించకపోతే ఎలా..? నడకదారిన శ్రీశైలం వస్తున్న భక్తులను అటవీ శాఖ అధికారులు అడ్డుకున్నారు.. ఆ తర్వాత రోజే తొక్కిసలాట అయ్యే పరిస్థితి వచ్చింది. బద్వేలులోనూ అటవీ శాఖ ఇదే తరహాలో వ్యవహరించింది. ఏమైనా ఇబ్బందులుంటే ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలి. ప్రజలను ఇబ్బంది పెట్టేలా... కార్యక్రమాలకు ఆటంకం కలిగేలా వ్యవహరించకూడదు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా వినూత్న ఆలోచనలు చేయాలి. స్టార్టప్ కంపెనీలు, యువతలో ఉన్న ఇన్నోవేషన్లను ప్రోత్సహించేందుకు ఆర్టీఐహెచ్(రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్) అధికారులు పని చేయాలి. ఆర్టీఐహెచ్‌ను మరింత యాక్టీవ్ చేయాల్సిన అవసరం ఉంది. వినూత్నంగా ఆలోచిస్తారు కాబట్టే... RTIHకు యువ అధికారులను నియమించాం. యువ అధికారులకు సీనియర్లు సహకరించాలి.. వారికి హ్యాండ్ హోల్డింగ్ అందించాలి "అని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు.

## విలువలు, విశ్వసనీయతకు మారుపేరు వైయస్సార్‌సీపీ

ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి:

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయానికి పెద్ద ఎత్తున తరలి వచ్చిన అభిమానులు, కార్యకర్తలు, నాయకులు. దీంతో పార్టీ కార్యాలయం జనసంద్రంగా మారింది.

మహానేత వైయస్సార్ విగ్రహానికి పూలు సమర్పించి నివాళులర్పించిన వైయస్ జగన్, ఆ తర్వాత పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వందలాదిగా తరలి వచ్చిన పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా వైయస్ జగన్ ఏమన్నారంటే...:మన పార్టీ ఆవిర్భవించి ఈరోజుకు 15 ఏళ్లు పూర్తి. 2011, మార్చి 12న పుట్టిన మన పార్టీ, ఈరోజుకి 15 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఇంకా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనేది దేశంలోనే ఒక మార్క్‌గా నిల్చింది. రాష్ట్రంలోనే కాదు, దేశ రాజకీయాల్లోనే ప్రబలంగా మన పార్టీ కనిపిస్తోంది.15 సంవత్సరాల క్రితం ఈ పార్టీ ఎలాంటి పరిస్థితుల్లో పుట్టింది అనేది మనం ఒకసారి జ్ఞప్తి చేసుకుంటే.. ఆరోజు నల్లకాలువలో ఇచ్చిన ఒక మాట, మన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపన, ఎదుగుదలకు కారణమైంది. ఆ ఒక్క మాట నా కుటుంబ పరిస్థితులు మార్చింది. రాష్ట్రంలో దశ, దిశ మార్చింది. ఆ ఒక్క మాట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అంకురార్పణకు శ్రీకారం చుట్టింది. విలువలతో కూడిన రాజకీయాలు మర్చిపోయి ఉన్న పరిస్థితుల మధ్య.. విలువలు, విశ్వసనీయత అన్న పదాలకు అర్థం చెబుతూ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పుట్టుక, ఆ తర్వాత ఎదుగుదల కొనసాగింది. ఈరోజు నేను ఒకటే చెబుతున్నాను. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనేది ఒక్క జగన్‌ది మాత్రమే కాదు. కొన్ని కోట్ల మంది వైయస్సార్‌సీపీ కార్యకర్తలు, అభిమానులది. వైయస్సార్‌ను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటున్న నా కుటుంబ సభ్యులది అని నేను గర్వంగా చెబుతున్నాను.ఆరోజు జగన్ అనే వాడు ఒకే ఒక్కడు. కానీ, జగన్ ఏనాడూ భయపడలేదు. ఆరోజు కాంగ్రెస్ పార్టీ.. ఇక్కడ, దేశంలో అధికారంలో ఉంది. కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీ కలిసి కుట్రలు, కుతంత్రాలు పన్నిన పరిస్థితి చూశాం. కానీ, జగన్ ఏనాడూ భయపడలేదు. కారణం జగన్‌కు నమ్మకం ఉన్నది పైన ఉన్న దేవుడు. కింద ఉన్న మీమీద మాత్రమే అని గర్వంగా చెబుతాను. నేను నమ్ముకున్న నా ప్రజలు, నేను నమ్ముకున్న నా దేవుడు.. ఇద్దరూ తోడుగా ఉండి నన్ను నడిపించారు. ఈరోజు నేను చెబుతున్నాను. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కూడా విలువలు, విశ్వసనీయతకు ఎప్పటికీ కట్టుబడి ఉంటుందని, నాతో పాటు నడిచే ప్రతి కుటుంబ సభ్యుడు కూడా కాలర్ ఎగరేసుకుని.. అదిగో అతడే మా నాయకుడు, అదిగో అదే మా పార్టీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అని గర్వంగా చెప్పుకునేలా ఈ పార్టీ అడుగులు వేస్తుందని చెప్పి, మరొక్కసారి మీ అందరికి కూడా వినమ్రంగా, వినయపూర్వకంగా, మీ అందరి ప్రేమాభిమానాలకు మరొక్కసారి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.ఈరోజు మరొక్కసారి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వైయస్సార్‌ను అభిమానించే ప్రతి గుండెకు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడికి, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రజలందరికీ కూడా ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఇంకా వైయస్సార్‌ను ప్రేమించే ప్రతి గుండె, ఏ రాష్ట్రంలో ఉన్నా, ఆ ప్రతి గుండెకు ఈరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నానంటూ వైయస్ జగన్ ప్రసంగాన్ని ముగించారు.పలువురు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నేతలు, నాయకులు, కార్యకర్తలతో పాటు, పెద్ద ఎత్తున పార్టీ అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అటానమస్ మారిటైం షిప్ యార్డ్, సిస్టమ్స్ డెవలప్ మెంట్ సెంటర్ ఏర్పాటు

ముందుగా జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ కు చేరుకున్న మంత్రి లోకేష్ కు సంస్థ నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం సాగర్ డిఫెన్స్ పరిశ్రమకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ ను సందర్శించారు. ప్రాజెక్ట్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అటానమస్ మారిటైం షిప్ బిల్డింగ్, సిస్టమ్స్ డెవలప్ మెంట్ సెంటర్ ఏర్పాటుకు సాగర్ డిఫెన్స్ సంస్థ మొదటి దశలో రూ.45 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. తద్వారా వెయ్యి మందికి పైగా ఉద్యోగాల కల్పన జరగనుంది. ఈ ప్రాజెక్ట్ కోసం జువ్వలదిన్నె పిషింగ్ హార్బర్ వద్ద మొదటి దశ కింద 29.58 ఎకరాల భూమిని కూటమి ప్రభుత్వం లీజు ప్రాతిపదికన కేటాయించింది. ఇందులో 7.58 ఎకరాల వాటర్ ఫ్రంట్ ల్యాండ్ కూడా ఉంది. 2026 నవంబర్ నాటికి వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయి. ఈ ప్రాజెక్ట్ మొత్తం 200 ఎకరాల్లో అభివృద్ధి చేయనున్నారు. షిప్ బిల్డింగ్, అటానమస్ సిస్టమ్స్ డెవలప్ మెంట్, మెరైన్ ఇంజనీరింగ్, పరిశోధన, అభివృద్ధి రంగాల్లో యువతకు ఉద్యోగాలు లభించనున్నాయి. ఈ ప్రాజెక్ట్ బ్లూ ఎకానమీ, మారిటైం ఇన్నోవేషన్ ను బలోపేతం చేయడంతో పాటు ఏపీని మారిటైం రోబోటిక్స్, అటానమస్ షిప్ బిల్డింగ్ హబ్ గా నిలపనుంది.అంతకుముందు నెల్లూరు జిల్లాకు చేరుకున్న మంత్రి నారా లోకేష్ కు బోగోలు మండలం కప్పరాలతిప్ప వద్ద ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యేలు ప్రశాంతి రెడ్డి, దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు, ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యేలు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పులివర్తి నాని, బొజ్జల సుధీర్ రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, పి.సునీల్ కుమార్, ఎన్.విజయశ్రీ, ఏపీ మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యనారాయణ, ఎమ్మెల్సీలు బీద రవిచంద్ర యాదవ్, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, బల్లి కల్యాణ చక్రవర్తి, సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ఫౌండర్, సీఈవో కెప్టెన్ నికుంజ్ పరాశర్, సీహెచ్ ఆర్వో శ్రీమతి సన్యుక్తా సింగ్, ఆర్కేపీ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
కృష్ణా,ఎన్టీఆర్ 3
గురువారం 13, మార్చి 2026

## కళ్ళే లలిత ట్రస్ట్ ద్వారా పేదలకు అన్నదానం..



**365రోజులు చలివేంద్రం..**
**కళ్ళే లలిత వీధిలో 52నెలలు నుండి ప్రతి నెల నిత్యాన్నదానం..**
**పేదలకు అన్నదానం చేస్తున్న ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు...**
**ప్రజా భూమి ప్రతినిధి విజయవాడ**

అన్నార్తులకు అండగాకళ్ళే లలిత ట్రస్ట్ ద్వారా పేదలకు ప్రతి నెల అన్నదానం నిర్వహిస్తున్నామని ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు అన్నారు .అజిత్ సింగ్ నగర్‌కళ్ళే లలిత వీధిలో గత 51నెలలు నుండి ప్రతి నెల పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.ఇందులో భాగంగానే గురువారం పేదలకు అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా కళ్ళే లలిత ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు పాల్గొని స్వర్గీయ కళ్ళే లలిత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం నిర్వహించారు.సింగ్ నగర్ ప్రాంతంలో స్వర్గీయ కళ్ళే లలిత జ్ఞాపకార్థం, కళ్ళే లలిత వీధిలో ప్రతి నెల అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,ట్రస్ట్ డైరెక్టర్లు సేవలు ఎనలేనిదని అన్నారు.స్వర్గీయ కళ్ళే లలిత భౌతికంగా దూరమైన నాటి నుండి ప్రతి నెల 12వ తేదిన క్రమం తప్పకుండా గత 51నెలలు నుండి పేదలకు సింగ్ నగర్ ప్రాంతంలోని కళ్ళే లలిత వీధి వద్ద అన్నసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. తమకు కలిగిన ఆర్థిక స్థోమత బట్టి పేదలకు ఆహారాన్ని అందజేయడం జరుగుతుందని అన్నారు.కళ్ళే లలిత బ్రతికి ఉన్న రోజులలో పేదల ఆకలి తీర్చాలని తెలపడం జరిగిందని అందుకే ప్రతి నెల వారికి బోజనాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని కళ్ళే నాగేశ్వరరావు అన్నారు.రానున్న రోజులలో కళ్ళే లలిత ట్రస్ట్ సేవలు ద్వారా పేదలకు మరింత సహాయ సహకారాలు అందిస్తామని న్నారు.ఈకార్యక్రమంలో డైరెక్టర్లు కళ్ళే సీతా మహాలక్ష్మిముప్పూరి హరీష్, ఎమ్.జశ్విన్,జి. ధ్రువన్,చందన సురేష్,ప్రసాద్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

**..365రోజులు చలివేంద్రం..**

ఎండ, చలి, వాన అనే కాలాలు లేకుండా 365రోజులు (సంవత్సరం) పాటు పాదచారుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు అన్నారు.శుద్ధి చేసిన ప్యూరి ఫైడ్ నీటిని పాదాచారులకు అందజేస్తున్నామని అన్నారు.

## ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐవోసీఎల్) కు టీటీడీ లేఖ.

**అమరావతి ప్రజా భూమి ప్రతినిధి**

తిరుమలకు గ్యాస్ సరఫరాను నిలిపివేయొద్దని ఐవోసీఎల్‌కు టీటీడీ గురువారం లేఖ రాసింది.లిటీటీడీలో రోజుకు దాదాపు 5 టన్నుల గ్యాస్ వినియోగం జరుగుతున్నట్లు టీటీడీ పేర్కొంది.లిఅన్నప్రసాదాలు, ఇతర అవసరాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్యాస్ సరఫరా కొనసాగించాలని తిరుమల తిరుపతి దేవస్థానం విజ్ఞప్తి చేసింది.లిఆధ్యాత్మిక అవసరాల దృష్ట్యా గ్యాస్ సరఫరాను నిరంతరం కొనసాగించాలని కోరింది.టీటీడీ విజ్ఞప్తిపై సానుకూలంగా ఐ ఓ సి ఎల్ స్పందించినట్లు టిటిడి పేర్కొంది.

## బెజవాడ దుర్గమ్మ కి అన్నదానానికి విరాళం

**ప్రజా భూమి ప్రతినిధి విజయవాడ**



విజయవాడ గాంధీనగర్ హనుమాన్‌పేటకు చెందిన చింత ఆంజనేయులు దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానానికి రూ. 1,01,116/- (అక్షరాలా లక్ష వెయ్యి నూట పదహారు రూపాయలు) అన్నదానం నిమిత్తం విరాళంగా అందజేశారు. ఆలయ పాలకమండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ) వారు అత్యంత సన్నిహితులు. ఈ విరాళానికి సంబంధించిన చెక్కును వారు స్వయంగా చైర్మన్ అందజేసి తమ భక్తిని చాటుకున్నారు.

## ముగిసిన 'సృజన-26' టెక్నో-కల్చరల్ సంబరాలు

**రెండో రోజు సాంస్కృతిక వేడుకలతోహోరెత్తిన్‌జీ=సమీ కాలేజీ..విద్యార్థుల ప్రతిభకు జేజేలు**
**మచిలీపట్నం, స్థానిక్‌జీసమీ ఇంజినీరింగ్ కళాశాలలో రెండు రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించిన "సృజన-26" టెక్నో-కల్చరల్ ఫెస్టివల్ గురువారం ఘనంగా ముగిసింది. బుధవారం సాంకేతిక పోటీలతో ప్రారంభమైన ఈ వేడుకలు, రెండో రోజైన గురువారం విద్యార్థుల అద్భుతమైన సాంస్కృతిక ప్రదర్శనలతో ముగిశాయి.**



**సృజనాత్మకతకు పట్టాభిషేకం:**
**కృష్ణాజిల్లా మచిలీపట్నం (ప్రజాభూమి ప్రతినిధి)**

కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రవికుమార్ రెండో రోజు వేడుకలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మొదటి రోజు విద్యార్థులు చూపిన సాంకేతిక పరిజ్ఞానం ఎంతటి అద్భుతమో, రెండో రోజు వారిలో దాగి ఉన్న కళాత్మక నైపుణ్యం అంతటి స్ఫూర్తిదాయకమని కొనియాడారు.రెండో రోజు ప్రధానంగా విద్యార్థుల నృత్యాలు, సంగీత ప్రదర్శనలు మరియు నాటికలు అలరించాయి. సుమారు 20 కళాశాలల నుండి వచ్చిన విద్యార్థులు తమ కళాత్మక ప్రతిభను ప్రదర్శించి ఆహూతులను ఆకట్టుకున్నారు. టెక్నికల్ ఈవెంట్స్, పేపర్ ప్రెజెంటేషన్స్, ప్రాజెక్ట్ ఎక్స్‌పో మరియు బ్లైండ్ కోడింగ్ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.సుమారు 100 అప్లికేషన్లతో ప్రారంభమైన ఈ ఫెస్టివల్, ఊహించిన దానికంటే పెద్ద ఎత్తున విజయవంతమైందని కన్వీనర్ డాక్టర్ బి. నాగజ్యోతి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ మరియు ఫెస్టివల్ కన్వీనర్ డాక్టర్ బి. నాగజ్యోతి మాట్లాడుతూ..విద్యార్థుల్లోని దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు 'సృజన-26' ఒక అద్భుతమైన వేదికగా నిలిచిందని హర్షం వ్యక్తం చేశారు.ఈ మెగా ఈవెంట్ కోసం సుమారు 100 అప్లికేషన్లు రావడం విద్యార్థుల ఉత్సాహానికి నిదర్శనమని, 20కి పైగా కళాశాలల నుండి వచ్చిన విద్యార్థులు అత్యంత క్రమశిక్షణతో, సృజనాత్మకతతో పోటీపడ్డారని కొనియాడారు.సాంకేతిక అంశాలతో పాటు సాంస్కృతిక రంగంలోనూ విద్యార్థులు రాణించడం అభినందనీయమని, భవిష్యత్తులో మరిన్ని వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆమె పేర్కొన్నారు.

## ఉచిత కిడ్నీ వైద్య శిబిరం

**ప్రారంభించిన ప్రభుత్వ విప్ గణబాబు**
**ప్రజాభూమి ప్రతినిధి,విశాఖ**



ప్రపంచ కిడ్నీ దినోత్సవాన్ని పురస్కరించుకుని, విశాఖ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 92వ వార్డు గోపాలపట్నం జనజ (కమ్యూనిటీ హెల్త్ సెంటర్) ఆస్పత్రిలో గీతం మెడికల్ కాలేజ్ వైద్యుల సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం మరియు అవగాహన సదస్సును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ గణబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో మారుతున్న జీవనశైలి కారణంగా కిడ్నీ సంబంధిత వ్యాధులు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, వైద్య నిపుణులు సూచించిన సలహాలు, జాగ్రత్తలను పాటిస్తే అనేక ఆరోగ్య సమస్యలను ఆదిలోనే అరికట్టవచ్చని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా ఉచితంగా నిర్వహిస్తున్న ఇటువంటి శిబిరాలను సామాన్య ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గీతం మెడికల్ కాలేజ్ నిపుణులైన వైద్య బృందం రోగులకు పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు అనంతరం కిడ్నీ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ సుజాత, గీతం మెడికల్ కాలేజ్ వైద్య బృందం, స్థానిక నాయకులు మరియు ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## మచిలీపట్నంలో వైఎస్ఆర్సిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**16వ వసంతంలోకి అడుగుపెట్టిన పార్టీ.. పేర్ని కిట్టు ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు**
**కృష్ణాజిల్లా మచిలీపట్నం (ప్రజాభూమి) ప్రతినిధి**



కృష్ణా జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం గురువారం కోలాహలంగా మారింది వైఎస్ఆర్సిపి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని, పార్టీ నాయకులు పేర్ని కిట్టు (పేర్ని కృష్ణమూర్తి) ఆధ్వర్యంలో వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. పార్టీ స్థాపించి విజయవంతంగా 15 ఏళ్లు పూర్తి చేసుకుని, 16వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన శుభసందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నేతలు ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మచిలీపట్నం నగర మేయర్, స్థానిక కార్పొరేటర్లు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీ శ్రేణుల నినాదాలతో కార్యాలయ ప్రాంగణం మారుమోగింది.పేర్ని కిట్టు ప్రసంగం పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు కార్యకర్తలు పడుతున్న శ్రమను పేర్ని కిట్టు కొనియాడారు. ప్రజల పక్షాన నిలబడి పోరాడటమే వైఎస్ఆర్సిపి లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.వందలాది మంది అభిమానుల సమక్షంలో జరిగిన ఈ వేడుకలు మచిలీపట్నంలో వైఎస్ఆర్సిపి కేడర్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి.

## ప్రజల ఆశలు, ఆశయాలు ఆశీర్వాదలతో ప్రజల గుండెల్లో నుంచి పుట్టిన పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ

**జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు**
**జగ్గయ్యపేట లో ఘనంగా యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**
**జగ్గయ్యపేట, ప్రజా భూమి ప్రతినిధి**



ప్రజల ఆశలు ఆశయాలు ఆశీర్వాదంతో ప్రజల హృదయాల్లో నుంచి పుట్టిన పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని జగ్గయ్యపేట నియోజకవర్గం ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జగ్గయ్యపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు.జగ్గయ్యపేట పట్టణంలోని నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఆధ్వర్యంలో యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా నియోజకవర్గ ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు పాల్గొన్నారు.ముందుగా దివంగత నేతడాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికిపూలమాల వేసి నివాళులర్పించి, అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి కార్యకర్తలకు, నాయకులకు పార్టీ ఆవిర్భావ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం కోదాడ రోడ్డులోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసే పార్టీగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిలిచిందని, రైతులు, మహిళలు, విద్యార్థులు, పేదల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన ప్రభుత్వం జగన్ మోహన రెడ్డి ప్రభుత్వమని తెలిపారు.గ్రామ, వార్డు సచివాలయాలు, వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రభుత్వం ప్రజల గడప వద్దకు చేరిందని, ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్న నాయకత్వం జగన్ మోహన రెడ్డిదేనని అన్నారు.పార్టీకి కష్టకాలంలో అండగా నిలిచిన ప్రతి కార్యకర్తకు, ప్రతి నాయకుడికి, ప్రతి అభిమానికి ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే రోజుల్లో జగ్గయ్యపేటను జగనన్నపేట గా మారుస్తాం అన్నారు.జగ్గయ్యపేట నియోజకవర్గ వ్యాప్తంగా 10,500 మంది వైఎస్ఆర్సిపి సైన్యం సిద్ధంగా ఉందని అన్నారు.ప్రజల కోస పేదల కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రయాణం ఇలాగే కొనసాగాలని ఆకాంక్షిస్తూ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## పెనుగంచిప్రోలు లో ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



పెనుగంచిప్రోలు మండల కేంద్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. పెనుగంచిప్రోలు పట్టణ పార్టీ అధ్యక్షులు గుడిమెట్ల శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథులుగా జడ్పిటిసి ఊ ట్ల నాగమణి నాగేశ్వరరావు, ఊ ట్ల నాగేశ్వరరావు,ఎంపీపీ మార్కపుడి గాంధీ, తదితర నేతలు పాల్గొని రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు, మాజీ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ చేనీ కుమారి బీసీ సెల్ ఉపాధ్యక్షులు చేని రాంబాబు, జిల్లా కార్యదర్శి జి పెద్దోడు, నియోజకవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షులు దేరంగుల శ్రీను నియోజకవర్గం ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు ఎం రామారావు తదితర నేతలు ప్రముఖులు పాల్గొన్నారు.

## సింహాచల క్షేత్రంలో విరాళం -- రూ. 1 లక్ష అందజేసిన దాత

**ప్రజా భూమి ప్రతినిధి,సింహాచలం**



సింహాచల శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి దేవస్థానంలో నిర్వహించబడుతున్న "శ్రీ సింహాద్రినాథ శాశ్వత అన్నప్రసాద పథకం" కింద ఒక లక్ష రూపాయల విరాళం అందింది. విశాఖపట్నం ఎందడకు చెందిన మొవ్వ బిల్డర్స్ & డెవలపర్స్ (మొవ్వ సాయికృష్ణ) ఈ విరాళాన్ని అందజేశారు.దాత ముందుగా దేవస్థానం పీఆర్‌ఓ కార్యాలయంలోని ప్రోటోకాల్ కౌంటర్ నందు రూ. 1,00,000/- (అక్షరాలా ఒక లక్ష రూపాయలు) నగదును చెల్లించి రసీదు పొందారు. అనంతరం, ఆలయ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సింగం రాధ మరియు పర్యవేక్షణ అధికారి కె. వెంకటేశ్వరరావు దాతకు అధికారిక బాండ్ (బాండ్ నెం. 2059) అందజేశారు.దాతకు మరియు వారి కుటుంబ సభ్యులకు స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించారు.దర్శనం అనంతరం వేద పండితులు దాతలకు వేద ఆశీర్వచనం అందజేశారు.ఆలయ అధికారులు దాతలను శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

## ఘనంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ప్రజా భూమి ప్రతినిధి విజయవాడ**

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16 వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా మాజీ మంత్రివర్యులు పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలంపల్లి రావు ఆదేశానుసారం 40 వ డివిజన్ కార్పొరేటర్ యరడ్ల ఆంజనేయ రెడ్డి గారి ఆధ్వర్యంలో గాంధీ బొమ్మ రోడ్డు బ్యాంకు సెంటర్ YSR విగ్రహం దగ్గర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో 40 వ డివిజన్ రాష్ట్ర. జిల్లా. నియోజకవర్గ. డివిజన్. స్థాయిలలో వివిధ హోదాలలో ఉన్న నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు



## వినియోగదారుడికి ఎల్ఐసి పాలసీ డబ్బులు, ఖర్చులు చెల్లించాలి

**... కృష్ణ జిల్లా పర్మనెంట్ లోకాదాలత్ ఆదేశాలు..**
**ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం**

ఫిర్యాధి చెందిన రెండు ఎల్ఐసి పాలసీ లకు సంబంధించిన పాలసీ సొమ్ములు ఖర్చులతో సహా చెల్లించాలని మచిలీపట్నం ఎల్ఐసి అధికారులు ఆదేశిస్తూ కృష్ణాజిల్లా పర్మనెంట్ లోక్ అదాలత్ ఫర్ పబ్లిక్ యుటిలిటీ సర్వీసెస్ చైర్మన్ ఓ. వెంకట నాగేశ్వరరావు సభ్యులు ఎస్. నరసింహారావు గురువారం తీర్పు చెప్పారు. మచిలీపట్నం జవార్ పేటకు చెందిన వై. శ్రీనివాసరావు అనే ఫిర్యాది తనకు రెండు ఎల్ఐసి పాలసీలు ద్వారా రావాల్సిన సొమ్మును ఇవ్వకుండా ఎల్ఐసి అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని పేర్కొంటూ రెండు పిటిషన్లు దాఖలు చేశారు.ఫిర్యాది మామయ్య బంటుమిల్లి రామారావు 2009 అక్టోబర్ 28వ తేదీన మచిలీపట్నం ఎల్ఐసి లో జీవన్ మిత్ర అనే ఇన్సూరెన్స్ పాలసీని 50 వేల రూపాయలకు తీసుకుని ఫిర్యాది శ్రీనివాసరావును నామిని గా ఏర్పాటు చేశారు. పతి మూడు నెలలకి 1,236. 00 ప్రీమియం అమౌంట్ను 2013 జూన్ వరకు చెల్లించాడు. 2013 డిసెంబర్ లో బంటుమిల్లి రామారావు మరణించడంతో నామినీగా ఫిర్యాది దరఖాస్తు చేయగా క్లైమును ఎల్ఐసి అధికారులు తిరస్కరించారు. సదరు ఇన్సూరెన్స్ పాలసీ పూర్వపరాలు పరిశీలించిన పిదప ఫిర్యాది వాదన తో ఏకీభవిస్తూ ఎల్ఐసి అధికారులు 50 వేల రూపాయలు ఎల్ఐసి ప్రీమియం అమౌంటు మరియు 19,760 రూపాయలు ప్రీమియం సొమ్ము కలిపి 69,760 మరియు 2000 రూపాయలు ఖర్చులతో మూడు నెలల లోపు చెల్లించాలని తీర్పు చెప్పారు. అదేవిధంగా 2009 ఆగస్టు 20వ తేదీన ఫిర్యాది తల్లి వరాలమ్మ జీవన్ మంగళ పాలసీ 50,000 రూపాయలు తీసుకుని ఫిర్యాది ని నామినిగా పెట్టింది. ఆమె కూడా ప్రతి మూడు నెలలకి 1230 రూపాయలు ప్రీమియం 2016 జూన్ 20 వరకు చెల్లించారు. 2016 అక్టోబర్లో ఫిర్యాది తల్లి మరణించింది. ఇన్సూరెన్స్ క్లెయిమ్ కోసం వెళ్లిన ఫిర్యాదుకి ఎల్ఐసి అధికారులు కుంటి షాపులతో పాలసీ సొమ్ము నిరాకరించారు. ఫిర్యాది మరో ఫిర్యాదును దాఖలు చేయగా, ఎల్ఐసి అధికారులు ఫిర్యాది కి మూడు నెలల లోపు 50 వేల రూపాయలు పాలసీ సొమ్మును మరియు 2000 రూపాయలు ఖర్చులు కింద చెల్లించాలని చైర్మన్ ఓ వెంకట నాగేశ్వరరావు సభ్యులు ఎస్ నరసింహారావు తీర్పు చెప్పారు.

## ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలి

**సంయుక్త కలెక్టర్ ఎం నవీన్ జిల్లా**



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృష్ణాజిల్లా గన్నవరం మండలం సూరంపల్లి గ్రామం మాదాల వారిగూడెం లో మూడో విడత పిఎం కిసాన్.... అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం నిధులను విడుదల చేసే కార్యక్రమంలో పాల్గొంటున్న నేపథ్యంలో గురువారం సంయుక్త కలెక్టర్ సూక్ష్మ నీటి సేద్యం పథకం రాష్ట్ర అదనపు సంచాలకులు ఎం వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉద్యాన శాఖ అదనపు సంచాలకులు సిబి హరినాథ్ రెడ్డి లతో కలిసి జిల్లా అధికారులతో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై సమీక్షించారు. అనంతరం జెసిబి తో భూమి చదును చేసే కార్యక్రమాన్ని సంయుక్త కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా చేయాలన్నారు.ముఖ్యమంత్రి ముఖాముఖి మాట్లాడే రైతుల జాబితాను నిర్ధారించాలన్నారు ప్రజా వేదిక ముఖ్యమంత్రి కార్యాలయ బృందంతో సమన్వయం చేసుకొని సిద్ధం చేయాలన్నారు. పార్కింగ్ వద్ద గాని, ప్రధాన వేదిక ప్రజా వేదిక వద్ద గాని, పార్కింగ్ వద్ద గాని, ముఖ్యమంత్రి ప్రయాణించే మార్గంలో రహదారి ఎగుడు దిగుడు లేకుండా భూమిని చదును చేయించే పనులు పూర్తి చేయాలన్నారు. అప్రోచ్ రహదారులు, అవసరమైన చోట్ల రాంపులు ఏర్పాటు చేయాలన్నారు. ముళ్లపొదలు వంటివి తొలగించాలన్నారు.కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు, రైతులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా మంచినీరు, మజ్జిగ, అల్పాహారము అందజేయడంతోపాటు సంచార మరుగుదొడ్లు అన్ని సజావుగా ఏర్పాట్లు చేయాలన్నారు.

ప్రజలకు అందజేసే ఆహార పదార్థాలను ఒకసారి తనిఖీ చేయాలన్నారు.ఎన్ డి ఆర్ ఎఫ్ ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్న హెలిపాడు వద్ద, రైతులతో ముఖాముఖి ప్రదేశం వద్ద, ప్రజా వేదిక ప్రదేశంలో ప్రదర్శనశాలలు గ్రీన్ రూము వద్ద అంతర్జాల సౌకర్యం ప్రజావుగా ఏర్పాటు చేయాలన్నారు.ముఖ్యమంత్రి ప్రయాణించే మార్గంలో గ్రీన్ రూమ్ వద్ద, వేదిక వద్ద తదితర అవసరమైన చోట్ల బ్యారికెటింగ్ చేయాలన్నారు.రాత్రి సమయంలో కార్యక్రమం జరుగుతున్న దృష్ట్యా కాంతికి ఎలాంటి లోటు లేకుండా విద్యుత్ దీపాలు బాగా వెలగేటట్టు చూడాలన్నారు. విద్యుత్ సరఫరా లో ఎలాంటి లోటు లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా అయ్యేలా చూడాలన్నారు.ముఖ్యమంత్రి ప్రయాణించే మార్గంలో ప్రజావేదిక వద్ద చెత్తాచెదారాలు గాని, పారి సజావుగా నిర్వహించాలనిముఖ్యమంత్రి ప్రయాణించే మార్గంలో అవసరమైన చోట్ల సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు అగ్ని ప్రమాదాలు నివారించేందుకు అగ్నిమాపక యంత్రాలు, వాహనము అందుబాటులో ఉంచాలన్నారు.చెట్ల మధ్యలో కార్యక్రమం జరుగుతున్నందున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పాములు పట్టే వారిని సిద్ధంగా ఉంచాలని, తేనేతుంటే తొలగించాలని తొలగించాలని చుట్టాలను తేనె తుట్టెలను తొలగించాలన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రాకముందే మూడు గంటలకల్లా రైతులందరూ ప్రజావేదికకు చేరుకునేలా ఏర్పాట్లు చేయాలన్నారు.ప్రకృతి వ్యవసాయం, ఆక్వా కల్చర్, పశుసంవర్ధకం, ఉద్యాన శాఖల ప్రదర్శనశాలలు ఏర్పాటు చేయాలన్నారు.కార్యక్రమానికి వచ్చే రైతులు ప్రజల నుండి ఏమైనా అర్జీలు ఉంటే తీసుకోవడానికి ఒక మీకోసం కౌంటర్ ను విభాగాన్ని ఏర్పాటు చేయాలన్నారు.అనంతరం సంయుక్త కలెక్టర్ జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు భద్రతాధికారులు కృష్ణారావు, శాంతి కుమాకుమార్ తో కలసి వేదిక ఏర్పాటు పనులు ప్రజావేదిక ఏర్పాటు పనులు రైతుల ముఖాముఖి ప్రదేశాలను పరిశీలించారు.ఈ పర్యటనలో సంయుక్త కలెక్టర్ జిల్లా ఎస్పీ వెంట అదనపు ఎస్పీ లు వివి నాయుడు సత్యనారాయణ రాష్ట్ర ఉద్యాన శాఖ సంయుక్త జేడి పుల్లారెడ్డి విజిలెన్స్ అధికారి పోతురాజు జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి, డిపిఓ డాక్టర్ జె.అరుణ, డీఎస్ఓ మోహన్ బాబు, డిఎంహెచ్వో డాక్టర్ యుగంధర్ ద్వామా పిడి శివ ప్రసాద్, ఉద్యాన అధికారి జే జ్యోతి డిఎస్ఓ మోహన్ బాబు, జిల్లా పశుసంవర్ధక అధికారి చిన్న నరసింహులు, జిల్లా అగ్నిమాపక అధికారి ఏసురత్నం, మత్స్యశాఖ జేడీలు లాల్ మొహమ్మద్, అయ్యా నాగరాజా, ఆర్ అండ్ బి ఈ లోకేష్ ఎన్టీఆర్ వైద్య సేవల ట్రస్ట్ డిసి డాక్టర్ సతీష్, డిప్యూటీ సీఈవో కన్నమ నాయుడు డిప్యూటీ సీఈఓ ఆనంద్ కుమార్ సోమశేఖర్ పంచాయతీరాజ్ పంచాయతీరాజ్ ఎస్ ఈ రమణ రావు, మెప్మా పీడీ సాయిబాబు, మార్కెటింగ్ ఎడి నిత్యానందం, డి సి ఓ చంద్రశేఖర్,ఎన్ఐసి అధికారి ఫణి కుమారు డి.ఎస్.పి శ్రీనివాసరావు తహసిల్దారు గన్నవరం తహసిల్దారు శివయ్య తదితర అధికారులు పాల్గొన్నారు.

## వేం నరేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన సామినేని ఉదయభాను

**ప్రజాభూమిప్రతినిధి,జగ్గయ్యపేట**



ఇటీవల తెలంగాణ రాష్ట్రం నుండి రాజ్యసభకు ఎంపికైన వేం నరేందర్ రెడ్డిని ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం వేం నరేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన సామినేని రాజ్యసభకు ఎంపికైనందుకు వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ హైకోర్టు న్యాయవాది గెంటేల చక్రవర్తి, తదితర ప్రముఖులు నేతలు పాల్గొన్నారు.

**కావూరి సాంబశివరావుకు నివాళులర్పించిన సామినేని ఉదయభాను**

ఇటీవల మృతి చెందిన సీనియర్ బిజెపి నేత మాజీ కేంద్ర మంత్రి కావూరి సాంబశివరావు పార్థివదేహాన్ని ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను సందర్శించి నివాళులర్పించారు. హైదరాబాద్ బంజారాహిల్స్ లోని వారి నివాసంలో కావూరి సాంబశివరావు పార్థివ దేహాన్ని సందర్శించిన సామినేని ఉదయభాను పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంతిమయాత్రలో పాల్గొన్నారు.

ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

శుక్రవారం 13, మార్చి 2026

## సానా సతీష్ బాబు ఫౌండేషన్ఆధ్వర్యంలో ఉచిత కళ్ళజోళ్ళ పంపిణీ

### ఏలూరులో ఉచిత కళ్ళజోళ్ళ పంపిణీ కార్యక్రమం




ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు

ఏలూరు నగరంలోని కస్తూరిబాయ్ బాలిక ఉన్నత పాఠశాలలో సానా సతీష్ బాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కళ్ళజోళ్ళు పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులకు ఉచిత కళ్ళజోళ్ళను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ కో–ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు కూడా పాల్గొని విద్యార్థినులతో మాట్లాడారు. విద్యార్థుల ఆరోగ్యం, చదువులో మెరుగైన ఫలితాల కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. కంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్న విద్యార్థినులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా కళ్ళజోళ్ళను అందజేయడం అభినందనీయమని ఎమ్మెల్యే తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ సమాజ సేవలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఫౌండేషన్ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఫౌండేషన్ ప్రతినిధులు, విద్యార్థినులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సిబ్బందికి ఆర్.టి.ఐ 2005 చట్టం పై అవగాహన అవసరం

### పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ కె వి ఎల్ తనూజ

ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు



ప్రభుత్వ సిబ్బందికి ఆర్ టి ఐ 2005 చట్టంపై అవగాహన అవసరమని జై ఆంధ్ర సమాచార హక్కు సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివ అన్నారు. ఇంకా అయన మాట్లాడుతూ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బి హెచ్ సుమిత్రానందన్ జై ఆంధ్ర కార్యక్రమాలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్తున్నారని తెలిపారు. ప్రభుత్వ సిబ్బందికి కూడా ఈ చట్టంపై అవగాహన కల్పిస్తు న్నారని తెలిపారు. పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ తనూజ మాట్లాడుతూ సమాచారం ఎంత వరకు ఇవ్వాలి అనేది కూడా సిబ్బందికి తెలియాలని తెలిపారు. 5 సం లుగా ఏపీలో జై ఆంధ్ర ఆధ్వర్యంలో ఆర్టిఐ 2005 చట్టంపై శిక్షణా తరగతులు నిర్వహించడం అభినందనీయం అని వారికి అభినందనలు తెలియజేశారు.

## రైతుల ఖాతాల్లోకి పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ నిధులు

ప్రజాభూమి ప్రతినిధి – ఆగిరిపల్లి



భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా శుక్రవారం రైతుల ఖాతాల్లోకి పీఎం కిసాన్ మరియు అన్నదాత సుఖీభవ పథ కాల నిధులు జమ చేయనున్నట్లు నూజివీడు వ్యవసాయ శాఖ సహాయ సంచాలకురాలు జె. భవా ని తెలిపారు. 22వ విడత పీఎం కిసాన్, మూడవ విడత అన్నదాత సుఖీభవ నిధుల విడుదల కార్యక్రమం నూజివీడు నియోజకవర్గ స్థాయిలో ముసునూరు మండలం చెక్కపల్లి గ్రామంలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. నూజివీడు నియోజకవర్గంలో మొత్తం 35,529 మంది రైతులకు మూడవ విడత అన్నదాత సుఖీభవ కింద రూ.14.21 కోట్లు, అలాగే 22వ విడత పీఎం కిసాన్ కింద రూ.5.56 కోట్లు జమ కానున్నాయని తెలిపారు. అలాగే ఆగిరిపల్లి మండ లంలోని 10,009 మంది రైతులకు మూడవ విడత అన్నదాత సుఖీభవ కింద రూ.4 కోట్లు, 22వ విడత పీఎం కిసాన్ కింద రూ.1.52 కోట్లు వారి ఖాతాల్లో జమ చేయనున్నట్లు జె. భవాని వెల్లడించారు.

## ఘనంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి గ్రామంలో గురువారం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక పొగడ చెట్ల మండపం వద్ద పార్టీ మండల అధ్యక్షులు బెజవాడ రాంబాబు పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యకర్తలకు మిఠాయిలు పంచి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు జిల్లా ఉపాధ్యక్షులు పల్లగాని నరసింహారావు మాట్లాడుతూ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలయ్యాయని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో కూడా పార్టీ కార్యకర్తలు వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈలప్రోలు సుబ్బయ్య, నందూరు భాస్కర్ ప్రసాద్, వాకా సఖేశ్వరరావు, సాధం గోపి, నక్కనబోయిన శ్రీమన్నారాయణ, చిమట శ్రీనివాసరావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పి4 పథకంతో ఆరుగురికి ఉపాధి చక్రాలు

- పి4 చేయూతతో ఆగిరిపల్లిలో ఆటోల పంపిణీ
- మండవ ఫౌండేషన్ సహకారంతో లబ్ధిదారులకు ఆటోలు

ప్రజా భూమి ప్రతినిధి – ఆగిరిపల్లి



పి4 కార్యక్రమంలో భాగంగా నూజివీడు సీడ్స్ అధినేత మండవ ప్రభాకర్ రావు (మండవ ఫౌండేషన్) సౌజన్యంతో గురువారం స్థానిక ఆగిరిపల్లి మండల కార్యాలయ ఆవరణలో 6 గురు లబ్ధిదారులకు ఆటోలు పంపిణీ చేశారు. వీటిలో ఒక ఎలక్ట్రికల్ ఆటో, ఒక ట్రక్ ఆటో, నాలుగు సీఎన్జీ ఆటోలు ఉన్నాయి. ఈ ఆటోలను పి4 కోఆర్డినేటర్ బెల్లం సుబ్బారావు, ఎగ్జిక్యూటివ్ మండవ వెంకటేశ్వరావు, ఎంపీడీవో అబ్దుల్ సలాం లబ్ధిదారులకు తాళాలు అందజేశారు. ఈ సందర్భంగా బెల్లం సుబ్బారావు మాట్లాడుతూ పి4 పథకం ద్వారా ఇప్పటివరకు సుమారు వంద మంది లబ్ధిదారులకు కుటుంబ అవసరాల మేరకు గేదెల పంపిణీ, బడ్డీ కొట్లు, పిండి మిల్లులు ఏర్పాటు చేసుకునేందుకు ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. గురువారం మొత్తం 9 మందికి ఆటోలు మంజూరు చేయగా, అందులో 6 గురికి పంపిణీ చేశామని, మిగిలిన మూడు ఆటోలను త్వరలో అందజేస్తామని చెప్పారు. ఎంపీడీవో అబ్దుల్ సలాం మాట్లాడుతూ నూజివీడు సీడ్స్ సంస్థ (మండవ ఫౌండేషన్) అందించిన ఈ ఆటోలను లబ్ధిదారులు జాగ్రత్తగా వినియోగించుకుని తమ కుటుంబాల ఆర్థిక స్థితిని మెరుగుపరుచుకోవాలని సూచించారు. లబ్ధిదారులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పి4 కార్యక్రమం ద్వారా తమలాంటి పేద కుటుంబాలకు ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా ఆటోలు అందడం వల్ల తమ కుటుంబాలకు స్థిరమైన ఆదాయం వస్తుందని పేర్కొన్నారు. నూజివీడు సీడ్స్ అధినేత మండవ ప్రభాకర్ రావుకు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, మంత్రి పార్థసారధి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పిల్లల భవిష్యత్తును మెరుగుపరుచుకుంటామని లబ్ధిదారులు తెలిపారు.

## ఘనంగా సహకార మార్కెటింగ్ సొసైటీ మహాజన సభ సమావేశం

### పాల్గొన్న డి సి ఎం ఎస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ,డి సి సి బి చైర్మన్ గన్ని వీరాంజనేయులు

ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు




నగరంలోని స్థానిక డీసీఎంఎస్ కార్యాలయంలో పశ్చిమగోదావరి జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ మహాజన సభ గురువారం ఘనంగా జరిగింది. ఈ సభకు డీసీఎంఎస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అప్కాబ్ మరియు ఏలూరు డీసీసీబీ చైర్మన్ గన్ని వీరాంజనేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ సహకార సంస్థల బలోపేతం రైతుల అభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు. రైతులకు మార్కెటింగ్ సదుపాయాలు మెరుగుపరిచేందుకు సహకార సంఘాలు మరింత సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. రైతుల ఉత్పత్తులకు సరైన ధర లభించేలా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.

డీసీఎంఎస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ మాట్లాడుతూ సొసైటీ ద్వారా రైతులకు అవసరమైన సేవలు అందించేం దుకు కృషి చేస్తున్నామని తెలిపారు. సహకార రంగాన్ని బలోపేతం చేసేందుకు సభ్యులందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీఓ ఆరుమిల్లి శ్రీనివాస్, ప్రముఖ పర్యావరణవేత్త బొలిశెట్టి సత్యనారాయణ, సొసైటీ మార్కెటింగ్ మేనేజర్, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు, సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు. సభలో సహకార రంగ అభివృద్ధిపై పలు అంశాలపై చర్చించారు.

## ఎంపీటీసీ నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



ప్రజాభూమి ప్రతినిధి–ఏటపాక

మండలంలోని త్రిపురపెంటవీడు గ్రామంలో ఆరు లక్షల ఎంపీటీసీ నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి ప్రారంభించడం జరిగింది. కూటమీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి గ్రామం లో సిమెంట్ రోడ్లు వేసి గ్రామాలను అభివృద్ధి చేయడం జరుగుతుందని ప్రతి గ్రామం అభివృద్ధి దిశగా ప్రయాణిస్తుందని తెలుగు యువత ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు మరియు యూనిట్ ఇంచార్జ బాచినేని మల్లేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఏటపాక మండల అధ్యక్షుడు మారాసు గంగాధర్, టీపీవీడు సర్పంచ్ మోసం రాజులు, టిడిపి సీనియర్ నాయకులు కడియాల వెంకటేశ్వరరావు గ్రామ పార్టీ అధ్యక్షుడు దుద్దుకూరి సతీష్, గ్రామ సెక్రటరీ రాజు దొర, మాజీ మండల కార్యదర్శి పూరేటి వెంకటేశ్వరరావు, నాయకులు దుద్దుకూరి త్రివిక్రమరావు, వార్డు మెంబర్ పలకా రమేష్ మరియు కాంట్రాక్టర్ సురేష్ పాల్గొన్నారు.

## బొబ్బర్లంక-రాజమండ్రి రూట్పై ఆర్టీసీ అధికారుల సర్వే

### ప్రయాణికుల ఫిర్యాదులపై స్పందించిన రావులపాలెం డిపో అధికారులు

ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట



బొబ్బర్లంక–రాజమండ్రి రూట్లో ప్రయాణికుల నుంచి వస్తున్న ఫిర్యాదుల పరిష్కారం కోసం గురువారం రావులపాలెం డిపో మేనేజర్, స్టేషన్ మేనేజర్, సిబ్బంది కలిసి ప్రత్యేక సర్వే నిర్వహించారు. స్త్రీ శక్తి పథకం అమలైన తర్వాత ఈ రూట్లో బస్సులు ఎక్కే ప్రయాణికుల సంఖ్య పెరిగిన నేపథ్యంలో బస్సుల వద్ద రద్దీ ఎక్కువగా ఉండటం, ముఖ్యంగా డోర్ల వద్ద నిలబడి ప్రయాణం చేయడం వంటి సమస్యలను అధికారులు గుర్తించారు. ఈ సందర్భంగా ప్రయాణికులకు బస్సులో ఎక్కిన వెంటనే లోపలికి సర్దుకుని నిలబడాలని, తదుపరి ఎక్కే వారికి ఇబ్బంది కలగకుండా చూడాలని సూచించారు. రద్దీ ఎక్కువగా ఉన్నప్పుడు కండక్టర్ వద్ద టిక్కెట్లు తీసుకోవాలని కూడా అవగాహన కల్పించారు. అదేవిధంగా బస్సు సిబ్బందికి కూడా పలు సూచనలు చేశారు. చేయి ఎత్తిన ప్రతి చోట బస్సు ఆపి ప్రయాణికులను ఎక్కించుకోవాలని, ప్రయాణికులు కోరిన స్థానాల్లో దింపాలని, వారితో మర్యాదగా ప్రవర్తించాలని ఆదేశించారు. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు ఈ సర్వే నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.

## సకాలంలో స్పందించిన కొత్తపేట ప్రభుత్వ వైద్యులు

- 50 వేల ఖరీదైన ఇంజెక్షన్తో లారీ డ్రైవర్కు ప్రాణ రక్షణ.
- కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల సేవలకు ప్రశంసలు.

ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట



మానవత్వాన్ని చాటుతూ కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు సమయానికి స్పందించి ఒక లారీ డ్రైవర్ ప్రాణాలను కాపాడిన ఘటన స్థానికంగా ప్రశంసలు అందుకుంటోంది. ఛత్తీస్గఢ్ రాష్ట్రానికి చెందిన లారీ డ్రైవర్ తీవ్ర గుండెపోటుకు గురికాగా, ప్రభుత్వం అందుబాటులో ఉంచిన ఖరీదైన ఇంజెక్షన్ను ఉచితంగా అందించి వైద్యులు అతనికి ప్రాణభిక్ష ఇచ్చారు. ఘటనకు సంబంధించిన వివరాలు ఛత్తీస్గఢ్ రాష్ట్రానికి చెందిన అశోక్ జైస్వాల్ అనే లారీ డ్రైవర్ తన వాహనంతో రావులపాలెం వచ్చారు. అక్కడ నుండి లోడు తీసుకుని బయలుదేరవలసిన సమయంలో ఆయనకు అకస్మాత్తుగా తీవ్రమైన గుండెపోటు వచ్చింది. ఛాతీ నొప్పితో విలవిలలాడుతూ, శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది పడుతున్న అశోక్ జైస్వాల్ను గమనించిన స్థానికులు ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అదే సమయంలో విధుల్లో ఉన్న డాక్టర్ నాగరాజు, డాక్టర్ పూజిత బాధితుడిని వెంటనే పరీక్షించి ఇసిజి పరీక్షలు నిర్వహించారు. అతనికి తీవ్రమైన గుండెపోటు (మాస్సివ్ హార్ట్ అటాక్) వచ్చినట్లు గుర్తించి తక్షణమే అత్యవసర చికిత్స ప్రారంభించారు. గుండె రక్తనాళాల్లో ఏర్పడిన రక్తగడ్డలను కరిగించేందుకు ఉపయోగించే తినేక్టేప్లాస్ (టి ఎన్ కే – టి పి ఎ) అనే ఇంజెక్షన్ను బాధితుడికి ఇచ్చారు. సాధారణంగా ప్రైవేట్ ఆసుపత్రుల్లో సుమారు రూ.50 వేల వరకు ఖరీదు చేసే ఈ ఇంజెక్షన్ను ప్రభుత్వం అందుబాటులో ఉంచిన సదుపాయం ద్వారా ఉచితంగా అందించారు. గుండెపోటు వచ్చిన తొలి గంటలో (గోల్డెన్ అవర్) ఈ ఇంజెక్షన్ ఇవ్వడం వల్ల రక్తనాళాల్లో ఏర్పడిన గడ్డలు కరిగి ప్రాణాలను కాపాడే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఈ సందర్భంగా సకాలంలో నిర్ణయం తీసుకుని బాధితుడికి ప్రాణరక్షణ చేసిన డాక్టర్ నాగరాజు, డాక్టర్ పూజితతో పాటు ఆసుపత్రి సిబ్బందిని స్థానికులు అభినందిస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇటువంటి అత్యాధునిక చికిత్సలు అందుబాటులో ఉండటం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం బాధితుడు వైద్యుల పర్యవేక్షణలో కోలుకుంటున్నట్లు తెలిపారు.

## అప్పన్నవీడులో ఘనంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### వైసీపీ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి... మహానేత "వైయస్ఆర్" చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన యువ నాయకుడు రెడ్డెం రాంబాబు.

ప్రజా భూమి ప్రతినిధి–పెదపాడు.



ఏలూరు జిల్లా పెదపాడు మండలం అప్పన్నవీడు గ్రామంలో వైఎస్ఆర్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవం పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో యువ నాయకుడు రెడ్డెం రాంబాబు మాట్లాడుతూ సరిగ్గా 15 ఏళ్ల క్రితం 2011 మార్చి 12న వైయస్ఆర్ జిల్లా ఇడుపులపాయలో వైయస్ సమాధి వద్ద ఒక్కడితో మొదలై... తిరుగులేని శక్తిగా ఆవిర్భవించిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఈ రాష్ట్ర దశ, దిశను మార్చిందన్నారు. 2004 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఒంటి చేత్తో అధికారంలోకి తెచ్చిన... ఉమ్మడి రాష్ట్ర సీఎంగా ప్రజలకు ఎనలేని సంక్షేమాన్ని అందించి... రాష్ట్ర సమగ్రాభివృద్ధికి బాటలు వేసి మరల 2009 ఎన్నికల్లో రెండోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి... అదే ఏడాది హెలికాప్టర్ ప్రమాదంలో మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి మృతి చెందడం జరిగింది.. ఆ విషాద వార్త ఈ రాష్ట్రాన్ని శోకసంద్రంలో ముంచింది. ఆ మహనీయుడి మరణాన్ని తట్టుకోలేక ప్రాణాలు వదిలిన వందలాదిమంది కుటుంబాలను పరామర్శించాలని, ఆయన అభిమానులకు అండగా ఉండాలని ఆనాడు వైయస్ జగన్ వేసిన ముందడుగు ఈ రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావానికి దారితీసిందని చెప్పారు.

ఆ తర్వాత నైతిక విలువలతో రాజకీయాలు చేయాలని జగన్ సిద్ధాంతంతో.. ఎన్నో ఆటుపోట్లను సైతం ఎదుర్కొంటూ, ప్రజా సంకల్ప పాదయాత్ర తో అధికారంలోకి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వచ్చిందన్నారు. దేశ చరిత్రలో సామాజిక న్యాయానికి సిసలైన నిర్వచనం చెప్పిన పార్టీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒక్కటేనని సామాజికవేత్తలు సైతం ప్రశంసించే విధంగా... మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేసి విశ్వసనీయతను చాటుకున్న ఏకైక పార్టీగా నిలిచిందని కొనియాడారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా, ప్రజల పక్షాన... పనిచేస్తూ... నమ్మకం, నిజాయితీ, విలువలు, విశ్వసనీయతతో కొనసాగుతున్న మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అధ్యక్షతన కొనసా గటం సగర్వంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మంచి ఆహారపు అలవాట్లతోనే ఆరోగ్యకరమైన జీవితం

### ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి

ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు

మంచి ఆహారపు అలవాట్లు కలిగి ఉంటే ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చునని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అభిప్రాయ పడ్డారు. ముఖ్యంగా యువత ఆహార పదార్థాలను తీసుకునే విషయంలో ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏలూరు అగ్రహారంలోని ఎస్వీఎస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, అపోలో డయాలసిస్ క్లినిక్స్ ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ కిడ్నీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచిత డయాలసిస్ సేవలతో పాటు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి డయాలసిస్ చేయించుకున్న వారికి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చిన్నతనం నుండే మంచి ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలని హితవు పలికారు. నగరంలో ప్రముఖ హోమియో వైద్యులు డాక్టర్ కన్నెగొళ్ల రామ చంద్ర రావు ఆధ్వర్యంలో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నెలకొల్పి ఎంతోమందికి సేవలందించడంతోపాటు పలువురికి ఉపాధి అవకాశాలు కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఏలూరు నగర టిడిపి అధ్య క్షులు చోడే వెంకటరత్నం, డివిజన్ ప్రెసిడెంట్ మోహన్ బోస్లే, డాక్టర్ కన్నెగొళ్ల రామచంద్ర రావు, డాక్టర్ కన్నెగొళ్ల కార్తీక్, డాక్టర్ కన్నెగొళ్ల అనుదీప్, డాక్టర్ మానస, అపోలో డయాలసిస్ క్లినిక్స్ ఇన్చార్జి కె. శివకుమార్, ఆసుపత్రి మేనేజర్ కమలాకర్, తెలుగుదేశం పార్టీ నాయకులు తూతా శ్రీను పాల్గొన్నారు.



# విశాఖపట్నంలో రూ.100 కోట్లతో భారీ అమ్యూజ్‌మెంట్ పార్క్ రిసార్ట్ ప్రాజెక్ట్

**పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ, మెసర్స్ మోడర్న్ మస్తీ ప్రైవేట్ లిమిటెడ్ మధ్య ముంబయిలో అవగాహన ఒప్పందం**



**ప్రజా భూమి ప్రతినిధి-అమరావతి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లే దిశగా ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మరో కీలక అడుగు వేసింది. విశాఖపట్నంలో అత్యాధునిక అమ్యూజ్‌మెంట్ పార్క్ మరియు రిసార్ట్ అభివృద్ధి కోసం మెసర్స్ మోడర్న్ మస్తీ ప్రైవేట్ లిమిటెడ్‌తో మంత్రి కందుల దుర్గేష్ నేతృత్వంలో ముంబయిలో జరిగిన (ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ అమ్యూజ్‌మెంట్ పార్క్స్ అండ్ ఇండస్ట్రీస్) ఎక్స్‌పో-2026 వేదికగా పర్యాటక శాఖ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని 'స్వర్ణాంధ్ర పర్యాటక విజన్ 2047'లో భాగంగా, వినోద రంగాన్ని రాష్ట్ర పర్యాటక వృద్ధికి ప్రధాన చిహ్నంగా మలిచే లక్ష్యంతో ఈ ప్రాజెక్టును చేపట్టినట్లు మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్ కోసం సుమారు రూ. 100 కోట్ల పెట్టుబడి పెట్టనున్నట్లు పేర్కొన్నారు. విశాఖపట్నంలో దాదాపు 50 ఎకరాల విస్తీర్ణంలో ఈ పార్క్ మరియు రిసార్ట్ విస్తరించి ఉండేలా ప్రణాళికలు రచించామన్నారు. ఇందులో 100 గదుల (ఖవఎం) సామర్థ్యం కలిగిన విలాసవంతమైన రిసార్ట్ ఉంటుందని, సుమారు 300 మందికి ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. "మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్ ప్రధాన కేంద్రంగా 2017లో ప్రారంభమైన మెసర్స్ మోడర్న్ మస్తీ ప్రైవేట్ లిమిటెడ్, వినోద రంగంలో దాదాపు తొమ్మిదేళ్ల అనుభవం కలిగి ఉంది. మోడర్న్ గ్రూప్ ఆధ్వర్యంలో వీరు 'మస్తీ ల్యాండ్' బ్రాండ్‌తో అమ్యూజ్‌మెంట్ పార్కులు, గేమింగ్ జోన్లు, రెస్టారెంట్లు మరియు రిసార్టులను నిర్వహిస్తున్నారు. ఈ సంస్థ నిర్వాహకులకు ఈ రంగంలో 40 ఏళ్లకు పైగా విశేష అనుభవం ఉందని" మంత్రి దుర్గేష్ వివరించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ విశాఖపట్నం నగరం గ్లోబల్ కోస్టల్ టూరిజం హబ్‌గా వేగంగా ఎదుగుతోందని పేర్కొన్నారు.

నగరం లో మెగా అమ్యూజ్‌మెంట్ పార్కులను ఏర్పాటు చేసేందుకు పెట్టుబడిదారులను ఆహ్వానిస్తున్నామని, రాష్ట్రంలో ప్రపంచ స్థాయి వినోద మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. 'కొత్త ఆంధ్రప్రదేశ్ పర్యాటక విధానం 2024-2029' ప్రకారం ఈ ప్రాజెక్టుకు ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ (ఉూఉూ) అన్ని అనుమతులను త్వరితగతిన మంజూరు చేయనుందన్నారు. ఈ విధానం కింద 25 శాతం వరకు ఫిక్స్‌డ్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ సబ్సిడీ, పారిశ్రామిక టారిఫ్‌ల ప్రకారం విద్యుత్ సరఫరా, 100 శాతం నెట్ ఎస్జిఎస్టి రీయింబర్స్‌మెంట్ వంటి ప్రయోజనాలను ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు.

# జనసేన సభ్యత్వానికి నేను సైతం అంటూ డిఎన్‌ఎఫ్ చేయూత

- డిఎన్‌ఎఫ్ వ్యవస్థాపకులు డా:నాగేంద్ర వెల్లడి.
- గత సంవత్సరం 535 సభ్యత్వాలకు పూర్తి స్థాయిలో ఎమౌంట్ చెల్లింపు.
- ఆసక్తి ఉన్నా ఆర్థికంగా కట్టలేని యువతకు ప్రాధాన్యత.
- ఇప్పటికే వెయ్యి నమోదు, 2 వేలు సభ్యత్వాలు టార్గెట్
- జనసేన సిద్ధాంతాల కోసం తన చిన్న ప్రయత్నం :నాగేంద్ర






**ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు**

రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా జరుగుతున్న జనసేన పార్టీ సభ్యత్వాలకు తన వంతు చేయూతగా ఉత్సాహం వంతులై ఉండి ఆర్థికంగా కట్టలేని యువతకు తన డిఎన్‌ఎఫ్ సంస్థ తరపున 50 శాతం సభ్యత్వ రుసుము చెల్లించనున్నట్లుగా జనసేన యువనేత, డిఎన్‌ఎఫ్ వ్యవస్థాపకులు,బందనపూడి సర్పంచ్ దేగల తిరుమలవేణి సత్యనారాయణ తనయుడు, డాక్టర్ దేగల నాగేంద్ర వెల్లడించారు. ఈమేరకు ఆయన గురువారం ఈవిషయాన్ని ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు.రామచంద్రపురం నియోజకవర్గంలో జనసేన సభ్యత్వ నమోదుకు శ్రీకారం చుట్టిన ప్రతి కార్యకర్త, అభిమాని జనసేన కుటుంబంలో చేరాలనే సంకల్పంతో తాను ఈవిధంగా ప్రోత్సహిస్తున్నానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఒక్కో సభ్యత్వానికి 200 మాత్రమే ప్రజల నుండి తీసుకుంటూ,మరొక 200 నేను తన డిఎన్ఎ (దేగల నాగేంద్ర ఫౌండేషన్) ద్వారా చెల్లిస్తూ సభ్యత్వ నమోదు చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఇది నా రాజకీయ లబ్ధి కోసం ఎంతమాత్రం కాదని నాగేంద్ర స్పష్టం చేశారు.తమ జనసేనపార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆలోచనలు, జనసేన సిద్ధాంతాలు మరింత మంది యువతకు చేరాలనే లక్ష్యంతో చేస్తున్న చిన్న ప్రయత్నం మాత్రమే అని పేర్కొన్నారు.జనసేన సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని నాగేంద్ర ఈసందర్భంగా యువతకు, అభిమానులకు పిలుపు నిచ్చారు. రామచంద్రాపురం నియోజకవర్గ ప్రజలందరూ ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగస్వాములు కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్టు నాగేంద్ర తన పేర్కొన్నారు.

**" జన సిద్ధాంతాల కోసం మనసుతో మానవసే సేవ" నాగేంద్ర.**

తాను రాజకీయాల కోసం సేవాకార్యక్రమాలు చేయడంలేదని తాను స్వతహాగా పవన్ కళ్యాణ్ అభిమానిని తన చిన్న తనం నుండి పవన్ కళ్యాణ్ అంటే అమితమైన ప్రేమ నాటి నుండి ఆయన సినిమాలు చూస్తూ ఆయనలా హెయిర్ స్టైల్ ,వస్త్రాలంకరణ ,చేసుకుంటూ ఒక రోల్డ్ మోడల్ తల్లి,దండ్రి పవన్ కళ్యాణ్ గా పెరిగినట్లు పేర్కొన్నారు.2014లో బందనపూడి గ్రామంలో ప్రస్తుత ఎమ్మెల్యే పంతం నానాజీతో జనసేన స్తూపాన్ని ప్రారంభించినట్లు చెప్పారు అలాగే గ్రామానికి తన తల్లి తిరుమల వేణి సర్పంచ్ కావడంతో అనివార్యం కారణాలతో ముందుకు రాలేదని పవన్ కళ్యాణ్ మీద అమితమైన ప్రేమ,అభిమానం,ఆయన సిద్ధాంతాలు, ఆశయాలు నచ్చి తాను వంతుగా ఈకార్యక్రమలు చేస్తున్నానని పేర్కొన్నారు. తాను సంపాదించిన దానిలో తనవంతుగా కొంత మేర ఆర్థిక సహాయం చేసి సేవాభావంతో ముందుకు వెళుతున్నట్లు జనసేన యువనేత డా: నాగేంద్ర పేర్కొన్నారు.తన రాజకీయ గురువులు స్ఫూర్తితో తన వంతుగా సేవాకార్యక్రమాలు చేస్తూ తృప్తి పొందుతున్నానని అన్నారు.ఆపన్నులను ఆదుకునేందుకు ఇటీవల తాను డిఎన్‌ఎఫ్ సంస్థను స్థాపించానని సేవాకార్యక్రమాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. గత సంవత్సరం తనవంతుగా 535 జనసేన సభ్యత్వాలు 500 రూపాయలు తానే స్వయంగా కట్టి యువతకు అందజేయడం జరిగిందని పేర్కొన్నారు.అలాగే వాటిలో నాలుగైదు కుటుంబాలు వివిధ రకాల ఇన్సూరెన్స్ సదుపాయం పొందడం వారి కళ్ళల్లో తాను చూచిన కన్నీళ్లు తన హృదయాన్ని తాకడంతో ఈసారి తమ పార్టీ పట్ల మరింత బాధ్యతగా మరిన్ని సభ్యత్వాలు చేయాలన్న సంకల్పంతో డిఎన్‌ఎఫ్ సంస్థ ద్వారా ముందుకు వెళుతున్నట్లు నాగేంద్ర పేర్కొన్నారు.

## ఎంపీటీసీ నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



**ప్రజాభూమి ప్రతినిధి-ఏటపాక**

మండలంలోని త్రిపురపెంటవీడు గ్రామంలో ఆరు లక్షల ఎంపీటీసీ నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి ప్రారంభించడం జరిగింది. కూటమీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి గ్రామం లో సిమెంట్ రోడ్లు వేసి గ్రామాలను అభివృద్ధి చేయడం జరుగుతుందని ప్రతి గ్రామం అభివృద్ధి దిశగా ప్రయాణిస్తుందని తెలుగు యువత ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు మరియు యూనిట్ ఇంచార్జ్ బాచినేని మల్లేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఏటపాక మండల అధ్యక్షుడు మారాసు గంగాధర్,టీపీవీడు సర్పంచ్ మోసం రాజులు, టిడిపి సీనియర్ నాయకులు కడియాల వెంకటేశ్వరరావు గ్రామ పార్టీ అధ్యక్షుడు దుద్దుకూరి సతీష్, గ్రామ సెక్రటరీ రాజు దొర, మాజీ మండల కార్యదర్శి పూరేటి వెంకటేశ్వరరావు, నాయకులు దుద్దుకూరి త్రివిక్రమ రావు, వార్డు మెంబర్ పలకా రమేష్ మరియు కాంట్రాక్టర్ సురేష్ పాల్గొన్నారు.

## కోలంక సొసైటీ నూతన భవన నిర్మాణానికి మహాజన సభ ఆమోదం.



**ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు**

కోలంక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన భవన నిర్మాణానికి మహాసభ ఆమోదం తెలిపింది.ఈమేరకు గురువారం కోలంక సొసైటీ వద్ద జరిగిన మహాజన సభకి సొసైటీ అధ్యక్షులు బొండా వెంకట నరసింహ నాయుడు అధ్యక్షతన జరిగింది.సభలో 2026-2027 వార్షిక బడ్జెట్ ఆమోదంతోపాటు,నూతన బిల్డింగ్ ఆమోదం,సభ్యుల పాత బాకీలు వసూలు చేయడం కోసంచర్చలు జరిపారు.అలాగే కొత్త అప్పులు ఇవ్వడానికి తీర్మానం చేసారు.ఈ కార్యక్రమంలో సొసైటీ పర్సన్ గుబ్బల కృష్ణ మూర్తి, సొసైటీ పర్సన్ మేడిశెట్టి వెంకటేశ్వర్లు, కాజులూరు మండల జనసేన అధ్యక్షులు బొండా వెంకన్న, కోటిపల్లి డి.సి దాట్ల విజయగోపాల్ రాజు, మాజీ సొసైటీ అధ్యక్షులు భూపతిరాజు,ఏజివిఎస్ ఎస్ రాజు, సొసైటీ సి.ఈ.ఓ. బొండా రామన్న,సొసైటీ స్టాఫ్, గ్రామ రైతులు ఈతా మోహన రావు , దూడల రామగంగా రావు, మేడిశెట్టి శంకర కృష్ణ, కోలంక, పెద్దలంక,నామవానిపాలెం,రైతులు, సభ్యులు, గ్రామ పెద్దలు,కూటమి నాయకులు పాల్గొంటున్నారు.

## రైతులకు శుభవార్త నేడు ఖాతాల్లోకి రూ.6 వేల జమ

**కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల నుంచి పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ నిధుల విడుదల.**

**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**



రైతులకు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు శుభవార్త అందించాయి. చిన్న, సన్నకారు రైతుల సంక్షే మాన్ని దృష్టిలో ఉంచుకుని పీఎం కిసాన్ పథకం, రాష్ట్ర ప్రభుత్వ అన్నదాత సుఖీభవ పథకాల కింద నిధులు రేపు రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి అని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం, పీఎం కిసాన్ పథకం 22వ విడత కింద రూ.2,000, అన్నదాత సుఖీభవ పథకం 3వ విడత కింద రూ.4,000 కలిపి మొత్తం రూ.6,000 చిన్న, సన్నకారు రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ అవుతాయని పేర్కొన్నారు. ఈ నిధులను నేడు (శుక్రవారం) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అసోం రాష్ట్రంలోని గుహవాటి నుం చి విడుదల చేయనున్నారని తెలిపారు. ఇప్పటికే పీఎం కిసాన్ పథకం ప్రారంభమై 7 సంవత్స రాలు పూర్తయ్యాయి. ఈ పథకం ద్వారా దేశవ్యాప్తంగా సుమారు 11 కోట్ల మంది రైతులు లబ్ధి పొందుతున్నారని ఆయన వెల్లడించారు. అయితే, ఈ పథకం ప్రయోజనాలు పొందాలంటే రైతులు తప్పనిసరిగా ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. ఇంకా చేయించుకోని రైతులు వెంటనే ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు. రైతుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేస్తున్నాయని, రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యంగా పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయని పాలూరి సత్యానందం తెలిపారు.

## 16న ఉచిత సంతాన సాఫల్యత వైద్య శిబిరం



**ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి**

తాళ్లపూడి శ్రీ సాయి స్ఫూర్తి ఆస్పత్రిలో సంతాన సాఫల్యత ఉచిత వైద్య శిబిరాన్ని ఈ నెల 16 న నిర్వహిస్తున్నట్లు సాయి స్ఫూర్తి యాజమాన్యం పేర్కొన్నారు. ఆడజన్మకు సార్థకత తల్లి కావడం. కానీ పెళ్లి అయిన తరువాత చాలా కాలం వరకు పిల్లలు పుట్టకపోవటం అనే ఇబ్బంది కి కారణాలు గుర్తించేందుకు రాజమండ్రిలో ఓయాసిస్ అనే ఆస్పత్రి యాజమాన్యం లక్షలు ఖర్చు అయ్యే వైద్య పరిక్షలను ఉచితంగా చేస్తామని వెల్లడించారు. తాళ్లపూడిలోని శ్రీ సాయి స్ఫూర్తి ఆస్పత్రి వేదికగా ఉచిత వైద్య పరీక్షల శిభిరాన్ని నిర్వహిస్తున్నామని సాయి స్ఫూర్తి సి.ఈ.ఓ గూడా విజయ రాజు వెల్లడించారు. ఒయాసి స్ ఆస్పత్రి సిబ్బంది సుధీర్, సాయి స్ఫూర్తి మేనేజింగ్ పార్టనర్ సుధీర్ లు ఈ కార్యక్రమంలొ పాల్గొన్నారు.

## పెద్దేవంలో ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవం



**ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి**

తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామంలో గ్రామ కమిటీ అధ్యక్షులు బట్టు సుబ్బారావు ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తోట రామకృష్ణ పాల్గొని దివంత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పార్టీ జెండా నీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్దేవం గ్రామ సర్పంచ్ తిగిరిపల్లి వెంకటరావు,బూత్ కన్వీనర్లు నల్లాకుల వేణు గోపాలకృష్ణ, కోడి రామకృష్ణ మండల ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ చముకూరి సత్యనారాయణ, యండపల్లి కృష్ణార్జునులు వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# లెప్రసి రోగులకు అండగా సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్

**లెప్రసీ ఆసుపత్రి భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు**



**ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం**

రామచంద్రపురంలో లెప్రసీ వ్యాధిగ్రస్తులు చేస్తున్న ఆందోళనకు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం అండగా నిలిచారు. లెప్రసీ రోగుల ఆసుపత్రి నిర్మాణం కోసం దానం చేసిన భూమిని కొందరు అన్యాక్రాంతం చేస్తున్నారంటూ లెప్రసీ వాళ్ళు చేస్తున్న శిబిరాన్ని సందర్శించి, వారి సమస్యలు అడిగి తెలుసుకుని అండగా ఉంటానని హామీ ఇచ్చారు. రామచంద్రపురంలో గల లెప్రసీ ఆసుపత్రి కి సంబంధించిన భూములను అన్యాక్రాంతం కాకుండా చూడాలని కోరుతూ కుష్టి వ్యాధిగ్రస్తుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో గత కొద్ది రోజులుగా స్థానిక లెప్రసీ ఆసుపత్రి ఎదుట శిబిరాన్ని ఏర్పాటు చేసి ధర్నా, ఆందోళన నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో వాసంశెట్టి సత్యం, కూటమి నాయకులతో కలిసి శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు తమ సమస్యను విన్నవిస్తూ టి ఎల్ ఎం సంస్థకు చెందిన లెప్రసి ఆసుపత్రిని పునః ప్రారంభించి, లెప్రసీ రోగులకు వైద్య సేవలు అందించాలని, ఆ భూముల్లో ఉన్న చెట్లను నరికి అక్రమంగా తరలించుకుపోయిన నిందితులపై చర్యలు తీసుకోవాలని, భూములను అన్యాక్రాంతం కాకుండా చూడాలని, ఈ ఆవరణలో ఉన్న చర్చి ని తెరిపించాలని వాసంశెట్టి సత్యం కు విన్నవించగా స్పందించిన వాసంశెట్టి సత్యం స్థానిక తహసిల్దార్ బండి మృత్యుంజయరావు, మున్సిపల్ కమిషనర్ కెవి రాజు, అటవీశాఖ అధికారులతో మాట్లాడారు. అక్రమంగా తరలించకపోయిన వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, 22 (ఎ)లో ట్రస్టు భూములు పరిరక్షించాలని కోరారు. అలాగే ఈ విషయాన్ని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ దృష్టికి తక్షణమే తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తాను అన్నారు.వారం రోజులు లోగా డిమాండ్ లన్ని పరిష్కరించేందుకు కృషి చేస్తానని వాసంశెట్టి సత్యం హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండవెల్లి శివ, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జాస్తి విజయలక్ష్మి, క్లస్టర్ ఇంచార్జ్ కంచుమర్తి బాబురావు, కూటమి పార్టీ నాయకులు, కుష్టి వ్యాధిగ్రస్తుల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో వినియోగదారుల అవసరాలకు సరిపడా పూర్తి స్థాయిలో ఎల్పీజీ నిల్వలు అందుబాటులో ఉన్నాయి

- సోషల్ మీడియాలో వస్తున్న పుకార్లు నమ్మి అపోహలు, ఆందోళనలకు గురికావద్దు
- జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్




**ప్రజాభూమి ప్రతినిధి-కాకినాడ**

మధ్యప్రాచ్య దేశాలలో నెలకొన్న యుద్ధ పరిస్థితుల నేపధ్యంలో జిల్లాలో వినియోగదారుకు వంటగ్యాస్ సరఫరా పరంగా ఎటువంటి ఇబ్బందులు కలుకుండా అన్ని చర్యలు పటిష్టంగా చేపట్టామని జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ తెలియజేసారు.గురువారం కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, జిల్లా పౌర సరఫరాల అధికారి ఆర్.ఎస్.ఆర్.రాజుతో కలిసి మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించి జిల్లాలో వంటగ్యాస్ నిల్వల పరిస్థితి సరఫరా, వినియోగదారులకు ఇబ్బందులు తలెత్తకుండా చేపట్టిన చర్యలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇరాన్ మరియు ఇజ్రాయిల్ దేశాల మధ్య నెలకొన్న యుద్ధ పరిస్థితుల మూలంగా గ్యాస్ నిల్వలు తగ్గి, ధరలు పెరగుతాయని సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలను నమ్మి వినియోగదారులు ఎవరు ఆందోళన చెందవద్దని కోరారు. జిల్లాలో వినియోగదారులు అవసరాలకు తగిన ఎల్పీజీ నిల్వలు వివిద ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల చెందిన 45 ఎల్పీజీ డీలర్ల వద్ద ఉన్నాయని, ప్రభుత్వం నిర్ధేశించిన బుకింగ్ సైకిల్ ప్రకారం పంపిణీలో గృహావసర వినియోగదాలకే ప్రాధ్యత నిస్తున్నామని తెలిపారు. జిల్లాలో డొమెస్టిక్ ఎల్పీజీ వినియోగదారులకు పంపిణీ చేసేందుకు రోజుకు సగటున 11,000 సిలిండర్లు అవసరమై ఉండగా, డీలర్ల వద్ద 14,756 సిలిండర్లు అందుబాటులో ఉన్నాయని, వినియోగదారులకు ఫస్ట్ ఇన్ - ఫస్ట్ అవుట్ విధానంలో వాటిని పంపిణీ చేయడం జరుగుతోందని తెలిపారు. రోజు వారీ నిల్వలు, బుకింగ్, పంపిణీ వివరాలను పారదర్శంగా ఏజెన్సీలలో ప్రదర్శించాలని డీలర్లను ఆదేశించామని, అలాగే ఆర్డిఓలు, తహశిల్దారులు 21 మండలాల్లో గ్యాస్ ఏజెన్సీలను నిత్యం తనిఖీ చేసి గ్యాస్ నిల్వపై ప్రజలకు అవగాహన కల్పించి సోషల్ మీడియా అసత్య ప్రచారల వల్ల ప్రజలలో కలుగుతున్న అపోహలను తొలగిస్తున్నారని జెసి తెలిపారు. సిలిండర్ల పంపిణీకి సంబంధించి వినియోగదారులు ఎవరికైనా, ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా డిఎస్ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబరు 8886903611 కు తెలియజేస్తే వెంటనే చర్యలు చేపట్టి పరిష్కరిస్తున్నామన్నారు. విశాఖపట్నంలో ఉన్న బోటిలింగ్ యూనిట్లలో సిలిండర్లు నింపే ప్రక్రియ పూర్తి సామర్థ్యంతో జరుగుతోందని, జిల్లాకు సిలిండర్లు ఎటువంటి అంతరాయం లేకుండా సరఫరా అవుతున్నాయని తెలియజేశారు. ఎల్పీజీ సిలిండర్ల సరఫరా, నిల్వలు, పంపణీ అంశాలను తాను స్వయంగా రోజూ ఆయిల్ కంపెనీలు, ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లతో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నాని జెసీ తెలియజేశారు. గృహ వినియోగదారులతో బాటు సంక్షేమ హాస్టళ్లు, ఆసుపత్రులకు కూడా ప్రాధాన్యతగా గ్యాస్ సరఫరా చేస్తున్నామన్నారు. జిల్లాలో వంటగ్యాస్ సరఫరా సజావుగా జరుగుతోందన్నారు. ఎల్పీజీ నిల్వలు, పంపిణీ గురించి ప్రభుత్వ అధికారిక మార్గాల ద్వారా విడుదల చేస్తున్న సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని, పుకార్లను నమ్మి అనవసరమైన అపోహలు, ఆందోళనలతో పానిక్ బయింగ్ చేయవద్దని, అవసరం ఉన్నపుడే సిలిండర్లు కొనుగోలు చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు.

## రేఖపల్లిలో ఘనంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం



**ప్రజాభూమి, ప్రతినిధి-వి.ఆర్.పురం**

మండలకేంద్రంలోని రేఖపల్లి జంక్షన్ వద్ద మండల వైఎస్సార్సీపీ నాయకుల ఆధ్వర్యంలో గురువారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్గీయ వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వైఎస్సార్సీపీ జండాను మండల అధ్యక్షుడు మాదిరెడ్డి సత్తిబాబు ఎగురవేశారు. అనంతరం కూనవరం మండలంలోని కోతులగుట్ట ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న నూతిగూడెం గ్రామానికి చెందిన అంగన్వాడి పిల్లలను పరామర్శించి, వైద్యశాలలోని రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. చికిత్స పొందుతున్న చిన్నారుల తల్లిదండ్రులతో వారి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. వైఎస్ఆర్సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు మాదిరెడ్డి సత్తిబాబు మాట్లాడుతూ నేడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి 16వ సంవత్సరంలో అడుగు పెట్టిందనీ, అధికారం ఉన్నా లేకపోయినా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజల పక్షాన నిలబడుతుందనీ, వైఎస్ జగన్ ఐదేళ్ల పాలనలో పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించారని, గతంలో అమలైన అమ్మఒడి, చేయూత, ఆసరా వంటి సంక్షేమ పథకాలు, ఫీజు రీయింబర్స్మెంట్ వంటి కార్యక్రమాలు నేడు సజావుగా సాగడం లేదనీ, రాబోయే కాలంలో మళ్ళీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు.

# ప్రజాభూమి

## అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

శుక్రవారం 13 మార్చి 2025


## ఇది రాయలసీమపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉన్నప్రేమ

### -సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం



ప్రపంచం మొత్తం రాయలసీమ వైపు చూసే విధంగా గ్లోబల్ హార్టికల్చర్ హబ్ గా మార్చబోతున్నారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఆయన గురువారం సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. 26వ విడుతలో భాగంగా మొత్తం 35 మందికి 30 లక్షల 92వేల రూపాయలు విలువచేసే చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు సీఎంతో పాటు ఎమ్మెల్యేకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఇప్పటివరకు అర్బన్ నియోజకవర్గంలోనే ఐదున్నర కోట్ల రూపాయలు సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందించామన్నారు. ఇందులో సగానికి పైగా మైనార్టీలకు సాయం అందిందన్నారు. రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ కూడా పేదల ఆరోగ్యం విషయంలో ముఖ్యమంత్రి ఎంత ఖర్చైనా చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే కాకుండా అనంతపురం జిల్లాకు అత్యంత కీలకమైన హంద్రీనీవా కాలువను రికార్డ్ సమయంలో వెడల్పు చేసి శ్రీశైలం నుంచి ఈసారి 50 టీఎంసీల నీటిని తీసుకున్నామన్నారు. ముఖ్యంగా రాయలసీమను ప్రపంచంలోనే ఒక ప్రత్యేక గుర్తింపు వచ్చే విధంగా లక్ష కోట్లతో గ్లోబల్ హార్టీకల్చర్ హబ్ గా మార్చబోతున్నారని.. ఇది రాయలసీమపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉన్న ప్రేమకు నిదర్శనమన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని లక్షలాదిమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. అర్బన్ నియోజకవర్గంలో ఇప్పటికే 130కోట్లతో అభివృద్ధి పనులు చేశామని.. ఇటీవల అసెంబ్లీలో మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి మరింత నిధులకు ఆమోదం లభించిందని త్వరలోనే ఈ పనులు కూడా చేపడుతామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పోతుల లక్ష్మీనరసింహులు, క్లస్టర్ ఇంచార్జులు కాయగూరల శ్రీధర్, గోపాల్ గౌడ్, టిడిపి జిల్లా కార్యదర్శి కంతాదేవి టిడిపి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అహుడ గ్రీవెన్స్ త్వరితగతిన పరిష్కరించాలి అహుడ సెక్రటరీ: జి.రామకృష్ణారెడ్డి

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం




అనంతపురము – హిందూపురము అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (అహుడా) పరిధిలో వస్తున్న గ్రీవెన్స్ త్వరితగతిన పరిష్కరించాలని అహుడ సెక్రటరీ జి.రామకృష్ణారెడ్డి ఆదేశించారు. గురువారం నగరంలో ని అహుడ కార్యాలయంలో గ్రీవెన్స్ డే నిర్వహించి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా నారాయణపురం పంచాయతీలో ఎలైట్ అపార్ట్మెంట్ లో పార్కింగ్ స్థలాన్ని షాపింగ్ కాంప్లెక్స్ గా మారుస్తున్నారని, దానిపై తగిన చర్యలు తీసుకోవాలని అర్జీదారులు అర్జీ అందించారు. మార్ట్ గేజ్ పరిశీలన చేయాలని అర్జీ అందించారు. ఉప్పరపల్లిలో అనధికార లేఅవుట్ లో భవనం కడుతున్నారని, కక్కలపల్లి ఎల్ఆర్ఎస్ ఓపెన్ సైట్ ని వెరిఫై చేయాలని, ఎల్ఆర్ఎస్ అప్రూవల్ కావాలని అర్జీలు సమర్పించగా, అర్జీలను వేగంగా పరిష్కరించాలని అహుడ సెక్రటరీ ఆదేశించారు. పరిగి చుట్టుపక్కల పరిధిలో అనధికార లే అవుట్లపై ప్రత్యేక డ్రైవ్ లు వేసి తనిఖీలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అహుడ పిఓ ఇషాక్, ఇంజినీర్ దుష్యంత్, ఈఓ అరుణ కుమారి, ఏఓ రవిచంద్రన్, పబ్లిక్ హెల్త్ ఆఫీసర్, జెపీఓ హరీష్ చౌదరి, డీఈ రేవంత్, సర్వేయర్ శరత్, తదితరులు పాల్గొన్నారు.

## మానవతా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు అట్ట, పెన్నులు పంపిణీ



ప్రజాభూమి, ఎన్ పి కుంట

మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జడ్పీ హైస్కూల్, కేజీబీవీ, నాగార్జున హై స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షలు నిమిత్తం అట్ట, పెన్నులు, స్కేల్ పరీక్షలకు అవసరమయ్యే వస్తువులు పంపిణీ చేసినట్లు మానవత స్వచ్ఛంద సంస్థ మండల చైర్మన్ మహేశ్వర్ రెడ్డి అధ్యక్షులు దండే రవి అడ్వైజర్ మెంబర్ విశ్రాంత విజయ బ్యాంక్ ఆఫీసర్ గంగిరెడ్డి తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి భవిష్యత్తుకు పునాది లాంటిది కాబట్టి చక్కగా రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి విజయానికి పునాది వేసుకుంటూ భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు సాధించి చదువుతున్న పాఠశాలకు, ఊరికి, తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని తెలిపారు ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి, శివయ్య, శంకర్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, శోభ, పావని, పార్వతి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ఘనంగా నిర్వహించిన వైఎస్ఆర్సిపి 16 ఆవిర్భావ దినోత్సవం



ప్రజాభూమి, పుట్లూరు.

పుట్లూరుమండలంలోని వివిధ గ్రామాలలో వైఎస్ఆర్సిపి 16 ఆవిర్భావ దినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజకీయాల్లో ఒక్కడిగా మొదలైన అతని ప్రస్థానమే ఓ సంచలనం..అతన్ని ఎదుర్కోవడానికి.. వ్యవస్థలన్నీ ఒక్కటై కూడబలుక్కొని.. తనని నిరాయుధుడ్ని చేసి.. రెక్కలు విరిచి నిర్దాక్షిణ్యంగా నేలపైకి కూలదోసినా.. ఒక్కడే మొండిధైర్యంతో శక్తిని కూడగట్టుకొని.. కిందపడిన ప్రతిసారి.. రెక్కల్లో కొత్త సత్తువ నింపుకొని.. నిప్పులు చీల్చుకుంటూ నింగికెగరగల అతని పోరాటం అనన్య సామాన్యం.. అతని విజయం ఈ చరిత్రకో రిఫరెన్స్ అని అన్నారు.



అప్పటి వరకు అప్రతిహసంగా దేశాన్ని ఏలుతున్న అత్యంత శక్తివంతమైన వ్యవస్థతో విభేధించి.. మొండి ధైర్యంతో ఒంటరిగా బయటకొచ్చి ఆంధ్ర నాట ఒక సరికొత్త రాజకీయ పార్టీని పెట్టడమే అతి పెద్ద సాహసం అయితే.. అంతకుమించి ఓ పార్టీ అధ్యక్షుడిగా.. ఈ 16 ఏళ్ళ ప్రయాణంలో ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా.. అధికారంలో ఉన్నా లేకపోయినా.. ఆ జనంలోనే ఉంటూ.. తన జెండాను, అజెండాను జనంలోకి తీసుకెళ్ళిన తీరు.. అతన్ని నమ్మి తన వెంట నడిచిన కార్యకర్తల కమిట్మెంట్ తో పాటు మరో ముప్పై ఏళ్లకు సరిపడా సాలిడ్ ఓట్ బ్యాంక్ తో తనని ఈ జనం ఓ తిరుగులేని రాజకీయ శక్తిగా నిలబెట్టిన విధానం చూశాక.. ఈ మొత్తం ప్రహసనంలో అతను చూపిన తెగువకు.. అతని కాన్ఫిడెన్స్ లెవెల్స్‌కు ఎవరైనా ఫిదా అవ్వాల్సిందే!

రాజకీయాల్లో ఈ గెలుపోటములు తాత్కాలికం..

అతను ఎత్తుకున్న అజెండా శాశ్వతం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా బలోపేతమే అందరి లక్ష్యం

### -హిందూపురంలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్ని విధాల బలోపేతం చేయడమే పార్టీ నాయకులు, కార్యకర్తల ముందు ఉన్న లక్ష్యమని ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త దీపికా వేణు రెడ్డి పేర్కొన్నారు. గురువారం వైకాపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు హిందూపురం పట్టణంలో ఘనంగా జరిగాయి. పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో వైకాపా 15 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకొని 16 సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా పార్టీ కార్యాలయంలో దీపిక తో పాటు వైకాపా మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చౌళూరు మధుమతి రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. అనంతరం పట్టణంలోని పరిగి బస్టాండ్ లో ఉన్న డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు



వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి, వైయస్సార్ అమర్ హై అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా ప్రజాప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ,వార్డు అనుబంధ విభాగాల నాయకులు, మండల, పట్టణ కన్వీనర్లు, వార్డు, గ్రామ అధ్యక్షులుఅనుబంధ విభాగాల నాయకులు, వైయస్సార్సీపి సీనియర్ నాయకులు కార్యకర్తలు , పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైసీపీ 16వ ఆవిర్భావ దినోత్సవం





ప్రజాభూమి ,ఎన్ పి కుంట

అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజాసంక్షేమమే పరమావధిగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అడుగులు వేస్తుందని వైసీపీ నాయకులు తెలిపారు గురువారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ ఆవరణంలో ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు అభిమానులకు మిఠాయిలు పంచిపెట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ఆర్ మరణం తర్వాత ఏర్పడిన ప్రత్యేక పరిస్థితుల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిందని తెలిపారు. వైఎస్ఆర్ ఆశయాలు కొనసాగించాలన్న ఆకాంక్షతో పేద, బడుగు, బలహీన వర్గాలకు మేలు చేయాలన్న సంకల్పంతో వైసీపీ అడుగులు వేసిందని తెలిపారు. ప్రతిపక్ష నేతగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై వైఎస్ జగన్ అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు. 3648 కిలోమీటర్ల సుదీర్ఘ పాదయాత్ర చేసి జనంతో మమేకమై వారి కష్టాలు తెలుసుకున్న వైఎస్ జగన్మోహన్‌రెడ్డి.. అధికారంలోకి రాగానే ఐదేళ్లలో ప్రజారంజక పాలన అందించారని తెలిపారు. కోవిడ్ వంటి పరిస్థితులు ఉన్నా ఎక్కడా సంక్షేమ పథకాలు ఆపలేదన్నారు. గత ఎన్నికల్లో ఓడిపోయినా వైసీపీకి 45 శాతం ఓట్లు వచ్చాయని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అధికారంలోకి రాగానే అమలు చేసిన ఘనత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీది, వైఎస్ జగన్మోహన్‌రెడ్డిదని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కొత్త రంగారెడ్డి ఎంపీటీసీలు కేశవరెడ్డి, తిమ్మారెడ్డి, నాయకులు తిరుమల నాయుడు, మాజీ హై స్కూల్ కమిటీ చైర్మన్ భాస్కర్, సంతోష్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి ,బావాజీ, కృష్ణ, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## మాదకద్రవ్యాలతో జీవితాలు నాశనం అవుతాయి



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

యువత మాదక ద్రవ్యాలకు బానిసలు అయితే జీవితాలు సర్వనాశనం అవుతాయని అనంతపురం జిల్లా ఈగల్ సెల్ ఇంచార్జ్, సబ్ ఇన్స్పెక్టర్ హనుమంతు అన్నారు. గురువారం గుంతకల్లు పట్టణంలోని స్థానిక శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ కే.వెంకటేశ్వర్లు అధ్యక్షతన యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ హనుమంతు మాట్లాడుతూ జీవితాలను నాశనం చేసే మాదక ద్రవ్యాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని, వాటికీ బానిసకావద్దని కోరారు. డ్రగ్స్ తదితర మత్తుపదార్థాలు అక్రమ రవాణా చేసే వ్యక్తులు చట్ట ప్రకారం కఠిన చర్యలకు గురవుతారని అన్నారు. డ్రగ్స్, గంజాయి సంబంధిత సమాచారం లేదా ఫిర్యాదుల కోసం లేదా ఎవరైనా యువత డ్రగ్స్ కు అలవాటు పడినట్లు తెలిస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1 9 7 2 కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి బాధ్యతాయుతమైన పౌరులుగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. డ్రగ్స్, గంజాయి వాడకం వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక, చట్టపరమైన పరిణామాలను ఆయన వివరించారు.



. ప్రిన్సిపల్ డాక్టర్ కె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మత్తు పదార్థాలు వల్ల కలిగే నష్టాల గురించి యువత తెలుసుకొని మంచి మార్గంలో నడవాలని ఆయన సూచించారు. డ్రగ్స్ ను నివారించడంలో ప్రతి ఒక్కరు కృషి అవసరం అన్నారు. మత్తు పదార్థాల వల్ల విద్యార్థులు భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.సురేష్ బాబు, కళాశాల ఈగల్ సేల్ కోఆర్డినేటర్ డాక్టర్ వరప్రసాద్, అధ్యాపకులు టి. వెంకటరమణ, బసెట్టి క్రిష్టయ్య, చంద్రశేఖర్, కళాశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓరియంటల్ పాఠశాలకు సౌండ్ సిస్టం వితరణ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు మున్సిపల్ ఓరియంటల్ ఉన్నత పాఠశాలకు ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు బి.వెంకటరమణ గురువారం సౌండ్ సిస్టం వితరణగా అందజేశారు. రూ. 20 వేలు విలువ చేసే సౌండ్ సిస్టంను పాఠశాల ప్రయోజనార్థం వితరణ గావించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన సరస్వతీ పూజా కార్యక్రమానికి ఆయన హాజరై విద్యార్థులకు పరీక్షల మెళకువలను చెప్పి ఆశీర్వదించారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందించడానికి తాను సిద్ధంగా ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.పెన్నోబుళం తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రిలో పేదలకు కృత్రిమ పళ్ల సేవలు పునరుద్ధరించాలి

### -కమిషనర్ కు వినతి పత్రం అందజేత

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం ప్రభుత్వాసుపత్రిలో పేదలకు అందించాల్సిన కృత్రిమ పళ్ల సేవలు రెండేళ్లుగా నిలిచిపోవడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంటనే చర్యలు తీసుకోవాలని రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ (ఆర్ఎస్పీ) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం విజయవాడ తాడేపల్లిలోని సెకండరీ హెల్త్ సర్వీసెస్ కమిషనర్ కార్యాలయంలో వినతిని అందించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్పీ జిల్లా కార్యదర్శి ఏ. శ్రీనివాసులు మాట్లాడుతూ, హిందూపురం ప్రభుత్వాసుపత్రిలో గత రెండు సంవత్సరాలుగా డెంటల్ ల్యాబ్ కు సంబంధించి సమస్యలు వెంటాడుతున్నాయన్నారు. అనేక సార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటి వరకు పరిష్కారం కాలేదని తెలిపారు. 2023 మే నెల నుంచి ఇప్పటి వరకు ఒక్క పేద రోగికైనా కృత్రిమ పళ్ళు తయారు చేసి అమర్చలేదని ఆరోపించారు. ఆసుపత్రిలో ఇద్దరు డాక్టర్లు, ఒక టెక్నీషియన్, ఒక అటెండర్ పనిచేస్తూ నెలకు సుమారు రూ. 2.5 లక్షల వరకు వేతనాలు తీసుకుంటున్నప్పటికీ పేదలకు అవసరమైన ఈ వైద్యసేవ అందడం లేదని విమర్శించారు. డెంటల్ ల్యాబ్ లో అవసరమైన యంత్రాలు, మెటీరియల్ ఉన్నప్పటికీ పనులు జరగకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ సమస్యను జిల్లా కలెక్టర్ నుంచి డీసీహెచ్ఎస్, ఆసుపత్రి సూపరింటెండెంట్, కమిషనర్ వరకు పలుమార్లు తెలియజేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) ద్వారా సమాచారం కోరగా ఇప్పటివరకు ఒక్కరికి కూడా కృత్రిమ పళ్ళు అమర్చలేదని రాతపూర్వకంగా సమాధానం వచ్చిందని తెలిపారు. డెంటల్ విభాగంపై ఆసుపత్రి సూపరింటెండెంట్ కు సరైన శ్రద్ధ లేకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆర్ఎస్పీ నాయకులు ఆరోపించారు. ఇప్పటికైనా కమిషనర్ స్పందించి ప్రస్తుతం ఉన్న టెక్నీషియన్ ను మార్చి పేదలకు ఉచితంగా కృత్రిమ పళ్ళ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జే. జానకిరాములు, కే. సుబ్బరాయుడు, నరేంద్ర, అనంద్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ భవన్, స్మశాన వాటిక అభివృద్ధి

### -ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు రూ.50 లక్షలు కేటాయింపు

### -మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్




హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ తెలిపారు. ఇందులో భాగంగా గురువారం ఆయా ప్రాంతాలను ఆయన పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎస్సీ సబ్ ప్లాన్ క్రింద ఇటీవల విడుదలైన నిధుల నుండిరూ. 50 లక్షల వరకు పట్టణంలోని అంబేద్కర్ భవన్ ను అన్ని విధాలా అభివృద్ధి చేయడంతో పాటు బాపూజీ నగర్ స్మశాన వాటికను అభివృద్ధి చేస్తామన్నారు. ఇప్పటికే పట్టణంలో రూ. 92.50 కోట్లతో అభివృద్ధి పనులతో పాటు 16వ ఆర్థిక సంఘం నిధులు ఒకవైపు అలాగే ఎస్సీ సబ్ ప్లాన్ నుంచి నిధులతో అన్ని వైపులా రహదారులు, మురికి కాలువల నిర్మాణాల జరుగుతున్నాయని చెప్పారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సహకారంతోనే ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు సాధ్యమవుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు వెంకటేష్, కౌన్సిలర్ సతీష్ కుమార్, వార్డు ఇన్చార్జ్ సుమోశీన, జనసేన నాయకులు చక్రవర్తి, ఏఈ శంకర్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా మున్సిపల్ ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం

### --ఐదేళ్ల సేవలకు నాయకత్వం అభినందనలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం మున్సిపాలిటీలో ఐదేళ్ల పాటు కౌన్సిలర్లుగా పనిచేసి ప్రజలకు సేవలందించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లను గురువారం నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త దీపికా వేణురెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో దీపికా వేణురెడ్డి మాట్లాడుతూ, 2024 సార్వత్రిక ఎన్నికల అనంతరం కుట్రలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పన్నిన కుట్రలకు ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా ప్రలోభాలకు లోనుకాకుండా పార్టీకి నిబద్ధతతో పనిచేసి, ప్రజలకు అండగా నిలిచి కౌన్సిలర్ల సేవలను అందించారన్నారు. ఐదేళ్లపాటు ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేసిన కౌన్సిలర్ల సేవలు ప్రశంసనీయమని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసిన వారందరికీ అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు సేవ చేయడంలో ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మధుమతి రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు, 14వ వార్డు కౌన్సిలర్ బలరామిరెడ్డి, 26వ వార్డు కౌన్సిలర్ జబీవుల్లా, కౌన్సిలర్లు లక్ష్మీ మహేష్ గౌడ్, గుడ్డం దాదు, మారుతి రెడ్డి, నాగేంద్ర బాబు, మల్లికార్జున, రోషన్ అలీ, అసిఫ్, జయప్ప, రాధమ్మ నరసరెడ్డితో పాటు రాష్ట్ర పార్టీ సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, రాష్ట్ర యువజన విభాగం సంయుక్త కార్యదర్శి చంద్ర, రాష్ట్ర మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి కట్ల భాష, అనుబంధ విభాగాల నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాభూమి
వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7
శుక్రవారం 13 మార్చి 2025

# అచ్చవెల్లి పాఠశాలలో ఘనంగా ముందస్తు ఉగాది , పాఠశాల వార్షికోత్సవసంబరాలు

## -విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ చేసిన అంగడి నాగేంద్ర





ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల మండలం పరిధిలోని అచ్చవెల్లి గ్రామంలో గురువారం జడ్.పి.హెచ్.ఎస్ ,ఎంపీపీ ఎస్ పాఠశాలలోని విద్యార్థులు , ఉపాధ్యాయులు అందరూ కలిసి పాఠశాల వార్షికోత్సవ వేడుకలు, ముందస్తు ఉగాది సంబరాలను ( నూతన తెలుగు సంవత్సరాది శ్రీ పరాభవ నామ సంవత్సరం ) ఉపాధ్యాయుడు అంగడి నాగేంద్ర సౌజన్యంతో ఎన్ వెంకట నాయుడు,సి.రాజశేఖర్ రెడ్డి,కే.మధుసూ దన్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల ప్రాంగణమును ఆకర్షణీయం గా విద్యార్థులు వేసిన అందమైన రంగవల్లులు మామిడి తోరణాలు టెంకాయ పట్టలు , అరటి పిలకలతో అందంగా అలంకరించారు. తర్వాత పదవ తరగతి విద్యార్థులచేత గణపతి కలశ సరస్వతి లక్ష్మీ పూజ కార్యక్రమం నిర్వహించా రు. ప్రధానో పాధ్యాయులు వెంకట నాయుడు ఉగాది వేడుకలను టెంకాయలు కొట్టి ప్రారంభించా రు. ఉగాది ప్రాసస్త్యాన్ని వివరిస్తూ ప్రతి సంవత్సరం చైత్రమాసం శుక్లపక్షం పాడ్యమి తిథి నాడు నూతన తెలుగు సంవత్సరం ప్రారంభమవుతుందని ఆరోజునే ఉగాది పర్వదినం జరుపుకుంటారని తెలిపారు . రాజశేఖర్ రెడ్డి, కె. మధుసూదన్ రెడ్డి లుమాట్లాడుతూ ఉగాది అంటే ఆనందం ఆశ కొత్త ప్రారంభాల పండుగ అని ఈ ఏడాది మార్చి 19వ తేదీన ఉగాది పండుగ జరుపుకో నున్నారని తెలియజేశారు. ఉగాది పచ్చడి ప్రాముఖ్యత వివ రిస్తూ ఉగాది పచ్చడిలోని ఆరు రుచులు (తీపు, పులుపు, వగరు, చేదు, ఉప్పు, కారం) జీవితం లోని సుఖదుఖాలను, మంచిచెడులను సమానం గాస్వీకరించాలని,ప్రసాదిస్తాయని. షడ్రుచుల సమ్మేళనం అయిన ఉగాది పచ్చడి విశిష్టతను తెలియచేసారు. అనంతరం ఉగాది పచ్చడి ని తయారు చేసి విద్యార్థులందరికి అందజేశారు. ఉపాధ్యాయులు అంగడి నాగేంద్ర పదవతరగతి విద్యార్థుల కు జామెంట్రీ బాక్సులు, పెన్స్ , గ్లిట్టర్ పెన్స్ వంటి పరీక్ష సామాగ్రి ని అందచేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు అంద రు కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు సరోజ వాణి, విజయల క్ష్మి, సూరుడు నాయక్,వళ్ళిసాహెబ్, నాగరాజు నాయక్, శ్రీనివాసులు, బాలయ్య, జార్జ్ విశ్రాంత ఉపాధ్యాయులు పద్మనాభరెడ్డి, కలానంద తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉప్పు సత్యాగ్రహ దినోత్సవం



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉప్పు సత్యాగ్రహ దినోత్సవాన్ని చరిత్ర శాఖ, తెలుగు శాఖల ఆధ్వర్యం లో నిర్వహించారు. కార్యక్రమానికి తెలుగు శాఖ అధ్యాపకురాలు డాక్టర్ ఎల్. నాగలక్ష్మి దేవి అధ్యక్షత వహించారు. చరిత్ర శాఖాధిపతి డాక్టర్ బాలకొండ గంగాధర్, కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. నాగేంద్ర, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే. సతీష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా.బాలకొండ గంగాధర్ మాట్లాడుతూ ఉప్పు సత్యాగ్రహం భారత స్వాతంత్ర్య ఉద్యమంలో అహింసా మార్గానికి ప్రతీకగా నిలిచిన చారిత్రక ఉద్యమమని తెలిపారు. ఇది భారతీయుల్లో జాతీయతా భావం, ఐక్యత పెంపొందించడంతో పాటు తరువాత జరిగిన క్విట్ ఇండియా ఉద్యమానికి కూడా ప్రేరణగా నిలిచిందన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ ఎస్. నాగేంద్ర మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని యువతలో పెంపొందించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధిపతి డా.మాధవరావు, రెడ్ రిబ్బన్ క్లబ్ కన్వీనర్ డా.సుధాకర్, అధ్యాపకులు ప్రసాద్, తేజేంద్ర, కిరణ్మయి, షేక్ షఫీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# 14- 15 సంవత్సరాల మధ్య ఉన్న బాలికలకు హెచ్.పి.వి వ్యాక్సిన్ ను తప్పక వేయించాలి



ప్రజాభూమి,పులివెందుల

14- 15 సంవత్సరాల మధ్య ఉన్న బాలికలకు హెచ్.పి.వి వ్యాక్సిన్ ను తప్పక వేయించాలి అని డిప్యూటీ డి ఎం హెచ్ వో ఖాజా మొహిద్దిన్ తల్లిదండ్రులకు సూచించారు. గురువారం స్థానిక భాకరా పురం లో ఉన్న అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు శాంతి కుమార్, సూపర్వైజర్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో బాలికలకు హెచ్.పి.వి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ ఖాజా మొద్దీన్ హాజరై వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఎన్ఎమ్,ఆశా వర్కర్లు వ్యాక్సిన్ వేసిన 101 మంది బాలికలకు సర్టిఫికెట్ను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిరోధం కోసం ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న హెచ్.పి.వి వ్యాక్సిన్ ను 14-15 సంవత్సరాల మధ్య వయసు కలిగిన బాలికలు అందరికీ తప్పనిసరిగా వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. హెచ్.పి.వి వ్యాక్సిన్ ఎంతో ఉపయోగకరమైనదని, వ్యాక్సిన్ వేయించడం వలన 95 శాతం వరకు గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ ను నివారించవచ్చున్నారు.


# న్యాయవాది సతీష్ పై దాడి



ప్రజాభూమి,పులివెందుల


పులివెందుల పట్టణం లోని న్యాయవాది మిట్ట సతీష్ కుమార్ పై దాడి జరిగిం ది. వివరాల్లోకి వెళితే గురువారం సతీష్ తన ఆఫీస్ కి రామిరెడ్డి శివానందరెడ్డి అనే వ్యక్తి నోటరీ పని నిమిత్తం తన ఆఫీసుకు వచ్చి పని చేపించుకున్నాడు. పని చేసినందుకు కాను న్యాయవాది సతీష్ కుమార్, శివానందరెడ్డి ని రుసము(ఫీజు) అడిగాడు. అడిగినందుకు నన్నే డబ్బులు అడుగుతావా అని న్యాయవాది సతీష్ పై దాడి చేసి గాయపరిచాడు. ఈ విషయం తెలుసుకున్న న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు తులసీరామ్, న్యాయవాదులతో కలిసి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. అనంతరం సతీష్ ను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తీసుకువెళ్లారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సతీష్ ను పలువురు పరామర్శించారు.

# మహిళా ఆరోగ్యానికి 'కూటమి' ప్రభుత్వం భరోసా



ప్రజాభూమి, సిద్ధవటం:- మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో జనసేన పార్టీ, రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారి క్రిష్ణ గురువారం ఉచిత హెచ్పీవీ వ్యాక్సినేషన్ కేంద్రాన్ని ప్రారంభిం చారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక చొరవతో 14 ఏళ్ల బాలికలకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు ఈ టీకాను ఉచితంగా అందిస్తున్నట్లు ఆయన తెలిపారు, ప్రైవేటులో ?6,000 విలువ చేసే ఈ అవకాశాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి.కొత్తపల్లి ప్రైమరీ హెల్త్ సెంటర్ విద్యాధికారి డాక్టర్ రంగ లక్ష్మి, డాక్టర్ ప్రకాష్, జోష్ణ, వరప్రసాద్, మురళి, జనసేన యువ నాయకుడు దేరంగుల శ్రీకాంత్, సర్పంచ్ ప్రతినిధి ఓబులయ్య, , లక్ష్మి నరసమ్మ, హెల్త్ అసిస్టెంట్ వెంకటసుబ్బయ్య, మహబూబ్ బాషా, చిన్న వెంకటయ్య, విజయ్, గంగయ్య, గౌష్ భాష మరియు ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# ఎరువు ట్రాక్టర్ బోల్తా తృటిలో తప్పిన ప్రమాదం



ప్రజాభూమి,పులివెందుల టౌన్

పులివెందుల పట్టణంలోనిరాజారెడ్డి కాలనీ రింగ్ రోడ్డు సమీపంలో గురువారం పేడఎరువు ట్రాక్టర్ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ కు స్వల్ప గాయాలు కావడంతో స్థానికులు అతని నీ ఆస్పత్రికి తరలించారు. వివరాలకు వెళ్తే ప్రొద్దుటూరు నుండి లింగాల మండలం చిన్న కుడాల గ్రామానికి పేడ ఎరువు తీసుకెళ్తూ అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా పడినట్లు స్థానికులు తెలిపారు . ట్రాక్టర్ బోల్తా పడిన సమయానికి అక్కడ ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ విషయం తెలుసుకు న్న పోలీసులు అక్కడికి వెళ్లి వివరాలు సేకరిస్తున్నారు.

# పులివెందుల సమస్యల పరిష్కారం కోసం మంత్రి నారాయణ ను కలిసిన బీటెక్ రవి



ప్రజాభూమి,పులివెందుల


పులివెందుల నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పులివెందుల టీడీపీ ఇన్ఛార్జ్ బీటెక్ రవి గురువారంరాష్ట్ర పురపా లక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ ను మర్యాదపూర్వకంగా కలసి వినతి పత్రాన్ని అందజే శారు. ఈ సందర్భంగా పులివెందుల నియో జకవర్గ, మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు ఎదు ర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకె ళ్లారు. బీటెక్ రవి వినతి పై మంత్రి నారాయణ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ పులివెందుల నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తగిన ప్రాధాన్యత ఇస్తుందనితెలిపారు. పులివెందుల సమస్యలపైసంబంధిత అధికారులతో సమీక్షించి అవసరమైన నిధులను మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

# ఘనంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## జెండాను ఎగరవేసిన వైయస్ మనోహర్ రెడ్డి, వైయస్ మధు లు

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను వైకాపా ఆధ్వర్యంలో వైభవంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, తొండూరు మండల వైకాపా ఇన్చార్జ్ వైయస్ మదన మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్ర సాద్, మాజీ చైర్మన్ చిన్నప్ప, వైకాపాపట్టణ అధ్యక్షులు హోల్ గంగాధర్ రెడ్డి,పట్టణ ఉపాధ్యక్షులు పార్నపల్లి కిషోర్ స్టేట్ జాయింట్ సెక్రటరీ చంద్రమౌళిలు హాజరై వైకాపా నాయకులతో కలిపి దివంగత ముఖ్యమం త్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండాను ఎగరవేసే కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం 16 కేజీల కేకులు కట్ చేసి నాయకుల కు,కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి , వైయస్ మధులు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ప్రజలు చేత పట్టి జగన్ వెంట ఉండి 16సంవత్సరాల అయిందని వారన్నారు. పత్యర్థులు గుండెల్లో దడ, గుబులు పుట్టించిన జెండా వైకాపా జెండా అన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి పార్టీ స్థాపించి 16 సంవత్సరాలు అయిందన్నారు. వైకాపా జెండా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని కుట్రలు పన్నినాకూడా పట్టిన జెండాను విడవకుండా ప్రజల కోసం ముందుకు వెళ్లిన నాయకుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు. ప్రజల సంక్షేమం కోసం వైకాపా పార్టీ ఆధ్వర్యంలో జగన్మోహన్ రెడ్డి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని ఒడిదుడుకులు పెడుతున్న పార్టీ జెండా వీడకుండా జెండా నీడలోనే నాయకులు కార్యకర్తలు ఉన్నారన్నారు. ఎన్నో పోరాటాల మధ్య ప్రజల కోసం పుట్టిన పార్టీ వైకాపా పార్టీ అన్నారు. మళ్లీ మనకు మంచి రోజులు వస్తాయని జగనన్న మనకు అండగా ఉంటారని వారన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు మాజీ చైర్మన్ రసూల్, వీరారెడ్డి,అంజనప్ప, పద్మనాభ రెడ్డి, కనక,విజయ్ కుమార్, రాజేష్నాయుడు,చెన్నూరు కార్తీక్, మధుసూదన్ రెడ్డి, సంపత్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఒంటిమిట్ట మాజీ ఎంపీపీ లంకా మల్లేశ్వర్ రెడ్డి కన్నుమూత

## బత్యాల చెంగల్రాయుడు నివాళి



ప్రజాభూమి, ఒంటిమిట్ట: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఒంటిమిట్ట మాజీ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు లంకా మల్లేశ్వర్ రెడ్డి గురువారం తెల్లవారు జామున మృతి చెందారు. ఆయన మరణం పార్టీ శ్రేణుల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. మల్లేశ్వర్ రెడ్డి రాజకీయ ప్రస్థానం నాన్-కాంగ్రెస్ భావజాలంతో మొదలైంది. స్వర్గీయ బండారు రత్న సభాపతికి అత్యంత ఆప్తుడిగా, శిష్యుడిగా మెలిగిన ఆయన, ఒంటిమిట్ట మండల రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేశారు. చివరి శ్వాస వరకు ప్రజా సమస్యల పరిష్కారంవిషయంలో కోసం ఆయన నిరంతరం కృషి చేశారు. మల్లేశ్వర్ రెడ్డి మృతి విషయం తెలుసుకున్న టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్రాయుడు గురువారం సాయంత్రం ఆయన భౌతికకాయాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బత్యాల మాట్లాడుతూ.. మల్లేశ్వర్ రెడ్డి మరణం పార్టీకి తీరని లోటని, ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు మాజీ ఉపాధ్యక్షుడు పుత్తా రామచంద్రయ్య, రాజంపేట అసెంబ్లీ అధికార ప్రతినిధి కడితం రామ్మోహన్ నాయుడు, ఒంటిమిట్ట సీనియర్ టిడిపి నాయకుడు ఉన్నం కిరణ్ స్వామి, గూండ్ల నాగేంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ఏర్పాటు



ప్రజాభూమి, పులివెందుల

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపించి 16వ వసంతం లోకి అడుగుపెడు తున్న శుభ సందర్భంగా వేంపల్లి మండలం తాళ్లపల్లి గ్రామంలో చలివేంద్రం కార్యక్ర మాన్ని బీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట్లూరు సుదర్శన్ ఆధ్వర్యంలోగురువారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ముఖ్య నాయకులు జడ్పిటిసి రవికుమార్ రెడ్డి , మండల కన్వీనర్ చంద్ర ఓబులరెడ్డి, మండల ఉపాధ్యక్షులు మునీర్ , జిల్లాయువజన విభాగం ఉపాధ్యక్షులు రహమతు ల్లా ఖాన్, తదనంతరం వైసిపి పార్టీ ఆవిష్కరణ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసినా కేక్ ను కట్ చేసి కార్యకర్తలకు పంచి పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేంపల్లి మండలం నాయకులు తాళ్లపల్లె గ్రామ పంచాయతీ వైఎస్ఆర్సిపి నాయకు లు రాంప్రసాద్, విశ్వనాథ రెడ్డి, రామకృష్ణారెడ్డి, గంగన్న, నాగేష్, భాస్కర్, వెంకటసుబ్బయ్య, గురివిరెడ్డి, శ్రీనివాసులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ఫ్యాక్షన్ జోలికి పోతే కఠిన చర్యలు తప్పవు.... రూరల్ సీఐ సీతారాం రెడ్డి



ప్రజా భూమి తొండూరు:

ఫ్యాక్షన్ కార్యకలాపాలకు చెక్ పెట్టే దిశగా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. మండలంలోని ఇనగలూరు గ్రామంలో గురువారం తెల్లవారుజామున భారీ ఎత్తున కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి గ్రామాన్ని పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకుని ఇంటింటికీ వెళ్లి తనిఖీలు నిర్వహించారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా పోలీసులు ఈ ప్రత్యేక దాడులు చేపట్టడం గమనార్హం.జిల్లా ఎస్పీ ఆదేశాల



మేరకు, డీఎస్పీ మురళి నాయక్ సూచనలతో ఈ తనిఖీలు ప్రారం భమ య్యాయి. రూరల్ సీఐ సీతారాం రెడ్డి ఆధ్వర్యంలో సీఐలు శంకర్ రెడ్డి, శ్రీరామ్, ఎస్సైలు తిమోతి, మల్లికార్జునరెడ్డి, వేముల ఎస్సై ప్రవీణ్, తొండూరు ఎస్సై గణ మద్దిలేటి తమ సిబ్బందితో కలిసి గ్రామాన్ని చుట్టుముట్టి సోదాలు నిర్వహించారు. ఫ్యాక్షన్ ప్రభావం ఉన్న గ్రామంగా గుర్తింపు పొందిన ఇనగలూరులో పోలీసులు ఎక్కడా ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు జరగకుండా ప్రత్యేక దృష్టి సారించారు. గడ్డివాములు, ఇళ్ల పరిసరాలు, ఖాళీ ప్రదేశాలు, అనుమానాస్పద ప్రాంతాలను అణువణువుగా పరిశీలించి గ్రామంలో భద్రతా పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ సీతారాం రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో శాంతి భద్రతలు కాపాడటం పోలీసుల ప్రధాన బాధ్యత అని తెలిపారు. గ్రామస్తులు శాంతి వాతావరణాన్ని కొనసాగించడంలో పోలీసులకు సహకరించాలని, ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఫ్యాక్షన్ జోలికి వెళ్లే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. గ్రామాల్లో శాంతి భద్రతలను భంగం కలిగించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు.

# ఆరోగ్య రక్షణకు కీలక అడుగు: తొండూరులో బాలికలకు హెచ్ పి వి టీకా కార్యక్రమం



ప్రజా భూమి తొండూరు:

బాలికల ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలకమైన చర్యగా తొండూరు ప్రాథ మిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక టీకా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణకు సంబంధించిన అవగాహనతో పాటు హెచ్ పి వి టీకా ప్రాముఖ్యతను తెలియజేసింది. విద్యార్థినులకు హెచ్ పి వి టీకాలుడాక్టర్ సుభాషిణి గారి సమక్షంలో మల్లెల, తొండూరు మరియు ఇనగలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల 14 సంవత్సరాల వయస్సు గల విద్యార్థినులకు హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్ పి వి ) టీకాలు అందించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 83 మంది విద్యార్థినుల్లో 24 మందికి టీకాలు వేశారు. 14 సంవత్సరాల లోపు బాలికలకు టీకా వేయించేందుకు తల్లిదండ్రుల సమ్మతి పత్రం అవసరం అని అధికారులు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని హెచ్ పి వి టీకాను తప్పనిసరిగా వేయించాలని వైద్య సిబ్బంది సూచించారు. టీకా తీసుకున్న విద్యార్థినులకు సర్టిఫికెట్లు కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఆరోగ్య అధికారిణి విజయ, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి మల్లయ్య, ఆరోగ్య కార్యకర్తలు నాగేశ్వరి, మంజుల, అంజలి, మధుర, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.


# సిద్ధవటంలో జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు



ప్రజాభూమి,సిద్ధవటం: జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రమైన సిద్ధవటంలో శనివారం భారీ ఎత్తున వేడుకలు నిర్వహించనున్నట్లు పార్టీ రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారి క్రిష్ణ తెలిపారు. గురువారం సిద్ధవటంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేద, బలహీన వర్గాల సంక్షేమం కోసం పార్టీని స్థాపించారని, తన సొంత నిధులతో రైతులను ఆదుకున్న గొప్ప నాయకుడని కొనియాడారు. పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం జనసైనికులు నిరంతరం శ్రమిస్తూ, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈసారి పార్టీ కార్యకర్తల కోసం వారి కుటుంబాల నాయకత్వ బాధ్యతలు మరియు భరోసా కోసం ఉధృతంగా కొనసాగుతున్న ఉద్యమి సభ్యత్వ నమట్టదు కార్యక్రమం దృష్టిలో ఉంచుకుని అధిస్టానం వేడుకల నిర్వహణ చేపట్టడం లేదని తెలిపారు. కానీ స్దానిక కార్యకర్తల, నాయకుల భరోసా కోసం నిరాడంబరంగా వేడుకలు నిర్వహిస్తున్నామని అతికారి క్రిష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొత్త మాధవరంలో ఘనంగా ఉచిత నేత్ర వైద్య శిబిరం

## 60 మందికి పైగా పరీక్షలు



ప్రజాభూమి, ఒంటిమిట్ట: అక్షర దృష్టి ఛారిటబుల్ ట్రస్ట్ మరియు కడప మా ఐ కేర్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం సచివాలయ ప్రాంగణంలో గురువారం ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ ఎం. దినేష్ (ఫాకో మరియు గ్లాకోమా సర్జన్) మరియు డాక్టర్ సింధు భార్గవి (ఫాకో సర్జన్) రోగులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 60 మందికి పైగా రోగులకు పరీక్షలు చేసి, అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. శస్త్రచికిత్సలు అవసరమైన రోగులను గుర్తించి, వారికి ఎన్టీఆర్ వైద్యసేవ పథకం ద్వారా ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. స్థానిక సర్పంచ్ పన్నెల చంద్ర ప్రత్యేక సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే తమ లక్ష్యమని అక్షర దృష్టి ఛారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు పేర్కొన్నారు.

# భూ కబ్జాలపై కథనం రాసిన జర్నలిస్టుపై దాడి

- సీనియర్ జర్నలిస్టు ఉమాపతిపై తెలుగు తమ్ముళ్ల దాడి.
- కులం పేరుతో దూషణలు.. తీవ్రంగా గాయాలు. - రుయా ఆస్పత్రిలో చికిత్స.
- దాడి చేసిన వారిపై క్రిమినల్, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని జర్నలిస్టుల డిమాండ్.

పజా భూమి ప్రతినిధి తిరుపతి.

చంద్రగిరి నియోజకవర్గంలో భూ కబ్జాదారుల ఆగడాలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. ఎమ్మెల్యే మాటలను కూడా లెక్కచేయకుండా కూటమి నేతలు, కార్యకర్తలు ప్రభుత్వ భూములపై కబ్జాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా పేరూరు పంచాయతీ పరిధిలో ప్రభుత్వ భూమి కనిపిస్తే చాలు కబ్జా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. కసిం కాలువ సర్వే నంబర్ 488, సి.మల్లవరం గ్రామపంచాయతీ గాంధీపురం సర్వే నంబర్ 323, పేరూరు పంచాయతీ సర్వే నంబర్ 165/2లో కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములు కబ్జాకు గురయ్యాయని ఆరోపణలు ఉన్నాయి. ఈ భూ కబ్జాలపై నేటి సూర్య దినపత్రిక తిరుపతి రూరల్ రిపోర్టర్, సీనియర్ జర్నలిస్టు ఉమాపతి గురువారం ప్రచురితమైన ప్రధాన సంచిక మొదటి పేజీలో "పేరూరు పంచాయతీలో అడ్డు అదుపు లేని తెలుగు తమ్ముళ్లు" అనే కథనాన్ని రాశారు. ఆ



కథనాన్ని సంబంధిత పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ఉమాపతి ప్రయత్నించిన సమయంలో పంచాయతీ కార్యాలయం వద్ద కాపు కాసి ఉన్న కొందరు వ్యక్తులు ఆయనపై దాడి చేసినట్లు సమాచారం. జగదీశ్వర్ రెడ్డి, శివ, మహేష్ సహా దాదాపు పది మంది కలిసి ఉమాపతిపై దాడి చేసినట్లు తెలిసింది. ఈ దాడిలో ఉమాపతికి చెవిలో నుంచి రక్తస్రావం కావడంతో పాటు శరీరంపై తీవ్ర గాయాలు అయ్యాయి. అంతేకాకుండా కులం పేరుతో దూషిస్తూ బెదిరింపులకు పాల్పడ్డారని ఆరోపణలు ఉన్నాయి. తీవ్ర గాయాలతో ఉమాపతి రూయ హాస్పిటల్ ఎమర్జెన్సీ విభాగంలో చికిత్స పొందుతున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులు పర్యవేక్షిస్తున్నారు. ఈ ఘటనపై స్పందించిన జర్నలిస్టులు, జర్నలిస్టు సంఘాలు దాడి చేసిన వారిపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు కులం పేరుతో దూషించినందుకు ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను డిమాండ్ చేశారు. అలాగే బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకుని న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్, ఎస్పీని కోరారు.

## "మన ప్రాంతం -- మన సమస్య" కార్యక్రమానికి నాంది పలికిన తిరుపతి పోలీసులు



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపిఎస్., ఆదేశాల మేరకు తిరుపతి రూరల్ పోలీసులు ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు "మన ప్రాంతం -- మన సమస్య" అనే కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రజలతో నేరుగా మమేకమవుతూ వారి సమస్యలను తెలుసుకోవడం, వెంటనే పరిష్కార చర్యలు చేపట్టడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం. ఈ కార్యక్రమంలో భాగంగా తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పేరూరు పంచాయతీ హరిపురం కాలనీలో గ్రామసభ నిర్వహించి స్థానిక ప్రజలతో పోలీసులు సమావేశమయ్యారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను అధికారులు స్వయంగా అడిగి తెలుసుకుని, అక్కడికక్కడే పరిష్కరించగల అంశాలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. అలాగే నేటి సమాజంలో పెరుగుతున్న నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా స్నాచింగ్ ఘటనలు, మహిళల భద్రత, ఈవ్ టీజింగ్, మరియు పోక్సో చట్టం కింద బాలలపై జరిగే నేరాలకు విధించే కఠిన శిక్షల గురించి ప్రజలకు వివరంగా తెలియజేశారు. మహిళలు, బాలికలు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పోలీసులు సూచించారు. ఈ విధంగా పోలీస్--ప్రజల మధ్య విశ్వాసాన్ని పెంపొందిస్తూ సమాజంలో శాంతి భద్రతలను కాపాడేందుకు తిరుపతి జిల్లా పోలీసులు కట్టుబడి పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ మరియు ఎస్ఐలు వారి సిబ్బంది పాల్గొన్నారు.

## యువనేతకు ఆత్మీయ స్వాగతం

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



అభివృద్ధికి చిరునామా, యువత ఆశాజ్యోతి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ . నెల్లూరు జిల్లా పర్యటనకు వెళ్తూ రేణిగుంట విమానాశ్రయానికి విచ్చేసిన సందర్భంగా తుడా చైర్మన్ తిరుమల తిరుపతి



దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి . వారికి ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు, నెల్లూరు జిల్లాలోని కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువతకు దిశానిర్దేశం చేసిన 'మెగా ఇంపాక్ట్ 2026' -ఘనంగా ప్రారంభించిన జేసీ గోవింద రావు, కమిషనర్ మౌర్య మరియు తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



డాలర్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక మహతి ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన 'మెగా ఇంపాక్ట్ 2026' అవగాహన సదస్సు గురువారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. వేలాది మంది విద్యార్థులు, యువత పాల్గొన్న ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు, నగరపాలక సంస్థ



కమిషనర్ మౌర్య, మరియు తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి .ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సదస్సులో ప్రముఖ సైకాలజిస్టులు, మోటివేషనల్ స్పీకర్లు యువతకు కెరీర్ ప్లానింగ్, ఒత్తిడి నిర్వహణ మరియు నాయకత్వ లక్షణాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, వివిధ కళాశాలల అధ్యాపకులు మరియు భారీ సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న రాష్ట్ర విద్యాశాఖ, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ కు ఘన స్వాగతం

ప్రజా భూమి ప్రతినిధిరేణిగుంట



నెల్లూరు జిల్లా పర్యటన నిమిత్తం నేటి గురువారం రేణిగుంట విమానాశ్రయంకు చేరుకున్న రాష్ట్ర విద్యాశాఖ, ఐటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ మరియు ఆర్టిజీ శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ .కి ఘన స్వాగతం లభించింది. జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు, చంద్ర



గిరి, సూళ్లూరుపేట, శ్రీకాళహస్తి, గూడూరు ఎమ్మెల్యే లు పులివర్తి నాని, నెలవెల విజయశ్రీ, బొజ్జల సుధీర్ రెడ్డి, పాశం సునీల్ కుమార్, ఎం ఎల్ సి బల్లి కళ్యాణ చక్రవర్తి, తుడా చైర్మన్ సి దివాకర్ రెడ్డి, టీటీడీ బోర్డు సభ్యులు పనబాక లక్ష్మీ, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్ ఆర్సి మునికృష్ణ, కార్పొరేట్లు, నరసింహచారి నరేంద్ర, శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి కెవిఎన్ కుమార్, తదితర అధికారులు ప్రజాప్రతినిధులు . మంత్రి కి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

## నూతన వధూవరులు భరత్ వినుతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి రూరల్



తిరుపతి స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి వెంకటరమణ కుమారుడి వివాహానికి హాజరైన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని .తిరుపతి రూరల్ మండలంలోని తనపల్లిక్రాస్ వద్ద ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్లో జరిగిన వివాహ కార్యక్రమానికిహాజరయ్యారు. నియోజకవర్గస్థాయి నాయకులతో కలిసి నూతన వధూవరులు భరత్ డ వినుతలను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు

# శ్రీకాళహస్తిలో పండుగల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- వైయస్సార్ విగ్రహానికి మరియు జగనన్న కటౌట్కు పాలాభిషేకం
- వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేసి మాజీ ఎమ్మెల్యే
- కేక్ కటింగ్ నిర్వహించి సంబరాలు మొదలుపెట్టిన శ్రీకాళహస్తి వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు.

ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ 15 సంవత్సరాలు పూర్తి చేసుకొని 16వ సంవత్సరంలోనికి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా.... శ్రీకాళహస్తి పట్టణం వైయస్సార్ సర్కిల్ వద్ద వైయస్ఆర్సీపీ శ్రేణులతో కలిసి వైయస్సార్ విగ్రహానికి మరియు జగనన్న కటౌట్ కు పాలాభిషేకం నిర్వహించి అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కలియుగంలో మరే ఇతర నాయకుడూ ఎదుర్కోనన్ని కష్టాలను,




దాడులను జగనన్న తట్టుకొని నిలబడ్డారని,గత 30 ఏళ్లలో జరగని అభివృద్ధిని కేవలం 5 ఏళ్లలో (అందులోనూ 2 ఏళ్లు కరోనా ఉన్నప్పటికీ) జగనన్న ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చేసి చూపించారని పేర్కొన్నారు. అభివృద్ధి అంటే కేవలం రోడ్లు మాత్రమే కాదని, పాఠశాలలు,ఆసుపత్రుల ఆధునీకరణ, పేదరికాన్ని నిర్మూలించడం, నిరుద్యోగ యువతకు సచివాలయాలు ద్వారా ఉద్యోగకల్పన కూడా అని వివరించారు. ప్రస్తుత అసెంబ్లీలో చర్చలు జబర్దస్త్ షోలాగా హేళనగా సాగుతున్నాయని విమర్శిస్తూ, జగన్ శబరిమల మెట్లు ఎక్కినట్లుగా రాజకీయాల్లో ఒక్కో అడుగు వేస్తూ ఖచ్చితంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 18వ ఆవిర్భావం తర్వాత మళ్ళీ ముఖ్యమంత్రి అవుతారని తెలిపారు.జగనన్న ఎప్పుడూ తన తండ్రి ఆశయాలను, ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని చూస్తారని, ఆయనకు అధికారం కంటే ప్రజలకు ఇచ్చిన హామీలే ముఖ్యమని పేర్కొన్నారు. రాజకీయం కోసం అబద్ధాలు చెప్పడం ఆయన నైజం కాదని, ప్రజల కోసం ఎంతటి కష్టనష్టాలనైనా భరించడానికి సిద్ధపడతారని వివరించారు. రాష్ట్ర అభివృద్ధి మరియు సంక్షేమం విషయంలో ఆయన రాజీ పడకుండా పని చేస్తారని, అలాంటి నాయకత్వం ఆంధ్రప్రదేశ్‌కు ఎంతో అవసరమని, ఆయన మళ్ళీ అధికారంలోకి రావడం ఖాయమని



అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి షేక్ సిరాజ్ భాష, కొత్త పాటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తరాజీ సర్వణ కుమార్,బుల్లెట్ జయశ్యం రాయల్,మున్నా రాయల్, పంతులు,కంట ఉదయ్ కుమార్, శ్రీవారి సురేష్, పటాన్ ఫరీద్, గోర,పజిల్,గఫూర్, మధు రెడ్డి, పసల కృష్ణయ్య, మెహబూబ్ భాష,ఆరిఫ్, కాసరం బాలాజీ, సునీత సింగ్, షర్మిల ఠాగూర్, టైలర్ శ్రీను,అస్లాం,కామి వెంకటేశ్వర్లు,లీల, వల్లం గోపి,యానాదయ్య, డాక్టర్ శంకర్, ఆర్కార్డు శంకర్, ఆర్కార్డు శేఖర్,కుమార్, కంచి గురవయ్య, పెరుమాళ్ చౌదరి, ముని కృష్ణారెడ్డి, బావాజీ, కార్తీక్ రెడ్డి, ఆశాకిరణ్,కొగిలి సుబ్రహ్మణ్యం, అప్పిని సుధాకర్, భాస్కర్ ముదిరాజ్,గాది పాకుల కిరణ్, చింతా రాజేంద్ర, సునీల్, మనీ, జీవీకే రెడ్డి, జై కృష్ణారెడ్డి, బాహుబలి మోహన్,మునిశేఖర్, కాణిపాకం సురేష్,పురుషోత్తం గౌడ్,ముద్దుముడి రవి, రంగయ్య,పోలి గుణ, షఫీ, సాదిక్, మునిస్వామి, నజీర్, దివ్య, అమన్,షఫీ, సురేష్, సూర్య, సతీష్, వాసు ,షబ్బీరుల్లా, నారాయణ, మణికంఠ తదితర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ పాలన పై తీవ్ర విమర్శలు చేసిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ బత్తయ్య నాయుడు

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి డాక్టర్. ఎస్. బత్తయ్య నాయుడు. గత పది రోజులుగా పశ్చిమ ఆశయాలు అమెరికా, ఇజ్రాయిల్ కలిసి ఇరాన్లు మరణ హోమం చేస్తున్నారు, దానికి ప్రతీకారంగా ఇరాను గల్ఫ్ దేశాల్లో ఉన్న అమెరికన్ యుద్ధసావరాలను, ఆయిల్ నిల్వల మీద ప్రతీకారంగా దాడులు చేస్తున్నది. గత పది రోజులుగా కనీసం మోడీ ప్రభుత్వ అమెరికా ఇజ్రాయిల్ కలిసి ఇరాన్ సుప్రీం లీడర్ ని ఐతుల్లా అలీ కమేని చంపేయడం జరిగింది. మోడీ ప్రభుత్వం ప్రతిదానికి ట్రంప్ సూచనలతో ముందుకు పోతు న్నారని రష్యా సమురు సబ్సిడీ విధానంలో మనకు సప్లై చేస్తుంటే దాన్ని విరమించుకోవడం ఎంతవరకు సమంజసం అని యుద్ధం తరువాత ట్రంప్ పర్మిషన్ తీసుకొని పునరుద్ధరించడం ఏమిటని అంతేకాకుండా వాణిద్య ఒప్పందంలో ట్రంప్ ఆదేశాలను పాటించడం తద్వారా భారత దేశంలో రైతులు , అన్ని రకాల వ్యాపారస్తులు , మత్స్యకారులు, కార్మికులు, వినియోగదారులు అనేక రకాల ఎగుమతి దారులు ఆర్థిక ఇబ్బందులకు లోన్ అవుతున్నారని, ఇప్పుడు కనీసం ట్రంప్ గురించి ఇరాన్ పై చేస్తున్న యుద్ధాన్ని గాని ఆయన చంపించిన సుప్రీం లీడర్ సనుభూతి తెలియజేయడం గాని భారతదేశం మోడీ నాయకత్వం లో కనుసన్నులలో మేలుగుతున్నాడని. మా నాయకుడు రాహుల్ గాంధీ . పార్లమెంట్లో ఇవన్నీ వివరంగా తెలియజేయాలన్నా భారత దేశ ,విదేశాంగ విధానాన్ని అదేవిధంగా అనేక అంశాల మీద మాట్లాడనీయకుండా ప్రతిపక్ష నోరు నొక్కేస్తున్నారని కానీ మన కాంగ్రెస్ నాయకులు, సీనియర్లను కలుపుకొని క్షేత్రస్థాయిలో మన నాయకుడు రాహుల్ గాంధీ .ఇచ్చే సూచనలను క్షేత్రస్థాయికి తీసుకువెళ్లాలని తద్వారా రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రిగా చేయాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ .ఎస్ .బత్తైయ్య నాయుడు తెలియజేశారు.

## శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామివారి పుష్పయాగానికి మార్చి 14న అంకురార్పణ

### మార్చి 15న పుష్పయాగ మహోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి, తిరుమల:

శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో పుష్పయాగానికి మార్చి 14వ తేదీ సాయంత్రం 6 నుండి 8 గంటల వరకు అంకురార్పణ నిర్వహిస్తారు. మార్చి 15న పుష్పయాగం సందర్భంగా ఉదయం 10 నుండి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేస్తారు. మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు పుష్పయాగం జరుగనుంది. ఇందులో తులసి, చామంతి, గన్నేరు, మొగలి, మల్లె, జాజి సంపంగి, రోజా, కలువలు వంటి పలురకాల పుష్పాలతో స్వామివారికి అభిషేకం చేస్తారు. అనంతరం సాయంత్రం 5.30 నుండి 6.30 గంటల వరకు తిరుచ్చిపై స్వామి, అమ్మవార్లు ఆలయ నాలుగు మాడ వీధులలో విహరించి భక్తులను అనుగ్రహంచనున్నారు. ఆలయంలో ఫిబ్రవరి 8 నుండి 16వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరిగిన విషయం తెలిసిందే. బ్రహ్మోత్సవాల్లో అర్చక పరిచారకుల వల్ల, అధికార అనధికారుల వల్ల, భక్తుల వల్ల తెలియక ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం నిర్వహిస్తారు. ఈ యాగం నిర్వహణ వల్ల సమస్తదోషాలు తొలగిపోతాయని విశ్వాసం.

మార్చి 14వ తేదీ నుండి శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయం వద్ద భక్తులకు టికెట్లు అందుబాటులో ఉంటాయి. గృహస్తులు(ఇద్దరు) రూ.516/- చెల్లించి టికెట్ కొనుగోలుచేసి పుష్పయాగంలో పాల్గొనవచ్చు. పుష్పయాగాన్ని పురస్కరించుకుని మార్చి 15న నిత్య కల్యాణోత్సవం సేవను టీటీడీ రద్దు చేసింది.

## టిడిపి వీర విధేయుడు మాదాసు కృష్ణయ్య మృతి పార్టీకి తీరని లోటు - ఎమ్మెల్యే పులివర్తి నాని

### కృష్ణయ్య చిత్రపటానికి నివాళులర్పించిన టిడిపి నాయకులు

ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రపురం



రామచంద్రపురం మండలంలోని రాయలచెరువు గ్రామానికి చెందిన బీసీ సీనియర్ నాయకుడు మాదాసు మాధవయ్య తండ్రి టిడిపి వీరాభిమాని మాదాసు కృష్ణయ్య మృతి పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. గురువారం రాయలచెరువులో జరిగిన కృష్ణయ్య కర్మ క్రియలకు హాజరై ఆయన చిత్రపటానికి పుష్పాంజల ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ఆవిర్భావం నుండి పార్టీకి వీర విధేయుడుగా కృష్ణయ్య చేసిన సేవలను కొనియాడారు. అనంతరం మాదాసు మాధవయ్య, దామోదరం కుటుంబ సభ్యులను పరామర్శించి, కృష్ణయ్య మృతికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేకల తిరుమలరెడ్డి, చేకూరి జనార్ధన్ చౌదరి, మాజీ ఈతమాకుల ఉమాపతి నాయుడు, తానికొండ కేశవులనాయుడు,, మాజీ సర్పంచులు నాగభూషణం, బి ధనుంజయులు, నాదముని యాదవ్, సురేందర్ నాయుడు, మహేష్ నాయుడు, కొట్టే గిరిధర్ రెడ్డి, గోపీనాథ్ రెడ్డి, జయచంద్ర నాయుడు, రావిళ్ళ గిరినాయుడు, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ఆర్సీపురంలో ఘనంగా వైకాపా ఆవిర్భావ దినోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం



రామచంద్రపురం మండలంలో వైసీపీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆ పార్టీ నాయకులు చంద్రగిరి వైసీపీ పార్టీ ఇంచార్జ్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకుని పేదలకు అల్పాహారం అందించారు. ఒక వైసీపీ పార్టీతోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతుందని వారు అన్నారు.తిరుపతి జిల్లా రామచంద్రాపురం



మండలం శ్రీ ప్రసన్న వెంకటేశ్వరపురం లో వైసిపి పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం మండల వైసీపీ కన్వీనర్ ఎద్దులచంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. పార్టీ నాయకులు. ఈ కార్యక్రమం కి ముఖ్యఅతిథిగా చంద్రగిరి నియోజకవర్గ వైకాపా ఇంచార్జ్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పాల్గొని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టాలు వైఎస్ఆర్సిపి కి కొత్తమి కాదని, కష్ట కాలంలో పుట్టిన పార్టీ వైఎస్ఆర్సిపి పార్టీ అన్నారు. అధికారంలో ఉన్న లేకపోయినా కార్యకర్తలకు అండగా పార్టీ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శి భాను కుమార్ రెడ్డి, మండల వైకాపా కన్వీనర్ ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీపీ బ్రహ్మానందరెడ్డి , వైకాపా నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 9

శుక్రవారం 13 మార్చి 2025

# అమర హాస్పిటల్‌లో వరల్డ్ కిడ్నీ డే వేడుకలు నిర్వహణ......

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.





తిరుపతిలోని అమర హాస్పిటల్ నెఫ్రాలజీ విభాగం ఆధ్వర్యంలో వరల్డ్ కిడ్నీ డే -- 2026 సందర్భంగా ఆశా వర్కర్లకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం మార్చి 12, 2026 (గురువారం) అమర హాస్పిటల్ నందు నిర్వహించారు. ఈ సంవత్సరం వరల్డ్ కిడ్నీ డే థీమ్ "కిడ్నీ హెల్త్ ఫర్ ఆల్-- కేర్ ఫర్ ద పీపుల్, ప్రొటెక్టింగ్ ద ప్లానెట్" అనే అంశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సమాజంలో కిడ్నీ ఆరోగ్యం పట్ల అవగాహన పెంపొందించడం, సరైన ఆహారం మరియు జీవనశైలితో కిడ్నీ వ్యాధులను నివారించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యంగా నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి అమర హాస్పిటల్ చైర్మన్ డా. ప్రసాద్ గొరినేని గారు మరియు మ్యానేజింగ్ డైరెక్టర్ డా. రమాదేవి గొరినేని ముఖ్య అతిథులుగా హాజరై కిడ్నీ ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ ప్రసంగించారు. కార్యక్రమంలో భాగంగా సి కె డి(క్రోనిక్ కిడ్నీ డిసీస్) రోగుల సంరక్షకులు మరియు ఆశా వర్కర్ల కోసం "మేక్ ఎ స్నాక్స్ ఒ విన్ ఎక్సైండ్ ప్రైజెస్" అనే పోటీ నిర్వహించారు. కిడ్నీ రోగులకు అనుకూలమైన ఆహారం గురించి అవగాహన కల్పించడం ఈ పోటీ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఈ సందర్భంగా అమర హాస్పిటల్ నెఫ్రాలజిస్ట్ డా. శివసార్థి ఎండి, డి ఎన్ బి -- నెఫ్రాలజీ ) "గ్లిమ్ సస్ ఆఫ్ డైట్ ఇన్ సి కే డి" అనే అంశంపై ప్రసంగిస్తూ డయాలసిస్ మరియు కిడ్నీ రోగులు తీసుకోవాల్సిన ఆహార నియమాల గురించి వివరించారు. తదనంతరం ముఖ్య అతిథులు పోటీలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డా. వరుణ్ (జనరల్ మెడిసిన్), డా. అరుణ్ రాజా (పల్మనాలజిస్ట్), డా. రమ్య సాయి (లైఫ్ స్టైల్ మెడిసిన్), డా. రాకేష్, వేణుగోపాల్ (సి బి ఓ) మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామీణ కళాకారుల ఉపాధి అవకాశాలపై లోక్‌సభలో ప్రస్తావించిన ఎంపీ గురుమూర్తి

ప్రజాభూమి ప్రతినిధి :తిరుపతి



గ్రామీణ కళాకారుల ఉపాధి, ఆదాయ స్థిరత్వం లాంటి పలు అంశాలపై తిరుపతి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మద్దిల గురుమూర్తి లోక్‌సభలో ప్రశ్నించారు. గ్రామ పరిశ్రమల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గ్రామ ఉద్యోగ వికాస్ యోజన కింద చేతితో తయారు చేసే ఆభరణాలు, అలంకరణ వస్తువులను ప్రత్యేక భాగంగా చేర్చే ఆలోచన ఉందా అని ఆయన ప్రశ్నించారు. ముఖ్యంగా కచ్ ప్రాంతానికి చెందిన వెండి ఆభరణాలు, బస్తర్ ప్రాంతానికి చెందిన ధోక్రా కళాఖండాలు, లాక్ ఆభరణాలు, ఆంధ్రప్రదేశ్‌లోని ఏటికొప్పాక బొమ్మలు, పశ్చిమ బెంగాల్ పురులియా ప్రాంతంలోని సంతాల్ మహిళలు తయారు చేసే టెర్రాకోట ఆభరణాలకు ఉపాధి అవకాశాలు కల్పించేలా ఈ పథకంలో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేస్తారా అని గురుమూర్తి ప్రశ్నించారు. అదేవిధంగా ఈ కళాకారులకు మార్కెట్ అనుసంధానం కల్పించడం, వారి ఆదాయం స్థిరంగా ఉండేలా చర్యలు తీసుకునే ప్రతిపాదనలు ఉన్నాయా అని కూడా కేంద్రాన్ని కోరారు. ఈ ప్రశ్నకు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే లోక్‌సభలో సమాధానం ఇచ్చారు. గ్రామ పరిశ్రమల అభివృద్ధి కోసం ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ ద్వారా గ్రామ ఉద్యోగ వికాస్ యోజన అమలు అవుతోందని ఆమె తెలిపారు. ఈ పథకం కింద గ్రామీణ, సంప్రదాయ కళాకారులకు శిక్షణ అందించడం, అవసరమైన పనిముట్లు అందించడం వంటి చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. ఖనిజ ఆధారిత పరిశ్రమలు, వ్యవసాయ, ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమలు, వెల్నెస్, కాస్మెటిక్స్ పరిశ్రమలు, చేతితో తయారు చేసే కాగితం, లెదర్, ప్లాస్టిక్ పరిశ్రమలు, గ్రామీణ ఇంజనీరింగ్, నూతన సాంకేతిక పరిశ్రమలు, సేవా రంగం వంటి విభాగాల కింద ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని వివరించారు. అయితే ప్రస్తుతం కచ్ వెండి ఆభరణాలు, బస్తర్ ధోక్రా కళాఖండాలు, లాక్ ఆభరణాలు, ఏటికొప్పాక వస్తువులు, పురులియాలో సంతాల్ మహిళలు తయారు చేసే టెర్రాకోట ఆభరణాలను ప్రత్యేక విభాగంగా చేర్చే ప్రతిపాదన ప్రస్తుతానికి లేదని మంత్రి స్పష్టం చేశారు.

# జర్నలిస్టుపై దాడిని తీవ్రంగా ఖండించిన హిందూ జర్నలిస్టు ఫోరం.

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



చంద్రగిరి నియోజకవర్గంలో భూ కబ్జాలపై వార్త కథనం రాసిన సీనియర్ జర్నలిస్టు ఉమాపతిపై జరిగిన దాడిని హిందూ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర కార్యదర్శి పొన్నా రవికుమార్ తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టులపై దాడులు జరగడం అత్యంత ఆందోళనకరమని ఆయన అన్నారు. పేరూరు పంచాయతీ పరిధిలో జరుగుతున్న ప్రభుత్వ భూముల కబ్జాలపై ఉమాపతి ఒక కథనం ప్రచురించగా, ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు పంచాయతీ కార్యాలయానికి వెళ్లిన సమయంలో కొందరు వ్యక్తులు ఆయనపై దాడి చేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ ఘటనలో ఉమాపతికి చెవిలో రక్తస్రావం కావడంతో పాటు శరీరంపై గాయాలు కావడం పట్ల ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కులం పేరుతో దూషణలు చేసినట్లు వస్తున్న ఆరోపణలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. ప్రస్తుతం తిరుపతిలోని రుయా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జర్నలిస్టు ఉమాపతికి త్వరగా ఆరోగ్యం చేకూరాలని ఆకాంక్షించారు. జర్నలిస్టుల భద్రతను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే, పోలీసులకు ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ ఘటనపై పోలీసులు వెంటనే స్పందించి దాడికి పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులతో పాటు ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని హిందూ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర కార్యదర్శి పొన్నా రవికుమార్ డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల స్వేచ్ఛను కాపాడాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

# వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహణ -- మణి నాయుడు నాయకత్వంపై నాయకుల ప్రశంసలు

ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ





తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలంలోని వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పార్టీ మండల అధ్యక్షుడు కొనతనేని మణి నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్ హాజరై, మహానేత వై.ఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు సమర్పించి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ స్థాపన ఆశయాలు, ప్రజా సంక్షేమం కోసం పార్టీ చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ సందర్భంగా నూకతోటి రాజేష్ మాట్లాడుతూ, వైఎస్సార్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలో కార్యకర్తల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. గ్రామ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేసి ప్రజలకు మరింత సేవ చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే మండలంలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న మండల అధ్యక్షుడు మణి నాయుడు సేవలను అభినందించారు. మండల అధ్యక్షుడు మణి నాయుడు మాట్లాడుతూ, మహానేత వైఎస్సార్ చూపిన సంక్షేమ మార్గంలోనే పార్టీ ముందుకు సాగుతుందని చెప్పారు. మండలంలో పార్టీ బలోపేతం, ప్రజల సమస్యల పరిష్కారం కోసం కార్యకర్తలతో కలిసి నిరంతరం పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# రోడ్డు అధికారులారా.. మా ప్రాణాలతో చెలగాటమా.....

## స్పీడ్ బ్రేకర్లకుబిడివైడర్లకు వైట్ బార్డర్ వేయాలి!!

## బి కొండ్రెడ్డి హరినాథ్, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు డిమాండ్.

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.




రేణిగుంట నుండి తిరుపతి కి వెళ్లే రోడ్డు మార్గంలో రేణిగుంట వైయస్సార్ విగ్రహం, శెట్టిపల్లి ఎస్బిఐ బ్యాంకు, ఎస్టేట్ పెట్రోల్ బంకు, కృష్ణ తేజ కాలేజీ, నారాయణాద్రి హాస్పిటల్ వద్ద ఉన్న "స్పీడ్ బ్రేకర్లకు, డివైడర్లకు వైట్ బార్డర్" గుర్తులు వేయాలని, వాహనదారులు స్కూటర్, ఆటో, ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటంమాడొద్దని సిపిఎం పార్టీ తిరుపతి జిల్లా కమిటీ సభ్యులు కొండ్రెడ్డి హరినాథ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్పీడ్ బ్రేకర్లకు రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్లకు వైట్ బార్డర్లు మాసిపోయి.. కనిపించని కారణంగా రాత్రిపూట రోడ్డు ప్రమాదాలు అనుకోకుండా జరుగుతున్నాయని తెలిపారు. ఆర్ అండ్ బి రోడ్డు అధికారులు తక్షణమే ప్రమాదాలు నివారించడానికి హెచ్చరికగా స్పీడ్ బ్రేకర్ మధ్యలో వైట్ బార్డర్లు గుర్తులు కనిపించే విధంగా పనులు చేపట్టాలని, అదేవిధంగా రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్ల కు కూడా వైట్ పెయింట్, బ్లాక్ పెయింట్ గుర్తులు వేయాలని కోరారు. లేనిపక్షంలో ఈ ప్రమాదాలకు సంబంధించిన ఆర్ అండ్ బి జిల్లా అధికారులు బాధ్యత వహించక తప్పదని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండ్రెడ్డి హరినాథ్ గురువారం నాడు పత్రిక ప్రకటన ద్వారా హెచ్చరించారు.

# రేణిగుంట లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రి పంపిణీ

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.





రేణిగుంట పాత చెక్‌పోస్ట్ సమీపంలోని ఆర్.సి.ఎం హై స్కూల్ లో పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు గురువారం లైన్స్ క్లబ్ ఆఫ్ రేణిగుంట జంక్షన్ వారి ఆధ్వర్యంలో ఉచితంగా పరీక్ష సామాగ్రిని ,పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ రేణిగుంట జంక్షన్ అధ్యక్షుడు లైన్ జులియన్ రాజు మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులు ఒత్తిడి కి లోనవకుండా శ్రద్ధగా పరీక్ష రాయాలని సూచించారు. పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకొని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరును తీసుకొని రావాలని జులియన్ రాజు కోరారు. పదో తరగతి పరీక్షలను తొలి మెట్టుగా భావించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ రాజేంద్రన్, కోటేశ్వరరావు, నవీన్, ప్రభు, ఉపాధ్యాయులు శౌరి, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి -: అదనపు జిల్లా జడ్జి శ్రీనివాస్ నాయక్

ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్



ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాల మేరకు ఈ నెల 14వ తేదీ శనివారం నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ శ్రీకాళహస్తి పట్టణంలోని కోర్టు ఆవరణలో జరుగుతుందని 12వ అదనపు జిల్లా జడ్జి శ్రీనివాస్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ... రాబోయే మార్చి 14న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని ప్రజలను కోరారు. రాజీమార్గంలో కేసులను పరిష్కరించుకోవడం ద్వారా సమయం, ధనం రెండూ ఆదా అవుతాయని పేర్కొన్నారు. లోక్ అదాలత్‌లో ఇచ్చే తీర్పు అంతిమ తీర్పుగా పరిగణించబడుతుందని, దానికి ఎటువంటి అప్పీలు ఉండదని తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో అన్ని రకాల సివిల్ కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకోవచ్చని, రాజీకి లోబడే క్రిమినల్ కేసులను కూడా చర్చల ద్వారా ముగించుకోవచ్చని చెప్పారు. అలాగే కోర్టులో పెండింగ్‌లో లేని ప్రీ లిటిగేషన్ కేసులను కూడా లోక్ అదాలత్‌లో రాజీ చేసుకోవచ్చని వివరించారు.కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని సూచించారు. ముఖ్యంగా వివిధ శాఖల ఉన్నతాధికారులు సహకరించి లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# జనసేన పార్టీ ఆధ్వర్యంలో శోభ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందచేత జనసేన పార్టీ ఇన్చార్జి డాక్టర్ యుగంధర్

ప్రజా భూమి ప్రతినిధి: కార్వేటినగరం



కార్వేటి నగరం గ్రామపంచాయితీ, చాకలి వాని గుంట ఎస్సీ కాలనీ, డిసెంబర్ 8వ తేదీ బైక్ యాక్సిడెంట్లో తలకు బలమైన గాయం తగలడంతో మొదట రూయా ఆసుపత్రిలో చికిత్స, పొందుతూ డిశ్చార్జ్ అయిన తరువాత ఆరోగ్యపరమైన ఇబ్బంది కలుగగా..,మరలా పుత్తూరు లోని ప్రభుత్వ ఆసుపత్రిలో పొందుతూ.., మరణించిన శోభ (వయస్సు 36 సం..) ను పరామర్శించి., ఆర్థిక స్థితిగతులు తెలుసుకొని., జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఐదు వేల (5000/-) రూపాయలు ఆర్థిక సహాయం అందించి., వారి పిల్లలు :1.యశ్వంత్ వయస్సు 5 సం.2.దీపిక వయస్సు 1 సం.లకు విద్యాభ్యాసానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తాము., ప్రభుత్వ పరంగా మరియు స్థానిక కూటమి ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్ దృష్టికి తీసుకెళ్తాము., చిత్తూరు జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ సుమిత్ కుమార్ సహాయ సహకారాలు కోరుతాము., భవిష్యత్తులో కుటుంబానికి జనసేన ఎల్లవేళలా అండగా ఉంటుందని, కూటమి ప్రభుత్వం తరఫున రావాల్సిన సహాయ సహకారాలు అందిస్తాము., తెలియజేసి కుటుంబానికి భరోసా కల్పించిన., జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు ఏపీ మాల వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ యుగంధర్ పొన్న, ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు సెల్వి, మండల కార్యదర్శి రుద్ర. తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ముత్యాలమ్మ జాతర ప్రయాణికులకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి నాయుడు పేట టౌన్



చిల్లకూరు మండలం తూర్పు కనుపూరులో జరుగుతున్న శ్రీ ముత్యాలమ్మ జాతర సందర్భంగా నాయుడుపేట లోని కోట,వాకాడు ఆర్టీసీ బస్టాండ్ లో గురువారం హేము ట్రావెల్స్ అధినేత హేమంత్ జాతరకు వెళ్లే ప్రయాణికులకు సుమారు 500 మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హేము ట్రావెల్స్ అధినేతను ఆర్టీసీ ఉద్యోగస్తులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా హేమంత్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జరిగే శ్రీ ముత్యాలమ్మ జాతర సందర్భంగ ఎండలు ఎక్కువగా ఉండడంతో ప్రయాణికులకు దాహార్తి తీర్చడానికి తన వంతు సహాయంగా మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేయడం జరుగుతున్నారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి డిపో మేనేజర్ రామకృష్ణ,వాకాడు డిపో ఎడిసి చంద్రయ్య,ఏపి రెడ్డి,ఎస్ ఎల్ వి ట్రావెల్స్ సుబ్రమణ్యం,శ్రీ బాలాజీ స్కూటర్ స్టాండ్ సురేష్,ఖాసిం,ఆర్టీసీ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# తితిదే ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్, చీర్ల చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం.....

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి చేతుల మీదుగా గురువారం టిటిడి ఏడి బిల్డింగ్ ఎదురుగా చలివేంద్రంను మజ్జిగ పంపిణీ తో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండ నుండి ప్రజలకు ఉపశమనం పొంది వారి దాహార్తిని తీర్చడానికి చీర్ల కిరణ్ ఆధ్వర్యంలో టీటీడీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు చలివేంద్రంను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని, మానవసేవే మాధవసేవగా ఎంతో మందికి సేవలు అందిస్తున్న చీర్ల కిరణ్ ను, వారి సభ్యులను అభినందిస్తున్నానని తెలిపారు. ఈ స్ఫూర్తితో యువత తిరుపతిలో మరికొన్ని చోట్ల చలివేంద్రం లను ప్రారంభించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తితిదే ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చీర్ల కిరణ్, ప్రధాన కార్యదర్శి వంకీపురం పవన్, కోశాధికారి గుంటూరు రేఖ, సభ్యులు మణికంఠ, అశోక్, అశోకన్, వెంకటనాగులు, రమణ, పార్థసారధి, రమాదేవి, ఈశ్వర్ నాయక్, సునీల్ కుమార్ యాదవ్, గుణ, తేజేశ్వర్ రెడ్డి, యోగేష్, నాగరాజు, కొమ్ము రెడ్డెప్ప, మల్లికార్జున, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు, క్యాంటీన్ ఉద్యోగులు, ట్రాన్స్పోర్ట్ ఉద్యోగులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

# నాయుడుపేటలో ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు లక్ష రూపాయలు విరాళం

ప్రజాభూమి ప్రతినిధి నాయుడుపేట టౌన్ )



నాయుడుపేట పట్టణంలోని సిఎస్ తేజ సెంటర్ వద్ద నిర్మిస్తున్న మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహ ఏర్పాటుకు ట్రినిటీ హాస్పిటల్ చైర్మన్ ఆదివారం నాగురయ్య,హాస్పిటల్ డాక్టర్లు ఆదివారం సందీప్,ఆదివారం అనుదీప్ లు నాయుడుపేట పట్టణ టిడిపి అధ్యక్షులు,మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ కి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని దశ దిశలా వ్యాపింపజేసి,పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందన్నారు.రాజకీయాల్లో ప్రజలను చైతన్యవంతులను చేసి పేదల పక్షపాతిగా వారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు విరాళం ఇవ్వడం తమకు చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు.

# పేదలకు దుస్తులు పంపిణీ చేసిన వైసీపీ నేత షేక్.షబ్బీర్

ప్రజాభూమి ప్రతినిధి నాయుడుపేట టౌన్



రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని నాయుడుపేట పట్టణంలోని 14వ వార్డులో మున్సిపల్ కౌన్సిలర్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ షబీర్ తన కుటుంబ సభ్యులతో కలిసి దుస్తుల పంపిణీ చేశారు. సుమారు 250 మంది మహిళలకు చీరలు,30 మంది పురుషులకు లుంగీలు,షర్టు పంపిణీ చేశారు. గత కొన్నిళ్ళుగా ఆయన రంజాన్ పండుగ సందర్భంగా పేదలకు దుస్తులు పంపిణీ చేయడంతో పాటు అన్నదాన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో షేక్ జిలానీ, షేక్ నజర్, షేక్ అబ్బాస్,షేక్ సమీరా, షేక్ జమీర్, షేక్ భాను తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీల పురోగాభి వృద్ధికి జెండర్ సమానత్వం అవసరం- ఏపీఎం గురుమూర్తి

ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం



రామచంద్రపురం మండలం నందు గురువారం మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో జెండర్ కార్యక్రమాలకు గురించి వివోఏలకు మరియు ఎమ్మెస్ ఈసీమెంబర్లకు, జెండర్ కమిటీలకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఎం మాట్లాడుతూ ప్రతి ఒక్క కుటుంబము కుటుంబ స్థాయి నుంచే ఆడ మగ సమానమనే ఆలోచన ధోరణి రావాలని, మరియు మహిళా చట్టాల గురించి తెలియజేశారు మహిళలు వేధింపులకు గురికాకుండా ఉండేవిధంగా జాగ్రత్త తీసుకోవాలని తెలిపారు సంఘాలలో జెండర్ పాయింట్ పర్సన్ కి తమ యొక్క సమస్యల్ని తెలుపవచ్చు అన్నారు అదేవిధంగా వివో మరియు ఎం ఈ శాక్ కమిటీ లకు మహిళా సమస్యలను తెలుపవచ్చన్నారు మండల సమైక్యలో జెండర్ రిసోర్స్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక రామచంద్రపురం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ భక్తవత్సలం మాట్లాడుతూ సైబర్ క్రైమ్ గురించి పూర్తిస్థాయిలో మహిళలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివోఏలు మరియు ఎమ్మెస్ ఈసీ మెంబర్లు ఈసీలు మరియు సీసీలు సుధాకర్, పార్వతమ్మ, అరుణ, ఎమ్మెస్ అకౌంటెంట్ స్వర్ణలత ఎమ్మెస్ అధ్యక్షురాలు మరియు కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.



ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

శుక్రవారం 13 మార్చి 2025

## గ్రామ దేవత మాతమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠానికి ముఖ్య అతిథిగా పాల్గొనాలని: ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డికి ఆహ్వాన పలికారు

**కుట్టుముల్ల చంద్ర నేతృత్వంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డికి ఆహ్వాన పత్రిక**



ప్రజా భూమి ప్రతినిధి: తొట్టంబేడు మండలం రామచంద్రపురం గ్రామదేవత అయిన మాతమ్మ తల్లి దేవత విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ఉత్సవాల సందర్భంగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డిని గ్రామస్తులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కుట్టుముల్ల చంద్రతో పాటుగా గ్రామ పెద్దలు, యువకులు ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి ఆహ్వాన పత్రికను అందజేసి, ఈ కార్యక్రమానికి హాజరై ఆశీర్వదించాలని కోరారు. గ్రామంలో నిర్వహించనున్న మాతమ్మ తల్లి దేవత విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరగనున్నదని ఎమ్మెల్యే కి గ్రామస్తులు తెలిపారు. ఈ వేడుకలకు పరిసర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొననున్నట్లు కూడ పేర్కొన్నారు.ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి కూడ గ్రామస్తులు ఇచ్చిన ఆహ్వానాన్ని స్వీకరించి కార్యక్రమానికి హాజరయ్యేందుకు తన సహకారం తప్పకుండా అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సరోజనమ్మ, మందా మస్తాన్, మందా వెంకటసుబ్బయ్య, మందా శ్యామలమ్మ, మల్లారపు మురళి, రమణయ్య, గిరి మరియు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## సత్యవేడు లో వైఎస్ఆర్సిపి ఆవిర్భావ దినోత్సవం ఘనంగా



ప్రజాభూమి ప్రతినిధి (సత్యవేడు) కేవీబీపురం

సత్యవేడు మండలంలో వైఎస్ఆర్సిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా నిర్వహించారు. గురువారం పట్టణం లోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో ప్రజాప్రతి నిధులు, పార్టీ శ్రేణులు పాల్గొని దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు సుశీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేశ రాజకీయ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పార్టీని బలోపేతం చేసి, దివంగత నేత వైఎస్ఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ పార్టీని స్థాపించి ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్న నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ఆయన నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల అభివృద్ధి కోసం కృషి చేశారని పేర్కొన్నారు. అదే విధంగా పెద్దయన పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డి నాయకత్వంలో, ఎంపీ గురుమూర్తి ఆదేశాల మేరకు పార్టీ ఇంచార్జి రాజేష్ ఆధ్వర్యంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. రాబోయే 2029 ఎన్నికల్లో మళ్లీ అధికారంలోకి వచ్చి ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నిరంజన్ రెడ్డి, బాలాజీ రెడ్డి, సర్పంచ్ రమేష్, బొప్పన సోమశేఖర్ రెడ్డి, మస్తానమ్మ, పళని తదితర ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సౌత్ ఇండియా చీఫ్ కో-ఆర్డినేటర్‌గా సంగరాజు అశ్విని



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

ప్రముఖ అంతర్జాతీయ సంస్థ 'వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్' దక్షిణ భారత దేశ చీఫ్ కో–ఆర్డినేటర్‌గా తిరుపతికి చెందిన మేక్ మై బేబి జీనియస్ స్కూల్ డైరెక్టర్ సంగరాజు అశ్విని నియమితులయ్యారు. అశ్విని విద్యార్హతలు, ఆమెకు ఉన్న అనుభవం, నైపుణ్యాలను గుర్తించి ఈ బాధ్యతను అప్పగించినట్లు సంస్థ పేర్కొంది. తమ సంస్థ అభివృద్ధిలో ఆమె కీలక పాత్ర పోషిస్తారని వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ యాజమాన్యం ఆశాభావం వ్యక్తం చేసింది. ఆమె ఇకపై ఇండియా చీఫ్ కో–ఆర్డినేటర్ మిస్టర్ బింగి నరేందర్ గౌడ్ పర్యవేక్షణలో విధులు నిర్వహిస్తారు. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఇటువంటి సంస్థలో కీలక బాధ్యతలు చేపట్టడం పట్ల అశ్విని సంతోషం వ్యక్తం చేశారు. అశ్విని నియామకం పట్ల ఆమె తండ్రి ప్రముఖ హ్యాండ్ రైటింగ్ నిపుణులు, ఎంఎంబీజి స్కూల్ వ్యవస్థాపకులు భాస్కర్ రాజు హర్షం వ్యక్తం చేసారు.

## ప్రజలు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

### -జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ రాజేంద్రన్



ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు:చిత్తూరు జిల్లాలో గ్యాస్ ఏజెన్సీల ద్వారా గ్యాస్ వినియోగదారులకు డొమెస్టిక్ సిలిండర్లు సాధారణంగానే సరఫరా కొనసాగుతుందని ప్రజలు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అని జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ రాజేంద్రన్ గురువారం ప్రకటనలో తెలిపారు. చిత్తూరు జిల్లాకు ఇరాన్ ,ఇజ్రాయిల్ , యుద్ధ కారణంగా గ్యాస్ సరఫరాలో ఏ విధమైన కొరత లేదని యథా విధిగా సరఫరా ఉంటుందని తెలియజేయడమైనది. గ్యాస్ కొరత వస్తుందనే ఉద్దేశ్యంతో వెంట వెంటనే వినియోగదారులు ఆన్లైన్ లో గ్యాస్ బుకింగ్ చేయడానికి వెబ్ పోర్టల్ అనుమతించదని, సింగల్ సిలిండర్ కలవారికి 25 రోజుల వ్యవధి మరియు డబల్ సిలిండర్ కలవారికి 30 రోజుల వ్యవధిలో మాత్రమే గ్యాస్ బుక్ చేసుకోవాలని తెలియజేయడమైనది. జిల్లా నందు గ్యాస్ సిలిండర్లు సరఫరాలో కొరత ఏర్పడుతుందని ఎవ్వరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలియజేయడమైనది. గ్యాస్ సిలిండర్ డెలివరీ చేసినపుడు, వినియోగదారులు ఓటీపీ ద్వారా ధృవీకరణ మాత్రమే చేయవలసి ఉంటుందని తెలియజేయడమైనది. ఆసుపత్రులు, హాస్టల్స్, ప్రభుత్వ సేవలు. వెల్ఫేర్ సంస్థల వంటి అత్యవసర రంగాలకు గ్యాస్ సరఫరా కొనసాగుతుందని తెలియజేయడమైనది, యిప్పటివరకు ఎవరైతే, గ్యాస్ కనెక్షన్ కు ఇ-కేవైసీ చేయించుకోలేదో వారు వెంటనే సంబంధిత ఏజెన్సీ ద్వారా ఇ-కేవైసీ చేయించుకోవాలని తెలియజేయడమైనది. గ్యాస్ వినియోగదారులు అవసరానికి మించి, గ్యాస్ సిలిండర్లను నిల్వ చేయడం లేదా కొనుగోలు చేయరాద తెలియజేయడమైనది. జిల్లా నందు గల అందరు గ్యాస్ ఏజెన్సీల యజమానులు వినియోగదారులకు ఎటువంటి అసౌకర్యము కలగకుండా నిండు సిలిండర్ల సరఫరా చేయవలయునని కోరడమైనది.అదే విధముగా జిల్లా నందు గల అందరు తహశీల్దార్లు మరియు సివిల్ సప్లయ్ డిప్యూటీ తహశీల్దార్లు వారి పరిధిలో గ్యాస వినియోగదారులకు ఎటువంటి ఇబ్బంది కలుగ కుండా సరఫరా జరుగునట్లు పర్యవేక్షించవలయునని కోరడమైనది. పై ప్రకటనలో తెలిపారు.

## దివ్యాంగులు, వయోవృద్ధుల నిర్ధారణ శిబిరాలకు విశేష స్పందన

- పిచ్చాటూరు, కెవిబి పురం లలో హాజరైన ఎమ్మెల్యే ఆదిమూలం
- ఎమ్మెల్యే చొరవతో జూనియర్ కళాశాలకు ప్రహరీ నిర్మాణం



ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం

గురువారం నియోజకవర్గంలో దివ్యాంగులు, వయోవృద్ధులకు జీవన పరికరాలు పంపిణీ కొరకు ఏర్పాటు చేసిన నిర్ధారణ శిబిరాలకు విశేష స్పందన లభించింది. వందలాదిగా వృద్ధులు, దివ్యాంగులు హాజరై నిర్ధారణ పరీక్షలు చేసుకొని రశీదులు పొందారు. పిచ్చాటూరు మండలం కీలపూడి ఎంపీపీ పాఠశాలలో, కేవిబి పురం జడ్పీ హైస్కూల్ లలో జరిగిన ఈ నిర్ధారణ శిబిరం లో గౌరవ ఎమ్మెల్యే శ్రీ కోనేటి ఆదిమూలం పాల్గొని ప్రసంగించారు. ఈ శిబిరానికి హాజరైన వృద్ధులు, దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వసతులు ఏర్పాటు చేయాలని అక్కడే ఉన్న ఎంపీడీఓ లకు ఎమ్మెల్యే ఆదిమూలం సూచించారు. కాస్త ఆలస్యమైన నిర్ధారణ శిబిరానికి హాజరైన ప్రతి ఒక్కరికీ పరీక్షలు నిర్వహించి, వారికి రసీదు ఇచ్చి పంపాలని అక్కడే ఉన్న వైద్య బృందానికి సూచించారు. అనంతరం నిర్ధారణ పరీక్షలు పూర్తి చేసుకున్న వారికి ఎమ్మెల్యే ఆదిమూలం చేతుల మీదుగా రసీదులు పంపిణీ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ త్వరలో ప్రభుత్వం పరికరాలు పంపిణీ చేస్తోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. చివరగా కెవిబి పురం జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు ఎమ్మెల్యే ఆదిమూలం చేతుల మీదుగా స్కాలర్షిప్ పత్రాలను అందజేశారు.

జూనియర్ కళాశాల ప్రహరీ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ :పిచ్చాటూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల కు రూ.25 లక్షలతో ప్రహరీ నిర్మాణానికి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతుల మీదుగా గురువారం భూమి పూజ చేశారు. ఉదయం10 గంటలకు ఎమ్మెల్యే పిచ్చాటూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్దకు చేరుకొని భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ జూనియర్ కళాశాల జాతీయ రహదారికి, అరణియార్ జలాశయానికి మధ్యలో ప్రమాదకర ప్రాంతంలో ఉందన్నారు. 30 ఏళ్ళ క్రితం ఈ కళాశాలను ప్రస్తుత ముఖ్యమంత్రి గా ఉన్న శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ప్రారంభించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కళాశాలకు అదనపు గదులు, ప్రహరీ నిర్మాణం కోసం పలుమార్లు జిల్లా కలెక్టర్ తో పాటు ఏపీ అసెంబ్లీలో కూడా ప్రస్తావించిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఇందుకు స్పందించిన ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ జడ్పీ సీఈవో ద్వారా 15 వ ఆర్థిక సంఘం నిధులు రూ.25 లక్షలతో ప్రహరీ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. ఈ పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియ పూర్తి కావడంతో నేడు భూమి పూజ జరుగుతుండడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. కాంట్రాక్టర్ వెంటనే పనులు ప్రారంభించి నెలరోజుల్లో పూర్తి చేసి ప్రారంభోత్సవం నిర్వహించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు నాయుడుపేట పర్యటనను విజయవంతం చేయాలి - ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ



ప్రజాభూమి ప్రతినిధి నాయుడుపేట టౌన్

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయుడుపేట పర్యటనను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ పిలుపునిచ్చారు.గురువారం నాయుడుపేట పట్టణంలోని శ్రీ శ్రీనివాస కళ్యాణ మండపంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాట్లాడుతూ ఈ నెల 17వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయుడుపేటలో నిర్మించిన టిడ్కో ఇళ్ల సముదాయాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనను కనీవినీ ఎరుగని రీతిలో విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్క నాయకుడు,కార్యకర్త బాధ్యతగా పని చేయాలని పిలుపునిచ్చారు.అర్హులైన పేదలకు సకల సదుపాయాలతో కూడిన టిడ్కో ఇళ్లను అందించడం రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని ఆమె పేర్కొన్నారు. సీఎం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలన్నారు. జనసమీకరణ విషయంలో సమన్వయంతో ముందుకు వెళ్లాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం,మాజీ ఏఎంసీ చైర్మన్ శిరసనం భేటీ విజయభాస్కర్ రెడ్డి,పార్థసారథి, నాయుడుపేట పట్టణ టిడిపి అధ్యక్షులు షేక్ రఫీ, నాయుడుపేట మండల పార్టీ అధ్యక్షులు కె.అశోక్ కుమార్ రెడ్డి, కురుగొండ పీఏసీఎస్ చైర్పర్సన్ డాక్టర్ దారా అంకయ్య,బిజెపి పట్టణ అధ్యక్షులు పి రాజశేఖర్ రెడ్డి,తెలుగుదేశం పార్టీ నాయకులు తిరుమూరు సుధాకర్ రెడ్డి,సంచి కృష్ణయ్య,గుణ్ణం మధుసూదన్ రెడ్డి,కరీం భాయి చెంచయ్య,నానబాల సుబ్బారావు, మైలారి రాజశేఖర్,పసల గంగా ప్రసాద్,కాపులూరు చక్రపాణి,చెందేటి సుజాత, పలుకూరు ముత్యాలయ్య, వినుకొండ ధనంజయ,బల్లి ముత్యాలయ్య,పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనం కోసం పుట్టిన పార్టీ వై.ఎస్.ఆర్.సీ.పీ :- మాజీ సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య



ప్రజాభూమి ప్రతినిధి నాయుడుపేట టౌన్

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నాయుడుపేటలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గల దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం పట్టణంలోని ఆర్.అండ్.బి అతిథి గృహం ముందు పార్టీ జెండాను ఆవిష్కరించి... పార్టీ నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి భారీ కేక్ కట్ చేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ సూళ్లూరుపేట శాసనసభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ సమన్వయకర్త కిలివేటి సంజీవయ్య. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రమణ్యం రెడ్డి, నాయుడుపేట మున్సిపల్ చైర్మన్ కటకం దీపిక, నాయుడుపేట ఏఎంసీ మాజీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి, నాయుడుపేట పట్టణ పార్టీ అధ్యక్షులు కలికి మాధవ రెడ్డి, నాయుడుపేట మండల పార్టీ అధ్యక్షులు ఒట్టూరు కిషోర్ యాదవ్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కామిరెడ్డి రాజారెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ విభాగాల నాయకులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## శాప్ చైర్మన్ రవి నాయుడు ఢిల్లీ పర్యటన రెండో రోజు కొనసాగింపు

**కేంద్ర క్రీడాశాఖ మంత్రి మనసుఖ్ మాండవ్య ని కేంద్ర పౌర విమాన శాఖ మంత్రివర్యులు కింజరపు రామ్మోహన్ నాయుడు మరియు అమలాపురం ఎంపీ జీ ఎం . హరీష్ బాలయోగి కలిసిన శాప్ చైర్మన్ రవి నాయుడు.**



ప్రజా భూమి ప్రతినిధి :తిరుపతి

ఆంధ్రప్రదేశ్ లో జరుగుతున్న క్రీడల అభివృద్ధి పై సుదీర్ఘ చర్చ. ఖేల్లో ఇండియా ఇన్ఫ్రా కింద పలు క్రీడా ప్రాజెక్టులకు నిధుల మంజూరు కోరిన రామ్మోహన్ నాయుడు ,రవి నాయుడు . అమలాపురం, ఏలూరు, తిరుపతి, విశాఖపట్నం, కుప్పం, కర్నూలు, విజయవాడ, మచిలీపట్నం, గుంటూరు ప్రాంతాల్లో ప్రాజెక్టుల ప్రతిపాదనలు. మొత్తం 53 ప్రాజెక్టులకు రూ.1106 కోట్ల నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి. ఆంధ్రప్రదేశ్‌లోని 28 జిల్లాల్లో ఆర్చరీ రేంజ్‌లు ఏర్పాటు చేయాలని అభ్యర్థన. మచిలీపట్నం, తిరుపతి, విశాఖపట్నం వద్ద ఋషికొండ బీచ్, సూర్యలంక బీచ్ లలో వాటర్ స్పోర్ట్స్ సెంటర్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి. విశాఖపట్నంలో స్టేట్ లెవల్ పారా స్పోర్ట్స్ సెంటర్ ఏర్పాటు చేయాలని అభ్యర్థన. ప్రతిపాదనలకు సానుకూలంగా స్పందించిన మంత్రి మనసుఖ్ మాండవ్య . సమావేశంలో శాప్ ఎండి భరణి తదితరులు పాల్గొన్నారు



## పంచాయతీని సందర్శించిన కేంద్ర ప్రత్యేక బృందం



ప్రజా భూమి ప్రతినిధి.. శ్రీకాళహస్తి రూరల్.

శ్రీకాళహస్తి మండలంలోని బొక్కిసం పాలెం గ్రామం కేంద్ర మహిళ స్నేహపూర్వక పంచాయతీగా ఎంపికలో ఉంది. అందులో భాగంగా గురువారం కేంద్రం నుండి ప్రత్యేక బృందం,, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, జిల్లా అధికారులు, పంచాయతీరాజ్ అధికారులు పంచాయతీని సందర్శించి మహిళలు చేస్తున్న అభివృద్ధిని పరిశీలించారు. అంగన్వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో న్యూట్రిషన్ ఫుడ్ స్టాల్స్, ఆర్గానిక్ పద్ధతిలో పండించిన కూరగాయల స్టాల్స్ ఏర్పాటు చేశారు. కేంద్రం నుండి వచ్చిన అధికారులను సర్పంచ్ రేఖ దుశ్శాలువాలతో సన్మానించారు. అనంతరం కేంద్ర బృందం మాట్లాడుతూ పంచాయతీని మహిళలు చాలా అభివృద్ధి చేస్తున్నారని త్వరలోనే పంచాయతీ అభివృద్ధికి నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కె. సుబ్రహ్మణ్యం, ముని రెడ్డి, మహిళా సంఘాలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా జగనన్న గుడి దగ్గర కేక్ కటింగ్ -: డాక్టర్ కోగిల సుబ్రహ్మణ్యం

### ముఖ్యఅతిథిగా విచ్చేసిన : ఉన్నం వాసుదేవ నాయుడు



ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు

వైయస్సార్ పార్టీ 16 సంవత్సరాల అడిగు పెట్టిన శుభ సందర్భంగా భారీ 16 కేజీల కేక్ కటింగ్ జరిగింది.శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ కోగి ల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15 సంవత్సరాలు పూర్తి చేసుకుని, 16వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా రాజీవ్ నగర్ జగనన్న గుడి దగ్గర 16 కేజీల కేక్ కటింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉమ్మడి చిత్తూరు జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, కేక్ కటింగ్ లో పాల్గొని, కేక్ ని కట్ చేసి వైయస్సార్ నాయకులు నడుమ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉన్నం వాసుదేవ నాయుడు మాట్లాడుతూ నాడు వైయస్సార్ నేడు జగనన్న కష్ట కాలంలో దాడులకు తట్టుకుని 30 ఏళ్లలో జరిగిన అభివృద్ధిని ఐదు సంవత్సరాలలో ముఖ్యమంత్రిగా జగనన్న చేసి చూపించారుని, అదేవిధంగా జగనన్న తన తండ్రి జాడలో ప్రజల్లో గుండెల్లో శిరస్థాయిలో నిలిచిపోయారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా వైయస్సార్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, చింత రాజేంద్ర, మండల పార్టీ అధ్యక్షులు, డాక్టర్ కోగి ల సుబ్రహ్మణ్యం వైస్ ఎంపీపీ గెరిటారెడ్డి,శ్రీరాముల్ రెడ్డి, గిరి రెడ్డి, భాస్కర్, గంగాధర్,ఉన్నం సునీల్, కె,నాగరాజు, వెంకట ముని చంద్రారెడ్డి, సుధీర్ రెడ్డి సర్పంచ్ కృష్ణమూర్తి , ఎంపీటీసీ సుబ్రహ్మణ్యం , మల్లి, ప్రకాష్, కే నాగరాజు, బోనుపల్లి రవీంద్ర నాయుడు, సుబ్రహ్మణ్యం నాయుడు, బోను పల్లి నాగరాజు, కే ఆనంద్, పి.మంగపతి, డి సురేంద్ర ,వైయస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్‌సీపీ 16వ ఆవిర్భావ వేడుకలు

**-ఎగిరిన పార్టీ జెండా.. మార్మోగిన 'జై జగన్' నినాదాలు**

**-కేక్ కట్ చేసి ఆత్మీయంగా సంబరాలు జరుపుకున్న శ్రేణులు**

**-హాజరైన మండల కన్వీనర్ చలపతి రాజు, విశేష సంఖ్యలో కార్యకర్తలు**



ప్రజాభూమి ప్రతినిధి (పిచ్చాటూరు) కేవీబీ పురం

మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాలే ఊపిరిగా, జననేత వై ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నమ్మకమే ఆయుధంగా ఆవిర్భవించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పిచ్చాటూరు మండల కేంద్రంలోగురువారంఅంబరాన్నంటాయి. పార్టీ శ్రేణులు, అభిమానులు పండుగ వాతావరణంలో ఈ సంబరాలను ఘనంగా నిర్వహించారు. మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కె.వి. చలపతి రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. తొలుత పార్టీ జెండాను సగర్వంగా ఆవిష్కరించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుకుని ఒకరికొకరు ఆత్మీయంగా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మహానేత రాజన్నను, ఆయన ఆశయాలను స్మరించుకున్నారు.మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందని నాయకులు కొనియాడారు. పార్టీ స్థాపించిన నాటి నుంచి ప్రజల కోసమే పనిచేస్తూ, సంక్షేమ పథకాల అమలులో వైఎస్సార్‌సీపీ ఎవరికీ అందనంత ఎత్తులో ఉందన్నారు. భవిష్యత్తులోనూ జగనన్నకు అండగా నిలుస్తూ, పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్తా ఒక సైనికుడిలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు రమేష్ రాజు, రామచంద్ర రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తోపయ్య, సూరిబాబు రెడ్డి, చెంగల్ రాయల్ రెడ్డి, రమేష్, చంద్ర శేఖర్, వెంకటేష్, చంద్రయ్య, గోవిందస్వామి, కారణమూర్తి, యేసు, నాగరాజు, శరత్ రాఘవ రెడ్డి తదితరులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల నాయకులు, మహిళలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చంద్రగిరిలో ఘనంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..!

-- చంద్రగిరిలో పార్టీ జెండాలను ఆవిష్కరించిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి..

-- ప్రతి పంచాయతీలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న వైసీపీ శ్రేణులు..





ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి:

చంద్రగిరిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ వేడుకలు గురువారం వైభంగా జరిగాయి. ప్రతి పంచాయతీలో వైసీపీ శ్రేణులు పార్టీ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. జగనన్న నాయకత్వంలో పటిష్టంగా పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని కూటమి పార్టీలకు తెలిసేలా చేశారు. చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ముందుగా చంద్రగిరి పట్టణంలోని పార్టీ కార్యాలయం వద్దకు చేరుకున్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి స్థానికులు సాదర స్వాగతం పలికారు. అనంతరం పార్టీ కార్యాలయం ముందు దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పార్టీ మండల అధ్యక్షుడు కొటాల చంద్రశేఖర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఒంటి శివశంకర్ రెడ్డిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి పార్టీ నాయకులతో కలసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉద్యమాల నుంచి పుట్టిన పార్టీ కనుక ఎన్ని రకాలుగా భయపెట్టాలని, ఎంత మంది ప్రయత్నించినా సరే ఆ పార్టీలో ఉన్న క్యాడర్ ను భయపెట్టలేరన్నారు. రాజకీయాల్లో ప్రతి ఒక్కరు అధికారం కోసం పార్టీలు పెడతారని, జగనన్న మాత్రం ప్రజలకు మంచి చేయాలని, తనను నమ్ముకున్న కార్యకర్తలకు నేనున్నాను అన్న భరోసా కల్పించడం కోసం ఢిల్లీ పెద్దలు అందరూ ఏకమైనా, రాష్ట్రంలో అధికార పార్టీ వేధింపులకు గురి చేస్తున్నా ఏ మాత్రం లెక్క చేయకుండా 15సంవత్సరాల క్రితం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని పుట్టించారన్నారు. ఆ పార్టీ పుట్టినప్పటి నుంచి పోరాటాలతో పైకి లేచిందని, దేశ రాజకీయాల్లో కనివినీ ఎరుగని రీతిలో విజయాలను సొంతం చేసుకుని దేశం మొత్తం తనవైపు చూసేలా చేసిన ఏకైక పార్టీ కూడా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్న నిజాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. అన్ని ప్రాంతీయ పార్టీలకు ఎవరో ఒక గాడ్ ఫాదర్ వుంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ప్రజలే పట్టుకొమ్మలుగా నిలబడ్డారని, పేదల కోసం పార్టీ మరొక్కసారి అధికారం చేపడుతుందని, సువర్ణపాలనను ప్రజల చెంతకు చేరుస్తుందన్నారు. అప్పటి వరకు రాజీలేని పోరాటం చేస్తూనే ఉంటామని, అందుకు జగనన్నను ఆదర్శంగా తీసుకుంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో యారాసి చంద్రశేఖర్ రెడ్డి,బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి,మస్తాన్,మాధవరెడ్డి,కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి,నవీన్ కుమార్ రెడ్డి ,అగరాల భాస్కర్ రెడ్డి,పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి, సిద్ధిక్ భాష,సూరి,కోలా అనిల్,వేణుగోపాల్ రెడ్డి,ఆయా మండలాల పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏర్పేడు లో ఘనంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ????

ప్రజా భూమి ప్రతినిధి: ఏర్పేడు

తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 15 వసంతాలు పూర్తిచేసుకుని,16వ వసంతంలోకి అడుగు పెట్టిన సందర్భంగా...పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వై.యస్.జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మరియు శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు శ్రీ బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పేడు మండల పార్టీ అధ్యక్షుడు కూనాటి రమణయ్య యాదవ్, మండల ఇంచార్జి గున్నేరి కిషోర్ రెడ్డి నేతృత్వంలో మండలం సర్పంచుల సంఘం అధ్యక్షుడు నల్లపాలెం శివయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఏర్పేడులో వైయస్సార్ విగ్రహం వద్ద కేక్ కటింగ్ మరియు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఏర్పేడు లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేకు కట్ చేసి పంచి పెట్టారు.



మహిళలకు చీరలు పంపిణీ: వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏర్పేడులో మాజీ ఎమ్మెల్యే మహిళలకు 200 చీరలు అందజేశారు. ఆ చీరలను మండల పార్టీ నాయకులు మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు నల్లపాలెం శివయ్య మాట్లాడుతూ... వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమం కోసం ఆవిర్భవించిందని... 15 ఏళ్ల ప్రస్థానంలో పార్టీ అధినేత శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్నో పోరాటాలు, మరెన్నో ఆటుపోట్లను ఎదుర్కొని రాష్ట్ర చరిత్రను తిరగరాసే రీతిలో 2019 సార్వత్రిక ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసి ప్రజాబలంతో 151 స్థానాలను కైవసం చేసుకుని 5ఏళ్లు అధికారం చేపట్టి ముఖ్యమంత్రి గా శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జనరంజక పాలన అందించారని గుర్తు చేసుకున్నారు. పేదల పక్షాన మరింత బలంగా నిలబడి పోరాడుతామని, రానున్న ఎన్నికల్లో మళ్ళీ రాష్ట్ర ప్రజల ఆమోదంతో అధికారం చేపట్టి మళ్ళీ పేదల ప్రభుత్వాన్ని స్థాపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏర్పేడు సింగిల్విండో మాజీ చైర్మన్ తాళ్ళపాక నాగార్జున రెడ్డి, మండల వైస్ ఎంపీపీ జనార్ధన్ రెడ్డి, బూత్ కమిటీ నియోజకవర్గం ఇంచార్జీ బత్తి శెట్టి, సర్పంచులు మోహన్ రెడ్డి, చింత బాలప్రసాద్ యాదవ్, రాజేశ్వరి, నారాయణ, కందాటి ప్రభాకర్ రెడ్డి, కరిముల్లా, మండల మహిళా అధ్యక్షురాలు నాగమణి, ఏర్పేడు గ్రామ సంఘం అధ్యక్షుడు జల్లి రమణయ్య యాదవ్, వేణుగోపాల్ రెడ్డి, లోకనాధ రెడ్డి , బిల్లు రాంబతెయ్య, జల్లి చెంచుబాబు, అక్కుపల్లి మధుయాదవ్. నల్లపాలెం సాంబయ్య, నాగరాజు, అంజిమేడు శివ, షన్ముగం,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, మహిళలు , అనుబంధ విభాగ సభ్యులు పాల్గొన్నారు.

# అపోలో నర్సింగ్ కాలేజీలో ఫ్రెషర్స్ డే వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి, చిత్తూరు




చిత్తూరు పట్టణం మురకంబట్టులోని ది అపోలో యూనివర్సిటీ పరిధిలోని అపోలో కాలేజ్ ఆఫ్ నర్సింగ్ లో ఫ్రెషర్స్ డే (కాలేజ్ డే) వేడుకలు గురువారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. కొత్తగా చేరిన విద్యార్థులను ఆత్మీయంగా ఆహ్వానిస్తూ, వారి ప్రతిభను ప్రోత్సహించేందుకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. అధ్యాపకులు, విద్యార్థులు, అతిథులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలకు ప్రత్యేక శోభ తీసుకొచ్చారు.ముఖ్య అతిథిగా హాజరైన ట్రెయిన్డ్ నర్సెస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ బ్రాంచ్ అధ్యక్షురాలు డి. ఉషా పన్నగ వేణి మాట్లాడుతూ, నర్సింగ్ వృత్తి సమాజానికి అత్యంత అవసరమైన సేవా రంగమని పేర్కొన్నారు. నర్సింగ్ విద్యార్థులు కేవలం నైపుణ్యంతోనే కాకుండా సేవాభావం, కరుణ, బాధ్యతతో కూడిన మనసును పెంపొందించుకోవాలని సూచించారు. అపోలో వంటి అత్యున్నత నర్సింగ్ విద్యాసంస్థలో చదువుతున్న విద్యార్థులు భవిష్యత్తులో ఉత్తమ నర్సింగ్ నిపుణులుగా ఎదిగి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు.గ్రూప్ ఆఫ్ నర్సింగ్ ఎడ్యుకేషన్ (ఏహెచ్ఈటి) డీన్ డాక్టర్ మాలా తాయుమానవన్ మాట్లాడుతూ, నర్సింగ్ విద్యలో నైపుణ్యం, పరిశోధనాత్మక దృక్పథం, సేవా మనోభావం ఎంతో ముఖ్యమని వివరించారు. విద్యార్థులు నిరంతరం నేర్చుకుంటూ తమ వృత్తిలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు.యూనిట్ హెడ్ బాలరాజ్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా నర్సింగ్ రంగంలో అవకాశాలు విస్తృతంగా ఉన్నాయని తెలిపారు. ప్రపంచంలో సుమారు 29 మిలియన్ల నర్సులు అవసరం ఉండగా, సుమారు 9 మిలియన్ల కొరత ఉందన్నారు. సాధారణంగా ఆరు నుంచి ఏడు మందికి ఒక నర్సు ఉండాల్సి ఉండగా, భారత్‌లో దాదాపు 300 మందికి ఒక నర్సు కూడా లేని పరిస్థితి ఉందని పేర్కొన్నారు. దేశంలో నర్సుల కొరత సుమారు 50 శాతం ఉందని, కాబట్టి నర్సింగ్ విద్యార్థులకు భవిష్యత్తులో మంచి అవకాశాలు ఎదురుచూస్తున్నాయని చెప్పారు. నర్సులు తమ విధులను కరుణ, ప్రేమ, బాధ్యతతో నిర్వహించినప్పుడు సమాజంలో విశ్వాసం మరింత పెరుగుతుందని వివరించారు.అపోలో నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ టి. జయంతి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో కొత్తగా చేరిన విద్యార్థులకు స్వాగతం పలికారు. నర్సింగ్ విద్యలో అపోలో సంస్థ అందిస్తున్న ఆధునిక సదుపాయాలు, నాణ్యమైన శిక్షణ, క్లినికల్ అనుభవం విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎఐఎంఎస్ఆర్ డీన్ డాక్టర్ అల్ఫ్రెడ్ జె. అగస్టీన్, అసోసియేట్ డీన్ డాక్టర్ రమ్యా రామకృష్ణన్, నర్సింగ్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జింటో మాథ్యూ, అరగొండ అపోలో నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. లోకేశ్వరి, వేలూరు సిఎంసి కాలేజీ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ నిర్మలా మార్గరెట్ పి తదితరులు పాల్గొన్నారు.కొత్తగా చేరిన విద్యార్థులు కలసికట్టుగా కార్యక్రమానికి ప్రదర్శనగా రావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వారు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, వినోదాత్మక ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. కొత్త విద్యార్థుల ఉత్సాహంతో సాగిన ఈ ఫ్రెషర్స్ డే వేడుకలు కళాశాల ప్రాంగణంలో సందడి వాతావరణాన్ని సృష్టించాయి.



## కిశోర బాలికలు హెచ్ పి వి వ్యాక్సిన్ వేయించుకోవాలి

**కమ్మపల్లి పీహెచ్సీలో బాలికలకు హెచ్పీవీ వ్యాక్సి నేషన్ కార్యక్రమం ప్రారంభం.**

ప్రజాభూమి ప్రతినిధి,రామచంద్రపురం



కిశోర బాలికలు, 14 నుంచి 15 సంవత్సరాల వయస్సు వున్న ప్రతి బాలిక హెచ్పీవీ (యూమన్ ఫపిలోమా వైరస్) వ్యాక్సిన్ వేయించుకోవాలని రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ ఎన్ మురళీమోహన్ ( చిన్న బాబు ) కోరారు. గురువారం రామచంద్రపురం మండలం కమ్మపల్లి పీహెచ్సీలో రాష్ట్ర ఎంఎస్ఎమ్ఈ డైరెక్టర్ ఎన్ మురళీమోహన్ ( చిన్న బాబు ) ఈ వ్యాక్సి నేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భస్థ క్యాన్సర్ ముందస్తు నివారణకు కేంద్ర ప్రభుత్వ చొరవతో మూడు నెలల పాటు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. బాలికలు ఈ వ్యాక్సిన్ తీసుకోవడంతో జీవితాంతం గర్భస్థ క్యాన్సర్ నుంచి ఉపశమనం పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కమ్మపల్లి పీహెచ్సీ డాక్టర్ చత్ర ప్రకాశ్ రెడ్డి, డాక్టర్ మురళీకృష్ణ వైద్య సిబ్బంది రమేష్ బాబు, ప్రమీల, సుబ్రహ్మణ్యం, పి జయలక్ష్మి, ఆరోగ్య కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## జిల్లాలో గృహ అవసరాల గ్యాస్ సరఫరాకు సంబంధించి ఎలాంటి వదంతులు నమ్మవద్దు

**జిల్లాలో గ్యాస్ నిల్వలు తగినంతగా నిల్వ ఉన్నాయి: జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు**

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.




: ఇరాన్ ఇజ్రాయిల్ యుద్ధ ప్రభావం వలన గృహ అవసరాలకు సంబంధించిన గ్యాస్ నిల్వలు కొరత విషయంలో ఎలాంటి వదంతులు నమ్మవద్దని జిల్లాలో తగినంతగా గ్యాస్ నిల్వలు ఉన్నాయని జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నందు జిల్లాలోని గ్యాస్ ఏజెన్సీల తో గ్యాస్ నిల్వల పై జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. ఇరాన్ ఇజ్రాయిల్ యుద్ధ ప్రభావం వలన గృహ అవసరాలకు సంబంధించిన గ్యాస్ నిల్వలు కొరతకు ఎలాంటి వదంతులు నమ్మవద్దని తగినంతగా గ్యాస్ నిల్వలు ఉన్నాయని తెలిపారు. జిల్లాలో గ్యాస్ సరఫరా సజావుగా అందరికీ చేయడం జరుగుతుందని అన్నారు. గృహ అవసరాలకు గ్యాస్ సరఫరా లో ఎటువంటి అంతరాయం కలగకుండా చూడాలని గ్యాస్ ఏజెన్సీల యాజమాన్యాలను ఆదేశించారు. గృహ అవసరాల తో పాటు వసతి గృహాలకు తగినంత గ్యాస్ సరఫరా ఉండేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శేషాచలం రాజు,డిప్యూటీ తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.


## రూర్బన్ పంచాయతీలలో ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి - డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

ప్రజా భూమి, కడప సిటీ:

మున్సిపాలిటీలు తరహాలో పారిశుద్ధ్యం,త్రాగునీరు,వీధి దీపాలు తదితర మౌలిక వసతులు కల్పించేటందుకు పదివేలకు పైగా జనాభా వుండి,కోటి రూపాయలకు పైగా ఆదాయం ఉన్న 359 గ్రామపంచాయతీలను రూర్బన్ పంచాయతీలుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం హాస్యాస్పదమని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ఎద్దేవా చేశారు.అమ్మకు అన్నం పెట్టని ప్రబుద్ధుడు పిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తా అన్నట్లుంది కూటమి ప్రభుత్వ వాలకం అని తులసి రెడ్డి అన్నారు.ఇప్పటికే ఉన్న మునిసిపాలిటీలలో పారిశుధ్యం, త్రాగునీరు, వీధి దీపాలు తదితర మౌలిక వసతుల కల్పన,నిర్వహణ అధ్వాన్నంగా ఉంది.ఈ నేపథ్యంలో అదనంగా 359 గ్రామపంచాయతీలను రూర్బన్ పంచాయతీలు గా ప్రకటించడం హాస్యాస్పదమన్నారు.తాటి చెట్టు ఎందుకు ఎక్కావు అంటే దూడ గడ్డి కోసం అన్నట్లు ఉంది కూటమి ప్రభుత్వ వైఖరి అని తులసి రెడ్డి ధ్వజమెత్తారు.

## వి.హెచ్.పి. జిల్లా ప్రధాన కార్యదర్శిగా శ్రీనాథ్ రెడ్డి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



విశ్వహిందూ పరిషత్ శ్రీ సత్య సాయి జిల్లా ప్రధాన కార్యదర్శిగా గంగిరెడ్డి శ్రీనాథ్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్రీయ హిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు ప్రదీప్ కుమార్ ఆయనకు నియామక ఉత్తర్వులు పంపారు. ఈ సందర్భంగా శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా హిందూ ధర్మం పరిరక్షణ కోసం తన వంతు ఎంతగానో కృషి చేశానని, తన కష్టానికి ఫలితంగా నూతనంగా జిల్లా హిందూ పరిషత్ ప్రధాన కార్యదర్శిగా నియమించడం జరిగిందని తెలిపారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్రీయ కమిటీ సభ్యులు, జిల్లా సభ్యులకు శ్రీనాథ్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. హిందూ ధర్మం పరిరక్షణ కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు, ధర్మ పరిరక్షణ, సనాతన ధర్మం పరిరక్షణ లక్ష్యంగా అందరి సహకారంతో పనిచేస్తానన్నారు.

## అధికారం ఉన్నా లేకున్నా ప్రజల పక్షాన నిలబడిన నాయకుడు వైయస్ జగన్

**-వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జెండా ఆవిష్కరించిన మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి**

ప్రజాభూమి,పులివెందుల టౌన్



పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండల కేంద్రంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పూలమాల వేసే కార్యక్రమాన్ని సింహాద్రిపురం మండలం అధ్యక్షుడు దేవిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, రామ్మోహన్ రెడ్డి,లువైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం 16 కేజీల కేకులు కట్ చేసి ఆవిర్భావ దినోత్సవ వేడుక లు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దేవి రెడ్డి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి, అవినాష్ రెడ్డి ల ఆదేశాల మేరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు.గత 15 ఏళ్లుగా, అధికారం ఉన్నా లేకున్నా, ప్రజల పక్షంలో పోరాటం కొనసాగిస్తూ, రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్న నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. కూటమి నాయకులు చెప్పిన అబద్ధా లతో ప్రజలు మోసపోయారన్నారు.కేంద్రం ఇచ్చిన అప్పులన్నీ ఏమై పోతున్నాయో తెలియడం లేదు అన్నారు. ఇంత దరిద్రమైన ప్రభుత్వం ఇంతకు ముందు రాలేదు, భవిష్యత్తులో కూడా రాదు, భగవంతుడే ఈ రాష్ట్రాన్ని కాపాడాలన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు రిషికేశవరెడ్డి, తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీకోదండరామస్వామి బ్రహ్మోత్సవాల బుక్‌లెట్ ఆవిష్కరించిన టిటిడి ఈవో

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

తిరుపతిలోని శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల బుక్‌లెట్‌ను టిటిడి ఈవో శ్రీ ఎం.రవిచంద్ర గురువారం ఆవిష్కరించారు. టిటిడి నివాస గృహంలోని ఈవో చాంబర్‌లో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, మార్చి 17 నుండి 25వ తేదీ వరకు శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా మార్చి 16న అంకురార్పణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని చెప్పారు.అలాగే, మార్చి 19న ఉగాది ఆస్థానం, మార్చి 27 నుండి 29వ తేదీ వరకు శ్రీరామనవమి ఉత్సవాలు, మార్చి 30 నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు తెప్పోత్సవాలు నిర్వహించనున్నట్లు ఈవో వెల్లడించారు. భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి స్వామి, అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఈ సందర్భంగా ఈవో కోరారు.అంతకుముందు ఆలయ అర్చకులు టిటిడి ఈవో కు వేదాశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, ఆలయ సిబ్బంది , అర్చకులు పాల్గొన్నారు.

## 15న మూర్ఛవ్యాధి చికిత్సా శిబిరం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీ ఆదివారం ఉచిత మూర్ఛ వ్యాధి చికిత్సా శిబిరం నిర్వహిస్తున్నట్లు జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులు డాక్టర్ ఈటి రామ్మూర్తి, రామకృష్ణ తెలిపారు. ఉదయం 10 గంటలకు స్థానిక ఆర్పీజిటీ రహదారిలో ఉన్న అల్ హిలాల్ పాఠశాల ఆవరణలో ఈ శిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు. మూర్ఛ వ్యాధిగ్రస్తులు ఈ అవకాశాన్ని మూర్ఛ రోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## కొట్నూరు చెరువులోకి దూసుకెళ్లిన లారీ

**-బ్రేక్ ఫెయిల్ కావడమే కారణం -తప్పిన పెను ప్రమాదం**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలోని కొట్నూరు చెరువు కట్టపై గురువారం జరిగిన ప్రమాదంలో ఒక లారీ చెరువులోకి దూసుకెళ్లింది. లారీకి అకస్మాత్తుగా బ్రేక్ ఫెయిల్ కావడంతో వాహనం అదుపు తప్పి చెరువులోకి దూసుకెళ్లిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. అయితే డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించడంతో పెద్ద ప్రమాదం తప్పింది. స్థానికుల సమాచారం మేరకు లారీ చెరువు కట్టపై వెళ్తుండగా ఒక్కసారిగా బ్రేకులు పనిచేయలేదు. దీంతో డ్రైవర్ నియంత్రణ కోల్పోయిన లారీ నేరుగా చెరువు వైపు దూసుకెళ్లింది. ప్రమాదాన్ని గుర్తించిన డ్రైవర్ వెంటనే వాహనం నుంచి బయటకు దూకి సురక్షితంగా బయటపడ్డాడు. ఘటనను గమనించిన స్థానికులు వెంటనే అక్కడికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అదృష్టవశాత్తు ఈ ప్రమాదంలో ఎవరూ గాయపడకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. చెరువులోకి వెళ్లిన లారీని బయటకు తీయడానికి చర్యలు చేపట్టారు. ఈ ఘటనతో కొంతసేపు చెరువు కట్ట పరిసరాల్లో ఆందోళన నెలకొంది. అయితే ప్రాణనష్టం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

## లింగ వివక్షత,ఆరోగ్యం,న్యూట్రిషన్ పై వెలుగు కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం..!

ప్రజా భూమి ప్రతినిధి ,చంద్రగిరి:



పాకాల మండలం లో స్థానిక వెలుగు కార్యాలయంలో లింగ వివక్షత,ఆరోగ్యం,న్యూట్రిషన్ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఏ.పి.ఎం రావెమ్మాహన్, డిప్యూటీ ఎంపీడీఓ శశిరేఖ,ఏపీఓ ఆశారాణి,ఐసిడిఎస్ సూపర్వైజర్ ల ఆధ్వర్యంలో గురువారం ఆశావర్కర్లుకు, ఏఎన్ఎం, విఓ,విసి, విఓఎ,ఎస్ఏసి, సంఘమిత్రలకు నిర్వహించారు. ఈసందర్భంగా ఏపిఎం రామ్మోహన్ మాట్లాడుతూ సమాజంలో లింగఅసమానతలను తిప్పికొట్టేందుకు లింగ పక్షపాతం లేని,ఆరోగ్య సంరక్షణను ప్రోత్సహించాలని పాకాల మండల ఏ.పీ.ఎం రామ్మోహన్ చెప్పారు.ఏపీవో ఆశారాణి మాట్లాడుతూ రాజకీయ, నిర్మాణ,సాంస్కృతిక, ఆరోగ్య సంరక్షణ స్థాయిలలో మార్పులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని తెలియజేశారు.డిప్యూటీ ఎంపీడీవో శశిరేఖ మాట్లాడుతూ లింగ సమానత్వం సాధించడం అంటే మహిళల ఆరోగ్యం మరియు పోషకాహారాన్ని మెరుగుపరచడం కూడా ఒక భాగంఅనిపేర్కొన్నారు.నాణ్యమైన నిద్ర,తగినంత శారీరక శ్రమ,బలవర్ధక ఆహారం,స్వీయ నమ్మకంతో జీవించడం వంటివి మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయన్నారు.మహిళలకు విద్య, ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా నిర్ణయాధికారం పెంచడం.గర్భిణీలు, బాలింతలకు అవసరమైన ఐరన్ మరియు ఇతర పోషకాల పై అవగాహన కల్పించాలని తెలియజేసారు. కార్యక్రమంలో అంగన్వాడీలు, సంఘమిత్రాలు, ఆశాలు, వివోలు తదితరులు పాల్గొన్నారు.

## శనివారం నుండి బ్రిడ్జ్ కోర్సులు

**ప్రేరణాత్మక సందేశం ఇవ్వనున్న జిల్లా కలెక్టర్.**

**మచిలీపట్నం ప్రజా భూమి ప్రత్యేక ప్రతినిధి.**

జిల్లా కలెక్టర్ పీకే బాలాజీ శనివారం ఉదయం 10:00 గంటలకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల లోని 9వ తరగతి విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు, ప్రధానోపాధ్యాయులకు, నేడు అనగా శుక్రవారం నుండి ప్రారంభిస్తున్న పదో తరగతి బ్రిడ్జి కోర్స్ శిక్షణ తరగతుల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహిస్తారు. కాబట్టి యావన్మంది పాల్గొని వారి అమూల్య ప్రేరణాత్మక సందేశం వినాలని ఆదేశించడం జరిగింది. కావున జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు, ఉప విద్యాశాఖ అధికారులు పై కార్యక్రమంలో తొమ్మిదో తరగతి విద్యార్థులను వారి తల్లిదండ్రులను తప్పక పాల్గొనే విధంగా ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశించారు.

## శభాష్ దుర్గేష్ కీప్ ఇట్ అప్

**పర్యాటక మంత్రి కందుల దుర్గేష్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రశంసలు**

**ముంబయి పర్యటనలో క్రియాశీలకంగా వ్యవహరించి ప్రతిష్టాత్మక సంస్థతో ఎంఒయూ కుదుర్చుకున్నందుకు మంత్రి దుర్గేష్ కు ప్రత్యేక అభినందనలు**

**అమరావతిలో 'క్రియేటివ్ సిటీ' ఏర్పాటుకు ముందడుగు**



**అమరావతి ప్రజా భూమి ప్రతినిధి**

వెలగపూడి సచివాలయంలో జరుగుతున్న కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో భాగంగా పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ పనితీరును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా అభినందించారు. ముంబయి పర్యటనలో రాష్ట్ర పర్యాటక రంగ ప్రగతి కోసం మంత్రి కందుల దుర్గేష్ చూపిన చొరవను కొనియాడుతూ, "శభాష్ దుర్గేష్.. వెల్ డన్, కీప్ ఇట్ అప్" అంటూ ప్రశంసలు కురిపించారు.వివరాల్లోకి వెళ్తే ముంబైలోని బాంబే ఎగ్జిబిషన్ సెంటర్‌లో జరిగిన 24వ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ అమ్యూజ్‌మెంట్ పార్క్స్ అండ్ ఇండస్ట్రీస్ ([illegible]) ఎక్స్‌పోలో పాల్గొన్న విశేషాలను మంత్రి కందుల దుర్గేష్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి వివరించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగానికి కల్పించిన పారిశ్రామిక హోదా, నూతన పర్యాటక పాలసీ 2024–29, ఇన్వెస్టర్లకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలపై జాతీయ, అంతర్జాతీయ ప్రతినిధులకు సమగ్రంగా వివరించానని తెలిపారు. ఈ క్రమంలో ప్రముఖ సంస్థ 'మెసెర్స్ మోడర్న్ మస్తీ ప్రైవేట్ లిమిటెడ్' ప్రతినిధులు ఏపీ పర్యాటక రంగ పురోగతి పట్ల ఆకర్షితులై విశాఖపట్నంలో రూ. 100 కోట్లతో అమ్యూజ్‌మెంట్ పార్క్ ఏర్పాటు చేసేందుకు అప్పటికప్పుడు అక్కడే ఎంఓయూ (వీశిఖ) కుదుర్చుకున్నారని మంత్రి దుర్గేష్ తెలిపారు.సినిమా రంగం మరియు స్కిల్ డెవలప్‌మెంట్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఋూ×) వినియోగంపై 'యూరోస్' (జుతీశం) సంస్థ ప్రతినిధులతో చర్చలు జరిపానన్నారు. ఈ సంస్థ ప్రతినిధులు త్వరలోనే ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించనున్నట్లు మంత్రి దుర్గేష్ వెల్లడించారు. ఇప్పటికే ఒక పర్యాయం వీరితో సీఎం చంద్రబాబు నాయుడు చర్చించినట్లు గుర్తు చేశారు.

## ప్రజా ప్రతినిధుల ద్వారా లబ్ధిదారులకు సంక్షేమ లేఖలు

**పెట్టుబడుల గురించి ఆలోచించినట్టే... పేదల గురించీ ఆలోచించాలి**

**వేధింపులు లేకుండా పన్నుల వసూళ్లు పెరగాలి**

**ఏపీలో పనులు చేస్తూ... వేరే రాష్ట్రాల్లో పన్నులు కడతామంటే ఎలా...?**

**విద్యార్థులకు గుర్తుండిపోయేలా యూనివర్శిటీల్లో స్నాతకోత్సవాలు**

**6వ జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు**

**ప్రజా భూమి ప్రతినిధి,అమరావతి:**




రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అందిస్తోందని... ఆ పథకాలకు సంబంధించిన ఓనర్షిప్ తీసుకోవాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధుల మీద ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ మేరకు వివిధ పథకాల లబ్దిదారులకు ప్రజా ప్రతినిధుల ద్వారా సంక్షేమ లేఖలు అందించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. 6వ జిల్లా కలెక్టర్ల సమావేశం రెండో రోజున సూపర్ సిక్స్, సంక్షేమం, ఆదాయార్జన శాఖలు, విద్య, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలపై సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..." సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి ప్రతి లబ్దిదారునికి ప్రభుత్వం తరపున లేఖను అందించేలా చర్యలు తీసుకోవాలి. ప్రతీ లబ్దిదారుకూ ప్రతీ నెలా ఏం లబ్ది కలిగిందో తెలిసేలా చేయాలి. ఏ కుటుంబానికి ఏం లబ్ది కలిగిందో తెలిస్తే అంతా పారదర్శకంగా ఉంటుంది. ప్రభుత్వం అందించే పెన్షన్, ఉచిత సిలెండర్, తల్లికి వందనం, ఫీజు రీయింబర్సుమెంట్ లాంటివి లబ్దిదారులకు తెలియాలి. పథకం అమలు చేసే ముందు... లబ్దిదారుని ఖాతాలో డబ్బులు జమ చేసే ముందు ప్రతి లబ్దిదారు కుటుంబానికి సంక్షేమ లేఖలు అందేలా చూడాలి. దీపం 2.0 పథకానికి డిజిటల్ ఓచర్ జారీ చేసే అంశాన్ని పరిశీలించాలి. డీబీటీ పథకాల్లో ప్రోగ్రామబుల్ వోచర్లను లబ్దిదారులకు ఇస్తే వారు వినియోగించుకుంటారు. మార్చి 9 నాటికి 50.45 కోట్ల ప్రయాణాలను మహిళలు చేశారు. రూ.1775 కోట్లను ప్రభుత్వం ఆర్టీసీకి రీయింబర్సు చేసింది. డ్వాక్రా, మెప్మా సంఘాల సేవల్ని వినియోగించుకుని పీ4 సహా జీరో పావర్టీ కార్యక్రమాన్ని సమర్ధవంతంగా చేపట్టాలి. కుటుంబ సాధికారిత సాధించేలా చర్యలు తీసుకోవాలి. సంపద సృష్టితో పాటు ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందేలా చూడాలి. సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి క్యాలెండర్ విడుదల చేస్తాం. అన్నదాత సుఖీభవ ద్వారా రేపు మూడో విడత నిధులు విడుదల చేస్తున్నాం. అన్నా క్యాంటీన్ల ద్వారా 7.50 కోట్ల భోజనాలు ఇప్పటి వరకూ పేదలకు అందించగలిగాం. అంగన్ వాడీ, ఆశాలకు గ్రాట్యూటీ అమలు చేస్తున్నాం. రూ. వెయ్యి కోట్లతో రోడ్ల మరమ్మత్తులు చేపట్టాం. పల్లె పండుగ కింద గ్రామీణ ప్రాంతాల్లో రూ.4 వేల కోట్ల వ్యయం చేశాం. సంక్షేమ పథకాలు లాస్ట్ మైల్ డెలివరికి చేరడమనేది లక్ష్యంగా కలెక్టర్లు పనిచేయాలి. సంక్షేమం, అభివృద్ధి సమతూకంగా జిల్లా కలెక్టర్లు పని చేయాలి. ప్రతీ ఒక్కరికీ ఇంటి స్థలం లేదా ఇంటిని మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలి. ఉగాదికి 2.50 లక్షల మందికి సామూహిక గృహప్రవేశాల కార్యక్రమాన్ని నిర్వహిస్తాం. ప్రతీ ఇంటికీ జేజేఎం కింద తాగునీటి కుళాయి ఇస్తాం... ప్రతి ఇంటికి ఇంటర్నెట్ అందేలా చర్యలు తీసుకుంటాం. సాలిడ్, లిక్విడ్ మేనేజ్మెంట్ ద్వారా గ్రామాలు పరిశుభ్రంగా ఉంచాలి. నెట్ జీరో కాన్సెప్టుగా ఘన వ్యర్థాలను వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లకు తరలించాలి. తడి వ్యర్థాలను కాంపోస్టు తయారు చేసేందుకు మళ్లించాలి. 500 పాఠశాలల్లో నెట్ జీరో కాన్సెప్టులో కిచెన్ గార్డెన్, బయోడైవర్సిటీలో భాగస్వాములను చేయాలి. వీ బీజీ రామ్ జీ కింద రూ.9773 కోట్లు ఏపీకి కేటాయించారు. ఇప్పుడు ఈ పథకం డిమాండ్ డ్రివెన్ కాదు... దీనికి అనుగుణంగా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి. పెట్టుడులు గురించి ఎలా ఆలోచిస్తున్నామో... పేదలకు అందించే సంక్షేమం గురించి... వారికి కల్పించే సాధికారత గురించీ కలెక్టర్లు ఆలోచించాలి"అని సీఎం చంద్రబాబు సూచించారు.

**ప్రతి రంగంలో వృద్ధి సాధించి జీఎస్డీపీ లక్ష్యాన్ని చేరుకోవాలి:**"పన్ను ఎగవేతలు లేకుండా పటిష్టమైన కార్యాచరణ చేపట్టాలి. ఇండస్ట్రీ, సర్వీస్ సెక్టార్ అభివృద్ధి జరిగితే... ప్రభుత్వానికి పెద్ద ఎత్తున వస్తుంది. ప్రతీ రంగంలోనూ వృద్ధి సాధించటం ద్వారా జీఎస్డీపీ లక్ష్యాన్ని చేరుకోవాలి. కొందరు కాంట్రాక్టర్లు తమ కార్యాలయాలు వేరే రాష్ట్రాల్లో పెట్టుకున్నారు... పనులు మాత్రం మన రాష్ట్రంలో చేస్తున్నారు. టెండర్లు, వర్క్ ఆర్డర్లలోని కాంట్రాక్టర్ల నుంచి ఆదాయం రావటం లేదు. ఇది సరి కాదు. జాతీయ రహదారులు, రైల్వేలు, ఇతర ప్రాజెక్టుల పనుల్లో కాంట్రాక్టర్లు చెల్లించే పన్నులు మన రాష్ట్రంలో చెల్లించేలా చూడాలి. పన్ను వసూళ్ల విషయంలో అనవసరపు వేధింపులు వద్దు. పన్ను ఎగవేతలు ఉండకూడదు. పన్నుల పరిధిలో ఉన్నవారు తప్పించుకోవడానికి వీల్లేదు... పన్నులు చెల్లించేలా చూడాలి. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వినియోగించి పన్ను ఎగవేతకు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలి. పాఠ్యాంశాల్లో కాలానుగుణంగా మార్పులు రావాలి. ప్రస్తుత అవసరాలు, అభివృద్ధికి అనుగుణంగా పాఠ్యాంశాలు ఉండాలి. చీజజు=ు సహా వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థలను, విశ్వవిద్యాలయాలను సంప్రదించి అధ్యయనం చేయాలి. వయోజన విద్యకు సంబంధించి అక్షరాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించటంలో కలెక్టర్లు పూర్తి శ్రద్ధ పెట్టాలి. జాతీయ స్థాయి విద్యా సంస్థలు అనుసరిస్తున్న పాఠ్యాంశాలు... మన విశ్వవిద్యాలయాల్లో బోధిస్తున్న పాఠ్యాంశాలను సమీక్షించాలి. జాతీయ, అంతర్జాతీయ విద్యాబోధన ప్రమాణాల్లో ఎక్కడున్నామనేది అధ్యయనం చేయాలి. తమిళనాడు, కర్ణాటక, ఏపీ రాష్ట్రాలు ఉన్నత విద్యలో అగ్రస్థానంలో ఉన్నాయి. గత పాలనలో టీచర్లను కూడా రిక్రూట్ చేయలేకపోయారు. స్కిల్ డెవలప్మెంట్ ను రీస్ట్రక్చర్ చేసి... ఉద్యోగావకాశాలు లభించేలా చర్యలు చేపట్టాలి. స్నాతకోత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి. విదేశాల్లో దీనిని అపురూపమైన ఘట్టంగా నిర్వహిస్తారు. విద్యార్థులకు చిరస్థాయిగా గుర్తుండి పోయేలా విశ్వవిద్యాలయాల్లో కాన్వోకేషన్ ప్రక్రియ జరగాలి. ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత విద్యా సంస్థల రేటింగ్ ఎలా ఉందో పరిశీలించాలి."అని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ నిధుల విడుదల

**– జిల్లాలో అన్నదాతల ఖాతాల్లో రూ. 67.69 కోట్లు జమ**

**– పథకం నిధులను సద్వినియోగం చేసుకోవాలి**

**– జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



అన్నదాతల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అమలుచేస్తున్న అన్నదాత సుఖీభవ–పీఎం కిసాన్ పథకం కింద మూడో విడతలో అర్హులైన ప్రతిఒక్కరికీ లబ్ధి చేకూర్చడం జరుగుతుందని.. జిల్లాలో ఈ పథకం మూడో విడత కింద రూ. 67.69 కోట్లు లబ్ధిచేకూరుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.అన్నదాత సుఖీభవ కింద ఇప్పుడు మూడో విడతలో 1,18,629 మంది లబ్ధిదారులకు రూ. 4 వేలు చొప్పున రూ. 47.45 కోట్లు లబ్ధి జరుగుతుందని.. అదేవిధంగా పీఎం కిసాన్ కింద 1,01,200 మంది లబ్ధిదారులకు రూ. 2 వేలు చొప్పున రూ. 20.24 కోట్లు జమవుతుందని వివరించారు. అన్నదాత సుఖీభవ–పీఎం కిసాన్ పథకం ద్వారా రైతులకు అందుతున్న ఆర్థిక సహాయం.. రైతుల ఆర్థిక స్థిరత్వానికి, వ్యవసాయ రంగ బలోపేతానికి దోహదం చేస్తుందన్నారు. రైతులు పంటలు వేసేనాటికి అవసరమైన పెట్టుబడి సాయం అందించడం ద్వారా అన్నదాతల క్షేమం, సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. రైతులకు రుణభారం లేకుండా చేయడంతో పాటు వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర కల్పించడంలోనూ ప్రభుత్వం కీలకంగా వ్యవహరిస్తోందని వివరించారు. వ్యవసాయ యోగ్యమైన సొంత భూమి కలిగి ఉన్న రైతు కుటుంబాలకు (భూ విస్తీర్ణంతో సంబంధం లేకుండా ) మరియు అటవీ హక్కుల గుర్తింపు భూములు సాగు చేస్తున్న రైతు కుటుంబానికి పెట్టుబడి సాయంగా సంవత్సరానికి మూడు విడతలుగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రూ.6000తో పాటు రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి రైతు కుటుంబానికి రూ. 14,000 చొప్పున మొత్తంగా అన్నదాత సుఖీభవ–పీఎం కిసాన్ కింద ఏడాదికి రూ. 20,000 చొప్పున ఆర్థిక మద్దతు కల్పిస్తున్నట్లు వివరించారు. ఈ పథకం ద్వారా అందుతున్న ఆర్థిక సహాయాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నిధులను ఖాతాల్లో జమచేసే కార్యక్రమాలు జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రతి నియోజకవర్గంలోనూ జరగనున్నాయని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

## ప్రత్తిపాడు మండలం లో పులి సంచారం.

**ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు**



కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలంలోని పలు గ్రామాల్లో పులి సంచారం ప్రజలను కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ధారపల్లి, కె. మిర్తివాడ సహా పరిసర ప్రాంతాల్లో పులి జాడలు కనిపిస్తుండటంతో స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ స్పందించారు. ప్రజలు ధైర్యంగా ఉండాలని, అదే సమయంలో అటవీశాఖ అధికారుల సూచనలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని కోరారు.ధారపల్లి, కె. మిర్తివాడ, బాన్నధార, బురదకోట, కిత్తమూరిపేట మరియు సమీప అటవీ ప్రాంతాల్లో పులి కదలికలు గుర్తించినట్లు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ తెలిపారు. పులి సంచారంపై ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, అటవీశాఖ అధికారులు నిరంతరం పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారని భరోసా ఇచ్చారు.ముందస్తు జాగ్రత్తగా ప్రజలు అత్యవసరం అయితే తప్ప ఇళ్ల నుండి బయటకు రావద్దని, ముఖ్యంగా రాత్రి సమయాల్లో ప్రయాణాలు చేయవద్దని సూచించారు. అటవీ ప్రాంతాలకు దగ్గరగా ఉండేవారు గుంపులుగా ఉండాలని, పశువుల కాపరులు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. పులిని పట్టుకునేందుకు అటవీశాఖ అన్ని చర్యలు తీసుకుంటోందని, ఎవరూ ఒంటరిగా అటవీ శివారు ప్రాంతాలకు వెళ్లవద్దని సత్యప్రభ విజ్ఞప్తి చేశారు

## తూర్పు గోదావరి జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల సరఫరా సాధారణం..

**అవసరానికి మించి గ్యాస్ బుకింగ్‌లు చేయవద్దు..**



**సోషల్ మీడియాలో వస్తున్న పుకార్లను నమ్మవద్దు...**

**జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ సరఫరా సమృద్ధిగా ఉంది**

**జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**


**ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం**

తూర్పు గోదావరి జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల సరఫరా సాధారణంగానే కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి గురువారం ఓ ప్రకటన లో తెలిపారు. జిల్లాలో ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలైన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ ద్వారా గృహ వినియోగదారులు మరియు సంక్షేమ హాస్టళ్ళు ,ఆసుపత్రులకు ప్రతిరోజూ సుమారు 11 వేల గ్యాస్ సిలిండర్లు సరఫరా అవుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో 14,829 సిలిండర్లు స్టాక్‌గా అందుబాటులో ఉన్నాయని, అలాగే ఈ మూడు సంస్థలకు గ్యాస్ సరఫరా చేసే బాటిలింగ్ ప్లాంట్ల వద్ద కూడా రెండు రోజులకు మించిన నిల్వలు ఉన్నాయని పేర్కొన్నారు.అదేవిధంగా ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల బాటిలింగ్ పాయింట్లలో కూడా నిరంతరం రీఫిల్లింగ్ జరుగుతుంది అన్నారు. ఇటీవలి రోజుల్లో సోషల్ మీడియాలో వస్తున్న వదంతుల కారణంగా కొంతమంది వినియోగదారులు ముందస్తుగా ఎక్కువగా రీఫిల్ బుకింగ్‌లు చేయడం గమనించామని తెలిపారు. దీనివల్ల కొన్నిచోట్ల డెలివరీ తాత్కాలికంగా కొద్దిగా ఆలస్యంగా జరుగుతున్నట్లు కనిపిస్తున్నప్పటికీ, జిల్లాలో గ్యాస్ సరఫరా విషయంలో ఎటువంటి అంతరాయం లేదని స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం గ్యాస్ కంపెనీలతో సమన్వయం చేసుకుంటూ పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తోందని తెలిపారు. గృహ వినియోగదారులకు వంట గ్యాస్ నిరంతరంగా అందుబాటులో ఉండేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. వాణిజ్య అవసరాలతో పోలిస్తే గృహ వినియోగదారులు, సంక్షేమ హాస్టల్లో ఆసుపత్రులుకు ప్రాధాన్యత ఇస్తూ సరఫరా కొనసాగుతోందని కలెక్టర్ తెలిపారు. కాబట్టి వినియోగదారులు అవసరానికి అనుగుణంగా మాత్రమే బుకింగ్‌లు చేసుకోవాలని, ముందస్తుగా అధికంగా బుకింగ్‌లు చేయాల్సిన అవసరం లేదని విజ్ఞప్తి చేశారు. అలాగే జిల్లాలో గ్యాస్ సరఫరాలో ఎవరికైనా సమస్యలు ఉంటే హెల్ప్ లైన్ నంబర్ 8074661259 ను సంప్రదించవచ్చని చెప్పారు.జిల్లాలో గ్యాస్ బుకింగ్‌లు, నిల్వలు మరియు సరఫరా పరిస్థితులపై ప్రతిరోజూ మీడియాకు బులెటిన్ విడుదల చేస్తున్నామని తెలిపారు. అందువల్ల ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేకుండా, ప్రభుత్వ అధికారిక మార్గాల ద్వారా విడుదలయ్యే సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.


## శ్రీరామ నామంతో పులకించిన బందరు కోట.

**కోదండ రామస్వామి ఆలయ శిఖర రాజగోపుర కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర దంపతులు.**

**మచిలీపట్నం,ప్రజాభూమిప్రతినిధి.**



శాస్త్రోక్తంగా శ్రీ హేమకోదండ రామ స్వామి ఆలయ శిలా రాజగోపుర శిఖర ప్రతిష్టా మహోత్సవం నిర్వహించారు.మంత్రి కొల్లు రవీంద్ర నీలిమ దంపతులతో అయోధ్య నుండి విచ్చేసిన పండితులు మహంతి రాజ్ నాథ్ స్వామి ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు.ప్రతిష్టా మహోత్సవానికి



కాకినాడ శ్రీపీఠం పరిపూర్ణానంద సరస్వతీ స్వామీజీ, గుడివాడ ప్రణవాశ్రమం శ్రీవిద్యాపీఠం శ్రీ స్థైర్యానంద సరస్వతీ స్వామీజీ లు హాజరై పూజా కార్యక్రమాలు పర్యవేక్షించారు.స్వామీజీలకు వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.సరయు నది పవిత్ర జలాలతో స్వామి వారికి విశేష అభిషేకాలు నిర్వహించారు.మంత్రి కొల్లు రవీంద్ర నీలిమ దంపతులు హోమ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.శిఖర ప్రతిష్ట, పూజా కార్యక్రమాలకు మచిలీపట్నం పరిసర ప్రాంతాల నుండి భారీగా భక్తులు తరలివచ్చారు.వేలాదిగా తరలివచ్చిన భక్తులకు ఆలయ నిర్వహకులు అన్నప్రసాదాలు అందించారు.ఆలయం వద్ద పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు కళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు మృతి చెందిన నాగరాజు కుటుంబానికి

## 5000ఆర్థిక సాయం అందజేసిన కొనకళ్ళ నాగరాజు

**కృష్ణా జిల్లా మచిలీపట్నం (ప్రజాభూమి) ప్రతినిధి**



కృష్ణాజిల్లా మచిలీపట్నం రూరల్ తాళ్లపాలెం పంచాయతీ జొన్నవారి మోడీ గ్రామం ప్రమాదవశాత్తు మరణించిన కొప్పినేటి నాగరాజు కుటుంబాన్ని పరామర్శించి, వారికి ఆర్థిక భరోసా కల్పించేందుకు తెలుగుదేశం పార్టీ నాయకుడు ముందుకు వచ్చారు. గురువారం తాళ్లపాలెం గ్రామంలో మృతుడి కుటుంబ సభ్యులను కలిసిన టీడీపీ నాయకుడు కొనకళ్ళ నాగరాజు, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాగరాజు మృతి ఆ కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. తక్షణ సహాయం కింద తన వంతుగా 5,000 రూపాయల ఆర్థిక సాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. పార్టీ పరంగా, వ్యక్తిగతంగా ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మచిలీపట్నం పార్లమెంటరీ నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు ఊసల రమేష్, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు. విపత్కర సమయంలో స్పందించి సహాయం చేసిన కొనకళ్ళ నాగరాజును పలువురు అభినందించారు.

## మరువలేని మహా మనిషి కేఎన్ఆర్

**--- ప్రముఖ హైకోర్టు అడ్వకేట్ సి. శ్రీనివాస్ బాబా**



**ఘనంగా మాజీ జడ్పీ చైర్మన్ కేఎన్ఆర్ 70వ జయంతోత్సవం.**

**ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ**

బీసీ వర్గాలకు మరువలేని మహామనిషి కృష్ణాజిల్లా మాజీ జడ్పీ చైర్మన్ దివంగత కుక్కల నాగేశ్వరరావు అని ప్రముఖ హైకోర్టు న్యాయవాది, తిరుపతి తిరుమల దేవస్థాన స్టాండింగ్ కౌన్సిల్ సి శ్రీనివాస్ బాబా పేర్కొన్నారు.కృష్ణాజిల్లా మాజీ చైర్మన్ దివంగత డా. కుక్కల నాగేశ్వరరావు 70 వ జయంతోత్సవ సందర్భంగా హైకోర్టు మాజీ ఏజీపీ డొక్కు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ అట్టడుగు స్థాయి నుంచి స్వయంకృషితో అత్యున్నత స్థాయికి ఎదిగిన కె. ఎన్.ఆర్. ఎంతోమంది యువతి, యువకులకు ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు. చిరుద్యోగి గా విశాఖపట్నం వెళ్ళిన ఆయన వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే "ఎస్కే షిప్పింగ్ సంస్థ"ను స్థాపించారన్నారు. తాను ఎదగడమే కాక స్వయంకృషితో ఎదిగే అనేక మందికి ఆర్థిక, అంగ బలం, తోడ్పాటు అందించిన అద్వితీయ వ్యక్తిత్వం కె.ఎన్.ఆర్. దే అని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వీర్ల శ్రీరామ్ యాదవ్ మాట్లాడుతూ అట్టడుగు స్థాయి నుంచి అత్యున్నత స్థాయికి వ్యాపారంలో ఎదిగిన తన కులాన్ని మర్చిపోకుండా బీసీ, యాదవ సంఘ కార్యక్రమాలకు కేంద్ర బిందువుగా నిలిచారని పేర్కొన్నారు. కృష్ణాజిల్లా నుంచి విశాఖకు ఎవరు వెళ్లినా వెంటనే ఆదరించి తగిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిన మహనీయుడు కేఎన్ఆర్ అని పేర్కొన్నారు. ఒంగోలు గిత్తల పెంపకంలో ప్రత్యేక శ్రద్ధ కన పరిచే కేఎన్ఆర్ "ఉత్తమ గో సంరక్ష అవార్డు" అందుకున్నారన్నారనీ ఘన నివాళులు అర్పించారు. ఉమ్మడి కృష్ణాజిల్లా పరిషత్ చైర్మన్ గా అద్వితీయంగా పనిచేసిన కేఎన్ఆర్ దేశంలోనే కృష్ణా జిల్లాలో అభివృద్ధిలో విఅగ్రగామిగా నిలిపారని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోరిపర్తి సాంబశివ రావు, తేజా రఘునాథ్ బాబు, సాయి రవి తేజా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లపాలెం టీడీపీలో 'ప్రెసిడెంట్' లొల్లి

**అధిష్టానం జోక్యానికి కేడర్ వినతి**

**నేను అంటే నేను అంటూ వర్గపోరు.. గ్రామంలో రెండు వర్గాల పోటాపోటీ బ్యానర్లు**

**మచిలీపట్నం రూరల్ (ప్రజాభూమి ప్రతినిధి)**




తాళ్లపాలెం పంచాయతీ తెలుగుదేశం పార్టీలో అధ్యక్ష పదవి చుట్టూ ముదిరిన వివాదం ఇప్పుడు నియోజకవర్గ స్థాయిలో చర్చనీయాంశంగా మారింది. పంచాయతీ ప్రెసిడెంట్ ఎవరనే విషయంలో స్పష్టత లేకపోవడంతో, రెండు వర్గాల మధ్య నెలకొన్న విభేదాలు వీధికెక్కాయి.

**బ్యానర్ల యుద్ధం – వర్గపోరు:**గ్రామంలోని రెండు వర్గాలు తామే అధికారిక ప్రతినిధులమని చెప్పుకుంటూ పోటాపోటీగా బ్యానర్లు ఏర్పాటు చేయడం స్థానికంగా కలకలం రేపుతోంది.


కొనకళ్ళ నాగరాజు వర్గం: పంచాయతీ అధ్యక్ష బాధ్యతలు తమకే ఉన్నాయని ఒక వర్గం ధీమా వ్యక్తం చేస్తోంది.బోట్ల రాంబాబు వర్గం: పార్టీ అధిష్టానం తమనే అధ్యక్షుడిగా నియమించిందని చెబుతూ బోట్ల రాంబాబు వర్గం ప్రచారానికి దిగింది.ఈ క్రమంలో రెండు వర్గాలు పోటాపోటీగా బ్యానర్లు ఏర్పాటు చేయడంతో సామాన్య కార్యకర్తలు తీవ్ర అయోమయానికి గురవుతున్నారు.గ్రామస్థాయిలో నెలకొన్న ఈ నాయకత్వ పోరు వల్ల క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాలకు ఆటంకం కలుగుతోందని, కార్యకర్తలు చీలిపోయే ప్రమాదం ఉందని సీనియర్ నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల దిశగా పార్టీ క్యాడర్‌ను సమన్వయం చేయాల్సిన సమయంలో, ఇలాంటి అంతర్గత విభేదాలు ప్రత్యర్థి పార్టీలకు అస్త్రాలుగా మారుతున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**అధిష్టానం స్పందించాలి**:తాళ్లపాలెం పంచాయతీలో నెలకొన్న ఈ గందరగోళానికి తెరదించి, అధికారికంగా అధ్యక్షుడిని ప్రకటించాలని పార్టీ అధిష్టానాన్ని కార్యకర్తలు కోరుతున్నారు. మచిలీపట్నం నియోజకవర్గ ముఖ్య నాయకులు వెంటనే జోక్యం చేసుకుని, ఈ రెండు వర్గాలను సమన్వయం చేయకపోతే పార్టీ ప్రతిష్ట దెబ్బతినే అవకాశం ఉందని స్థానిక తెలుగు తమ్ముళ్లు హెచ్చరిస్తున్నారు.ద.

## శంఖవరంలో పర్వత సీతారత్నం కి ముద్రగడ ఘన నివాళి

**ప్రజా భూమి ప్రతినిధి శంఖవరం**

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం గ్రామానికి చెందిన పర్వత రాజబాబు



మాతృమూర్తి పర్వత సీతారత్నం ఇటీవలే స్వర్గస్తులైయ్యారు. గురువారం మాజీ మంత్రి , వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పి ఏ సి సభ్యులు ముద్రగడ పద్మనాభం ఆమె నివాసానికి వెళ్లారు. సీతారత్నం చిత్రపటానికి ముద్రగడ పద్మనాభం నివాళులర్పించి . ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.రాజబాబు ని మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తనప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at sri lakshmi narasimha artprinters, H.NO. 28-5-257,housing board colony, Anantapur-515001, Andhra Pradesh.and Published from H.NO. 28-5-257,housing board colony, ANANTAPUR-515001, Andhra Pradesh. Editor : A.RAMAMOHANREDDY.RNI NO:APTEL/2023/90641, Cell: 9502116677

ప్రజాభూమి

జనరల్ 13

శుక్రవారం 13, మార్చి 2026


## దివ్యాంగులు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలి : ఎమ్మెల్యే రోషన్ కుమార్

**ప్రజాభూమి ప్రతినిధి - చింతలపూడి**

దివ్యాంగులు తమ లక్ష్యాన్ని సాధించగలమని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం చింతలపూడి ఆర్సీఎం చర్చి వద్ద సోషల్ సర్వీస్ సెంటర్ ఏలూరు వారి ఆధ్వర్యం జరి గిన దివ్యాంగుల జిల్లా సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన శాసనసభ్యులు రోషన్ కుమార్ మాట్లాడుతూ లక్ష్య సాధనకు అవయవ లోపం అవరోధం కాదని, ఆత్మవిశ్వాసమే ఆవశ్యకమని



రోషన్ కుమార్ తెలియజేశారు. ప్రపంచంలో ఎం తోమంది అంగవైకల్యం ఉన్న స్త్రీలు,పురుషులు తమ ధృఢ సం కల్పంతో ఉన్నత శిఖరాలు అధిరోహించారని వివరించారు. కుటమీ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన వెంటనే వికలాం గుల పెన్షన్ను రెట్టింపు చేసిందని నేడు 6000, 10000, 15000 పెన్షన్ ఇచ్చే ఆదుకుంటుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో వికలాంగులందరికీ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపా యాన్ని కూడా కల్పించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. వికలాంగుల కోసం ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు, ఇతర సదుపాయాలు కల్పించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

## ఉపులగుప్తంలో వైయస్సార్సీపి ఆవిర్భావ దినోత్సవం



**ప్రజాభూమి ప్రతినిధి - ఉప్పలగుప్తం**

ఉప్పలగుప్తంలో నిర్వహించిన వైఎస్సార్ సిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న అమలాపురం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుంచే రమణారావు .జడ్పిటిసి గెడ్డం సంపత్ రావు. సర్పంచ్ల సమాఖ్య అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు. పినిపే జయరాజు. జున్నూరి వెంకటేశ్వరరావు. చీకట్ల కిషోర్. మోక శ్రీనివాసరావు. అంబిక శ్రీను. గిరిజా కుమారి. కోటుం లోవ రాజు. చిక్కం బాలసుబ్రమణ్యం, పోతుమూడి కొండబాబు పాల్గొన్నారు.

## కొల్లు వారి నూతన వధూవరులను ఆశీర్వదించిన కో ఆర్డినేటర్ డాక్టర్ శ్రీకాంత్



**ప్రజాభూమి ప్రతినిధి - ఉప్పలగుప్తం**

ఉప్పలగుప్తం మండలం,ఊర పేట కొల్లువారి వివాహ ఆహ్వాన కార్యక్రమంలో పాల్గొని నూతనవధూవ రులను ఆశీర్వదించిన అమలాపురం నియోజక వర్గం కో-ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ మరియు జెడ్పీటీసీ గెడ్డం సంపదరావు.దంగేటి రాంబాబు, కుంచె రమణారావు, పినిపే జయరాజు,మోటూరు సత్యం కాపు,అంబిక శ్రీను, కమిటీ అధ్యక్షులు దంగేటి దొరబాబు,తిరుకోటి సతీష్ , పొద్దుకు సత్యానందం, గోసంగి శంకర్, కొల్లు బాబి, మండల యువజన విభాగ అధ్యక్షులు ఒగురి విజయ్ ,కొటుం లోవరాజు , నాయకులు తదితరులు పాల్గొన్నారు,

## నేడు రైతుల ఖాతాలోకి అన్నదాత సుఖీభవ - పి యం కిసాన్ నిధులు



**ప్రజాభూమి ప్రతినిధి - తాళ్లపూడి**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ నిధులను మూడవ విడత రైతుల ఖాతాలో నేడు జమ కానున్నాయి. ఈ సందర్భంగా తాళ్లపూడి వ్యవసాయ అధికారి ఏ రుచిత మాట్లాడుతూ మండలంలో మొత్తం రెండు కోట్ల 49 లక్షల రూపాయలు రైతులు ఖాతాలో జమ కానున్నట్లు తెలిపారు.

## వార్డు అభివృద్ధికి మరో అడుగు



**ప్రజాభూమి ప్రతినిధి - ఆగిరిపల్లి**

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి గ్రామంలోని 2 వ వార్డులో సిమెంట్ రోడ్ నిర్మాణ పనులు గురువారం పూర్తి చేసినట్లు పంచాయతీరాజ్ శాఖ సహాయ ఇంజనీర్ వాసుదేవరావు తెలిపారు. ఈ సందర్భంగా వాసుదేవరావు మాట్లాడుతూ ఈ సిమెంట్ రోడ్డును 3 మీటర్ల వెడల్పు, 2శ6 మీటర్ల పొడవుతో నిర్మించామని చెప్పారు. ఈ పనులకు సుమారు రూ.10.50 లక్షల వ్యయంతో అంచనా సిద్ధం చేసి నిర్మాణం పూర్తి చేసినట్లు వివరించారు. గ్రామ అభివృద్ధికి మంత్రి కొలుసు పార్థసారథి సహకారం ఎంతో ఉందని, వారి ప్రోత్సాహంతో ఈ పనులు పూర్తయ్యాయని విక్టర్ బాబు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు దుర్గాప్రసాద్, శంకర్, లక్ష్మీ విక్టర్ బాబు, పామర్తి నరసయ్య, మడుపల్లి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన గ్యాస్ ధరలను తగ్గించి ప్రజలకు గ్యాస్ పూర్తిస్థాయిలో సరఫరా చేయాలి

**ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు జిల్లా**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏలూరు ఏరియా సమితి ఆధ్వర్యంలో సిపిఐ వందేళ్ళ వార్షికోత్సవాలను పురస్కరించుకొని గడప గడపకు సిపిఐ కార్యక్రమంలో భాగంగా ఏలూరు ఆర్.ఆర్. పేట పరిసర ప్రాంతాల్లో పార్టీ ఉద్యమ నిధి సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ మాట్లాడుతూ భారతదేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుని 101వ సంవత్సరంలో అడుగుపెట్టిన సందర్భంగా దేశవ్యాప్తంగా 100 ఏళ్ల శతాబ్ది వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించుకుంటున్నా మని తెలిపారు. ఈ 100 ఏళ్ల కాలంలో ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగ,కార్మిక,కర్షకుల హక్కుల కోసం అనేక ఉద్యమాలను భారతదేశంలో నడిపిన గొప్ప పోరాట చరిత్ర కమ్యూనిస్టు పార్టీ సొంతమని కొనియాడారు.




నరేంద్ర మోడీ అధికారం చేపట్టిన తర్వాత అనేక హామీలను ప్రజలకు ఇచ్చి వాటి అమలుకు ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదని ఎద్దేవా చేశారు. దేశంలో కార్మికులు అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా మార్చి కార్పొరేట్ కంపెనీల అనుకూల విధానాలను అనుసరిస్తుందని విమర్శించారు. మన దేశ అంతర్గత అంశాలపై అమెరికా చాలా ఇస్తున్న ఆధిపత్యానికి కనీసం సమాధానం ఇవ్వలేని పరిస్థితిలో నరేంద్ర మోడీ ఎన్డీఏ కూటమి వ్యవహరించడం దేశ ప్రజలను మరింత అయోమయానికి గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇరాన్,ఇజ్రాయిల్ యుద్ధ ప్రభావంతో పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో అమెరికా అవలంబిస్తున్న దుందుడుకు చర్యల వలన మన దేశంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులపై నరేంద్ర మోడీ కనీసం నోరు ఎందుకు

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగ ప్రభాకర్**

మెదపడం లేదని ప్రశ్నించారు. పశ్చిమాసియాలో యుద్ధ ప్రభావంతో మన దేశంలో గ్యాస్ ధరలు విపరీతంగా పెంచి ప్రజలపై అధిక భారాలు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేద, మధ్యతరగతి ప్రజలు, చిన్న చిన్న వ్యాపారస్తులు, గ్యాస్ కొరత వలన, అధిక ధరల వలన ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ సహాయ కార్యదర్శి అడ్డగర్ల లక్ష్మీ ఇందిరా, కురెళ్ళ వరప్రసాద్, కార్యవర్గ సభ్యులు కొల్లూరి సుధారాణి, మావూరి విజయ, కొండేటి రాంబాబు, బళ్ల కనకదుర్గారావు, లక్కోజు జగదీశ్వరి, ఉప్పులూరి లక్ష్మి, భవాని, రంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## జగజ్జీవన్ రామ్ విగ్రహం తొలగించకుండా, అధికారులే చర్యలు తీసుకోవాలి



**ప్రజాభూమి ప్రతినిధి - తాళ్లపూడి**

తాళ్లపూడి లోని జగజ్జీవన్ రామ్ విగ్రహ తొలగింపు తగదని, కోర్ట్ నుంచి వెలువడ్డ ఉత్తర్వులు కు అధికారులే తగిన సమాధాన మియ్యాలని విగ్రహ తొలగింపు నిలుపుదల చేయాలని ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు బయ్యారపు రాజేశ్వరరావు మాదిగ తో పాటు పలువురు నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన తాళ్లపూడి లో గల భారత దేశ ఉప ప్రధాని, మాదిగ జాతి దైవమైన బాబు జగజ్జీవన్ రాం విగ్రహాన్ని తొలగించా లంటూ కోర్ట్ ఉత్తర్వులు వచ్చిన నేపథ్యం లో తాళ్లపూడి లో ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించుకున్నారు. తాళ్లపూడి కి చెందిన గోలి శ్రీనివాసరావు అనే వ్యక్తి తన స్థలం ఎదురుగా ఉన్న ఆర్ అండ్ బి స్థలంలో గల విగ్రహాన్ని తొలగించాలంటూ కోర్ట్ కెళ్లటం తో విగ్రహాన్ని తొలగించాలంటూ కోర్ట్ ఉత్తర్వులు వెలువడ్డాయి. అవి అమలు కాకపోవడం తో జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేయటం తో విగ్రహాన్ని తొలగింపు విషయం పై అధికారులు తర్జన భర్జనలు మొదలుపె ట్టారు. ఈ నేపథ్యం లోనే బుధవారం ఎం. ఆర్.పి.ఎస్ అద్వర్యం లో సమావేశమయ్యారు. ఈ మేరకు తహసిల్దార్ కు, పోలీసులకు ఓ వినతి పత్రాన్ని అందించినట్లు తెలిపారు. విగ్రహన్ని తొలగించకుండా చూడాల్సిన బాధ్యత అధికారులు దేనని లేకుంటే ప్రజా సంఘాలు, ఎం.ఆర్.పి.ఎస్ తీసుకునే నిర్ణయం పై కార్యాచరణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం లో గెడ్డం వినోద్, ముప్పిడి దానియేలు, తాళ్లపూడి లోని ఎం.ఆర్.పి.ఎస్ అభిమానులు హాజరయ్యారు. రాచర్ల చిట్టిబాబు, కొండ్రు రామయ్య, కోప్పాక బాబూరావు, కొండమంచిలి విజయ కుమార్ తదితరులున్నారు.

## పెదపాడులో సామూహిక పుస్తక పఠనం



**ప్రజాభూమి ప్రతినిధి - పెదపాడు**

పెదపాడు జిల్లా పరిషత్ హై స్కూల్ లైబ్రరీలో ఆంధ్ర ప్రదేశ్ గ్రంథాలయ పునరుజ్జీవన ఉద్యమ వేదిక ఆధ్వర్యంలో సామూహిక పుస్తక పఠన కార్యక్రమం నిర్వహించారు. పిల్లలు పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకో వడం ద్వారా నైతిక విలువలను పెంపొందించుకోవచ్చని భాషను మెరుగుపరచుకోవచ్చని మేధస్సును మెరుగుపరుచుకోవచ్చని పిల్లలకు గ్రంథాలయ ఉద్యమ కార్యకర్తలు ఉపాధ్యాయులు తెలియచెప్పారు. ఆం ధ్ర ప్రదేశ్ గ్రంథాలయ పునర్వికాస ఉద్యమం ద్వారా మీ చేతికి వచ్చిన పుస్తకాలను జాగ్రత్తగా భద్రపరచుకొని నిరంతరం చదవడంతో పాటు బాలసాహిత్యానికి విజ్ఞానదాయక అంశాలకు సంబంధించిన పుస్తకాలను మీరు కచ్చితంగా కొని చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో 50 మందికి పైగా విద్యార్థులు పాల్గొని పుస్తకాలను పఠిం చారు. పిల్లలు వారు చదివిన పుస్తకాలలోనూ అంశాలను ఈ సంద ర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా గ్రంథా లయ ఉద్యమ వేదిక కన్వీనర్ నాగాస్త్రం అరసం, రాష్ట్ర కార్యదర్శి బి.ఎన్. సాగర్, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఎస్, శ్రీనివాసరావు, జి విజయ, సిహెచ్ గోపాలకృష్ణ, షేక్ బాబూజీ, తలపంటి శ్రీనివాసరావు, ఎం వీరబాబు చంద్రశేఖర్, 6,7,8, తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు.

## కొత్తపేట నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**డా. బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాలు**

**ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవాన్ని కొత్తపేట నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా. బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వ ర్యంలో జరిగిన వేడుకల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. మొదటగా రావులపాలెం లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఆవి ష్కరించి, ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించు కుని కేక్ కట్ చేశారు. అనంతరం కొత్తపేట సెంటర్లో ఉన్న దివంగత మాజీ ముఖ్యమం త్రి వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. తదనంత



రం కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలు, పేషెంట్లు, వృద్ధులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జగ్గిరెడ్డి మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం నిరంతరం పనిచేస్తోందని తెలిపారు. అలాగే మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగిందని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, రాబోయే రోజుల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని మరింత బలంగా ప్రజల్లోకి తీసుకెళ్దామని పిలుపునిచ్చారు.

## ఉప్పలపాటి సత్యంకు మాగంటి బాబు నివాళి



**ప్రజాభూమి ప్రతినిధి - కామవరపుకోట**

మండలంలోని పాతూరుకు చెందిన సీనియర్ ఆయుర్వేద పశువైద్యులు ఉప్పలపాటి సత్యనారాయణ ( సత్యం ) కు మాజీ ఎంపీ, మాజీ మంత్రి మాగంటి బాబు నివాళులు అర్పించారు. గురువారం పాతూరులోని సత్యం దశదిన కర్మకు నాయకులతో కలిసి హాజరైన మాగంటి సత్యం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడంతో పాటు సత్యంకు మాగంటి ఫ్యామిలీపై ఉన్న ప్రేమ, అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. సత్యం కుమారుడు బాపిరాజు, మనవడు మండల వైఎస్సార్సీపీ యువజన నేత ఆరుమళ్ల ధర్మను పరామర్శించారు. పశు వైద్యంలో ఆయుర్వే పద్ధతులతో ఆయన నిష్ణాతుడు అన్నారు. ఉప్పలపాటి సత్యంకు నివాళులు అర్పించిన వారిలో సీనియర్ టిడిపి నాయకులు అబ్బూరి లక్ష్మీనారాయణ,మాజీ జడ్పీటీసీ ఘంటా సుధీర్బాబు, మాజీ ఉపసర్పంచ్ నెక్కలపు సూర్యనారాయణ, పార్టీ సీనియర్ నాయకులు కొయ్యగూర వెంకటేష ( స్వామినాథం), కాసన్నేని శ్రీహరి ( బుడ్డియ్య) తదితరులు ఉన్నారు.

## ఆకివీడులో ఘనంగా వైస్సార్సీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ప్రజాభూమి ప్రతినిధి - ఆకివీడు**

వైస్సార్ కాంగ్రెస్ పార్టీ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉండి నియోజకవర్గం ఆకివీడు మండల వైయస్సార్ సెంటర్ నందు వైస్సార్సీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు అంబటి రమేష్, నగర పంచాయతీ చైర్పర్సన్ శ్రీమతి జామి హైమావతి, గుండా సుందర రామి నాయుడు, మోరా జ్యోతి, వంగా జ్యోత్స్న, గాలి సామ్రాజ్యం, దొడ్డి జగదీష్, పడాల శ్రీనివాస్ రెడ్డి, అద్దంకి ప్రసాద్, మన్నే లలిత దేవి, గుండుగొల్లు సావిత్రమ్మ, కుంకట్ల దానయ్య, బొక్కా శ్రీనివాస్, ఊడిగ శ్రీను, వీఎ.. అలీ, వీఎ. జక్కి, కేశిరెడ్డి దిలీప్, కేశిరెడ్డి దుర్గయ్య, అందే రాజబాబు, కురేళ్ళ పౌలు, గుర్రం హరి, పులవర్తి లక్ష్మణ్, తోట శివాజీ, తిప్పా దుర్గాభవాని, శలా ఫణి కుమార్, గోబేరు వెంకటరమణ, యర్రా కేశవ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 22న వీరవాసరంలో రాష్ట్ర స్థాయి ఆక్వా రైతుల సమావేశం విజయవంతం చేయాలి

**ప్రజాభూమి ప్రతినిధి,పాలకొల్లు**

పశ్చిమగోదావరి జిల్లా వీరవాసరంలో ఈనెల 22వ తేదీన తులసీ కన్వెన్షన్ కళ్యాణ మండపంలో ఆదివారం ఉదయం 9 గంటలకు రాష్ట్ర స్థాయిలో జరిగే ఆక్వా రైతుల సమావేశంకు అత్యధిక సంఖ్యలో రైతులు తరలివచ్చి విజయవంతం చేయాలని జై భారత్ క్షీరా రామ ఆక్వా రైతు సంఘం అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు కోరారు. పాలకొల్లు ఎస్ఎస్ కళ్యాణ మండపంలో గురువారం జరిగిన తూర్పు, పశ్చిమగోదావరి, కృష్ణ జిల్లాల ఆక్వా రైతు సంఘాల కార్యవర్గ సమావేశంకు గాంధీ భగవాన్ రాజు అధ్యక్షత వహించి మాట్లాడారు. ఆక్వా రైతులు ప్రాసెసింగ్, ఫీడ్ ప్లాంట్స్ దళారులు చేతిలో తీవ్రంగా



నష్టపోతున్నారని వారి భారి నుంచి రైతులను కాపాడాలని ఆయన ప్రభుత్వంను డిమాండ్ చేశారు. రైతులకు ఇబ్బంది లేకుండా క్వాలిటీ సిడ్ ఇచ్చేలాగా ప్రభుత్వమే బాధ్యతలు తీసుకోవాలని కోరారు. ఆక్వా రైతులకు సబ్సిడీ విద్యుత్తు ఇంకా 30 శాతం మందికి రావాలని రైతులందరికీ వచ్చే విధంగా చూడాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం రూ.2500 కోట్లు ఆక్వా రంగానికి సబ్సిడీ ఇస్తున్నారని చెబుతున్నప్పటికీ అది రైతులు వరకు చేరడం లేదని రైతులకు ఏరియేటర్స్ తదితర పరికరాలకు సబ్సిడీ అందజేయాలని ఇందుకు రాష్ట్ర ప్రభుత్వమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఏప్రిల్ మే నెలలో క్రాప్ గ్యాప్ ను రాష్ట్ర ప్రభుత్వమే ప్రకటించి అమలు చేసి ఇందుకోసం జీవో కూడా తీసుకురావాలని కోరారు. దీనివల్ల విద్యుత్తు రాష్ట్ర ప్రభుత్వానికి ఖర్చు తగ్గుతుందని, అలాగే రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు. ఇకపై ఆక్వా రైతుల మీటింగ్లకు రాని రైతుల పై కూడా చర్యలు

- ఏప్రిల్,మే నెలలకు క్రాప్ గ్యాప్ ప్రభుత్వమే ప్రకటించాలి
- కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ రైతాంగానికి నేరుగా అందించాలి
- సంఘ అధ్యక్షులు గాంధీ భగవాన్ రాజు

ఉంటాయని తెలిపారు. ఆక్వా రైతుల సమైక్యత వర్ధిల్లాలని, సిండికేట్లు నశించాలని నినాదాలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సిండికేట్లను కట్టడి చేయకపోతే ఆక్వా రైతులు రోడ్డున పడాల్సి వస్తుందని తెలిపారు. సంఘనేతలు సుబ్బ రాజు, మల్ల రాంబాబు, బోనం చిన బాబు, అంగర విజయప్రసాద్, పెన్మెత్స సత్యనారా యణ రాజు మాట్లాడారు. అధిక సంఖ్యలో తూర్పు,పశ్చిమ, కృష్ణా జిల్లాల ఆక్వా రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## 'కోట' మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**ప్రజా భూమి ప్రతినిధి - కామవరపుకోట**

కామవరపుకోట మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం కామవర పుకోట మండల కేంద్రంలో మండల కన్వీనర్ రాయింకుల సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముం దుగా స్వర్గీయ డా వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెం డాను ఆవిష్కరించిన మండల అధ్యక్షులు రాయంకుల సత్యనారాయణ. ఈ కార్యక్రమం లో అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు, గ్రామ సర్పంచులు అందరు ఎంపీటీసీలు అందరూ గ్రామ పార్టీ పరిశీలకులు జిల్లా మండల నియోజకవర్గ స్థాయి పదవులు పొందిన వారందరు పాల్గొన్నారు.

# ఏలూరు పారిశ్రామిక అభివృద్ధి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి

## ముఖ్యమంత్రి సమావేశంలో జిల్లా కలెక్టర్ కె.వెట్రీ సెల్వి

**ప్రజా భూమి ప్రతినిధి - ఏలూరు జిల్లా**
ఏలూరు జిల్లాలో పారిశ్రామికాభివృద్ధిలో భాగంగా పరిశ్రమలు, ఎంఎస్ఎంఈ యూనిట్ల ఏర్పాటుతో పాటు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను పెద్దఎత్తున ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబునాయుడుకు తెలియజేసారు. రాష్ట్ర సచివాలయంలో జిల్లా కలెక్టర్ల సదస్సు రెండవ రోజు గురువారం ఏలూరు జిల్లాలో పారిశ్రామికాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను రాష్ట్ర ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి తెలియజేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటులో భాగంగా సెర్ప్ సహాయంతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాట్లకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రధానమంత్రి జన్ మన్ కార్యక్రమంలో భాగంగా పోలవరం నియోజకవర్గంలోని పాపికొండల గిరిజన ప్రాంతాలలో పేద గిరిజనులకు ఇళ్ళు మంజూరయ్యాయని, అభయారణ్య పరిధి అని అటవీ శాఖ వారు ఇళ్ల నిర్మాణానికి, కనీసం త్రాగునీరు అందించేందుకు కూడా అనుమతి మంజూరు చేయడం లేదన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ పారిశ్రామిక, పర్యాటక రంగాలలో అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు.ఏలూరు జిల్లాలో భూముల ధరలు ఎక్కువగా ఉన్నందున పరిశ్రమలకు ల్యాండ్ పూలింగ్ విధానంలో భూసేకరణకు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా కోకోసిటీ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే పిపిపి విధానంలో భూసేకరణకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రీన్ ఫీల్డ్ హై వే ల ఏర్పాటులో భాగంగా నెంబర్ 16 జాతీయ రహదారికి సమాంతరంగా ఖరగ్ పూర్ నుండి అమరావతి వరకు గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణ డిజైన్ ను ముందుగా పరిశీలించి, ఆ ప్రాంతాలలో పారిశ్రామికవాడలు ఏర్పాటుకు ముందుగానే భూ సేకరణకు భూములను గుర్తించాలన్నారు. గిరిజన ప్రాంతాలలో ప్రధానమంత్రి జన్ మన్ కార్యక్రమంలో ఇళ్ళు నిర్మాణాలకు, రోడ్లు త్రాగునీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అటవీ శాఖ, జిల్లా



యంత్రాంగం కలిసి చర్చించి చర్యలు తీసుకోవాల్సిందిగ తెలిపారు.

## అమలకు నోచుకోని హామీలతో అధికారులు.. నిరాశ నిస్పృహల్లో టైలర్లు



**ప్రజాభూమి ప్రతినిధి - వేలేరుపాడు**
వేలేరుపాడు మండలంలో టైలరింగ్ ని నమ్ముకొని జీవిస్తున్న ఎంతోమందికి పిఎం విశ్వకర్మలో శిక్షణ పొందితే టైలర్లకు కావలసిన అన్ని రకాల కిట్లు ఉచితంగా అందిస్తామని పేర్కొనడంతో ఐదు రోజులు భీమవరంలో శిక్షణ పొందడం జరిగిందని, ఇది జరిగే రెండు సంవత్సరాలు కావస్తున్న నేటికీ తమకు ఇచ్చిన హామీని అమలు చేయలేదని నిరాశతో ఎదురు చూస్తూ ఉన్నామని ట్రైలర్లు తమ గోడు పాత్రికేయులు ముందు వెళ్ళబుచ్చారు. మండలంలో పలువురు టైలర్స్ కు పీఎంవిశ్వకర్మలో భాగంగా శిక్షణ అనంతరం ఇవ్వవలసిన కిట్ నేటికీ ఇవ్వలేదని వెంటనే అవి ఇప్పించాలని స్థానిక టైలరింగ్ యూనియన్ నాయకులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా విలేకరులకు వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేశారు. పీఎం విశ్వకర్మలో భాగంగా భీమవరంలో ఐదు రోజులు శిక్షణ ఇచ్చారని అన్నారు. అనంతరం టైలరింగ్ కిట్ ఇస్తామని తెలిపారన్నారు. ఇది జరిగి రెండు సంవత్సరాల అయినప్పటికీ నేటికీ కిట్ ఇవ్వలేదని అన్నారు. కొద్దిరోజుల క్రితం శిక్షణ తీసుకున్న కుక్కునూరుకు సంబంధించిన టైలరింగ్ వారికి కిట్ ఇచ్చారని పేర్కొన్నారు.మాకు రావాల్సిన కిట్ ఏమైందని ప్రశ్నించారు. గతంలో శిక్షణ ఇచ్చిన వారికి ఫోన్ ద్వారా అడగగా వారు ఉద్యోగం మానేశామని మాకు తెలియదని సమాధానం చెప్పారనీ అన్నారు. ఇప్పటికైనా మాకు ఎంతో అవసరమైన టైలరింగ్ కిట్టు శిక్షణ తీసుకున్నా మా అందరికీ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో, కురిమెళ్ళ కృష్ణ, మహమ్మద్ జాఫర్ ఖాన్, అక్బర్ హుస్సేన్, అరవ రాబర్ట్, షేక్ అజ్జి తదితరులు పాల్గొన్నారు.

## జీలుగుమిల్లిలో ఘనంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం

**ప్రజాభూమి ప్రతినిధి - జీలుగుమిల్లి**
వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జీలుగుమిల్లి మండల కేంద్రంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం దివంగత నేత, డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రచార విభాగం అధ్యక్షులు కుమ్మరి నాగేంద్ర (టోని), జడ్పిటిసి మల్లం వసంతరావు మాట్లాడుతూ పార్టీ స్థాపించి 16 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కార్యకర్తలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వైసిపి రాష్ట్ర సమాచార హక్కు చట్టం కార్యదర్శి తగరం రాంబాబు మాట్లాడుతూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతి పేదవాడి సొంత పార్టీ అని, కార్యకర్తల ఆత్మగౌరవాన్ని కాపాడే పార్టీ



అని కొనియాడారు. 2011 మార్చి 12న వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ప్రజాపక్షాన నిలబడి పార్టీని స్థాపించారని, నాటి ఉపఎన్నికల నుంచి 2019లో 151 స్థానాల అఖండ మెజారిటీ వరకు పార్టీ సాధించిన విజయం రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందన్నారు. కులమతాలకు అతీతంగా ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను అందించిన ఘనత జగన్ కే దక్కుతుందని పేర్కొన్నారు.?2029 లక్ష్యంగా ముందుకు సాగుదాం అని అన్నారు మండల పార్టీ ప్రెసిడెంట్ సందా ప్రసాద్ మాట్లాడుతూ స్థానికంగా కూటమి నాయకులు ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా, కార్యకర్తలు ధైర్యంగా ఎదుర్కోవాలని నేతలు పిలుపునిచ్చారు. చిత్తశుద్ధితో పనిచేసి 2029 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని, మన నాయకుడు జగన్ మోహన్ రెడ్డిని,మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు ని అఖండ మెజారిటీతో గెలిపించుకోవడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని కోరారు. ఈ వేడుకల్లో జిల్లా కమిటీ సభ్యులు బోధ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు ఉప్పల రాంపండు, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు సున్నం సురేష్, సర్పంచ్‌లు సిర్రి జగదాంబ, సున్నం వరలక్ష్మి (రాసన్నగూడెం) జీలుగుమిల్లి మండల ఆర్టిఐ అధ్యక్షులు గుమ్మల దుర్గారావు పార్టీ నాయకులు సాయి, భాస్కర్, మహేష్, ఆకుల రవి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## బైకుల సోరీ కేసులో ముగ్గురు వ్యక్తులు అరెస్ట్

### 7 బైకులు స్వాధీనం



**ప్రజా భూమి ప్రతినిధి - ఏలూరు జిల్లా**
రాత్రిపూట గేటు తాళాలు పగలగొట్టి మోటార్ సైకిళ్లు దొంగిలించిన ముగ్గురు నిందితులు అరెస్టు చేసి వారి వద్ద నుంచి 7 బైకులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. ఏలూరు జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు ఏలూరు డి.ఎస్.పి డి, శ్రావణ్ కుమార్ పర్యవేక్షణలో ప్రత్యేక పోలీసు బృందం దర్యాప్తు చేపట్టింది. అందులో భాగంగా ఏలూరు పట్టణంలోని పవర్‌పేట ప్రాంతంలో ఉన్న (డిఎన్టి) బాలుర వసతిగృహం సెల్లార్‌లో గేటు తాళం పగలగొట్టి మోటార్ సైకిల్ దొంగతనం జరిగిన ఘటనపై పోలీసులు వేగంగా స్పందించి ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. తంగెళ్ళ మూడి సెంటర్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు పట్టుకుని విచారించగా, పవర్‌పేటలో జరిగిన బైక్ చోరీతో పాటు ఏలూరులోని మరికొన్ని ప్రాంతాల్లో కూడా బైకులు దొంగిలించినట్లు ఒప్పుకున్నారు. నిందితుల వద్ద నుండి మొత్తం 7 మోటార్ సైకిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.
**నిందితులు:** చిల్లా విజయ్ కుమార్ (36) కలపర్రు గ్రామం, తుతిక శ్రీనివాస్ (45) తాపీ మేస్త్రీ కాలనీ, ఏలూరు. బొమ్మసాని లక్ష్మీ శ్రీనివాస్ (46) చింతగుంటపాలెం, మచిలీపట్నం ముగ్గురిపై కేసు నమోదు అయింది. తదుపరి విచారణ నిమిత్తం కోర్టు హాజరు పరిచినట్లు తెలిపారు.

## పాలకొల్లు లో ఘనంగా వైస్సార్సీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు**
వైస్సార్ కాంగ్రెస్ పార్టీ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పాలకొల్లు నియోజకవర్గం లోని పార్టీ కార్యాలయం నందు వైస్సార్సీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. వేడుకల్లో పాలకొల్లు నియోజకవర్గ ఇంచార్జ్ గుడాల గోపి, మాజీ ఎమ్మెల్సీ, జడ్పీ మాజీ చైర్మన్ మేకా శేషబాబు, మాజీ ఎస్సీ కమిషన్ మెంబెర్ చెల్లం ఆనంద్ ప్రకాష్, డీసీఎంస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ విభాగం సంయుక్త కార్యదర్శి మామిడి శెట్టి చిట్టిబాబు, టౌన్ ప్రెసిడెంట్ కోరాడ శ్రీను గారు,డీటీడీసీ బాబు, కర్ర జయ సరిత, మద్దా చంద్ర, జోగాడ ఉమా మహేశ్వరావు,పెచ్చేటి లక్ష్మి విమల, గవర బుజ్జి, జోగి వెంకటేశ్వర రావు, జోగి వడ్డీ కాసులు, కవురు గాంధీ, గంటా వెంకన్న, శీలం సూరిబాబు, కవురు రాంపండు, మోర్త గిరీష్, కట్టా డాక్టర్ బాబు, దేశంశెట్టి రాము, దేవరీపల్లి సత్తిబాబు, సన మండ వీరాస్వామి, దొమ్మేటి శ్రీను, దొమ్మేటి లోకేష్, దైవ కృప, అంగర రమేష్, బందెల నరేష్, మట్టా సుబ్రహ్మణ్యం, అధిక సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ఆర్&ఆర్ కాలనీల నిర్మాణ పనులను పరిశీలించిన ఏపీఈడబ్ల్యూఐడీ చైర్మన్ రాజశేఖర్

**ప్రజాభూమి ప్రతినిధి - జీలుగుమిల్లి**
ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న పునరావాస ఆర్‌డఆర్ గృహాల నిర్మాణ పనులను సంస్థ చైర్మన్ రాజశేఖర్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ములగలంపల్లి, రౌతుగూడెం మరియు కరుటూరు గ్రామాల్లో జరుగుతున్న పనుల పురోగతిని ఆయన అధికారులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, నిర్వాసితుల కోసం నిర్మిస్తున్న ఈ గృహాలను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత



గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఈడబ్ల్యూఐడీసీ డైరెక్టర్ పెండ్యాల రమాదేవి, డీఈ కోటేశ్వరరావు, ఏఈ రంగనాథన్ మరియు ఇతర ఫీల్డ్ ఇంజనీర్లు పాల్గొన్నారు. పనుల నాణ్యతను పరిశీలించిన అనంతరం, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని చైర్మన్ ఇంజనీరింగ్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## పి4 టీంతో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సమీక్ష సమావేశం

**ప్రజాభూమి ప్రతినిధి - జీలుగుమిల్లి**
పోలవరం నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాల అమలును మరింత సమర్థవంతంగా చేపట్టే పి4 టీంతో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ పథకాలు ప్రజలకు పారదర్శకంగా, వేగంగా చేరే విధంగా అధికారులు మరియు టీం సభ్యులు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు. ఈ సమీక్షలో ముఖ్యంగా పీజీఆర్ఎస్ (పీజీర్స్) ద్వారా వచ్చే ప్రజల ఫిర్యాదుల పరిష్కారం, పి4 కార్యక్రమాల అమలు తీరు, కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ (కేపీ), పి4 వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించనున్న తొలి సభ ఏర్పాట్లు, అలాగే రాష్ట్ర స్థాయిలో నియోజకవర్గ ర్యాంకింగ్ మెరుగుపర్చడానికి తీసుకోవాల్సిన చర్యలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రతి కార్యక్రమం సమయానికి పూర్తి కావాలని, ప్రజలకు ఉపయోగపడే విధంగా అమలు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజల



సమస్యలను వేగంగా పరిష్కరించడం ద్వారా ప్రభుత్వంపై ప్రజల్లో నమ్మకం పెరగాలని, అందుకు పి4 టీం సభ్యులు చురుకుగా పనిచేయాలని ఎమ్మెల్యే బాలరాజు తెలిపారు. అనంతరం నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలు, జరుగుతున్న పనులు మరియు ప్రభుత్వ పథకాల సమాచారాన్ని ప్రజలకు చేరవేసే ఉద్దేశంతో రూపొందించిన "స్వర్ణ పోలవరం" బులిటెన్‌ను ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యంగ్ ప్రొఫెషనల్ జె. జగదీశ్వరరావు, విజన్ టీం సభ్యులు జి. దుర్గాప్రసాద్, సాయి రాజేంద్ర, శరత్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపులి భయంతో భయాందోళనతో ఉన్న గిరిజన గ్రామాల ప్రజలకు మనోధైర్యం కల్పిస్తున్న ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా

**ప్రజాభూమి ప్రతినిధి - ప్రత్తిపాడు**
కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం లోని పెద్దమల్లాపురం,శృంగధార గ్రామ పరిసరాల్లో పులి సంచరిస్తున్న నేపథ్యంలో ఆ ప్రాంతాలకు వెళ్లి ఫారెస్ట్ అధికారులు చేస్తున్న ఏర్పాట్లను స్వయంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా గురువారం పరిశీలించారు. పెద్దపులి వలన ఏవిధమైన నష్టం వాటిల్లకుండా ఆ పులిని త్వరగా గుర్తించి సురక్షిత ప్రాంతానికి తరలించాలని అధికారులను ఎమ్మెల్యే సత్యప్రభ రాజా సూచించారు.

## ఆగిరిపల్లి మండలంలో ఓటరు జాబితాల పరిశీలన

### 18న పంచాయతీల్లో ప్రదర్శన




**ప్రజాప్రతినిధి - ఆగిరిపల్లి**
రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు ఆగిరిపల్లి మండలంలోని అన్ని పంచాయతీల పరిధిలో ఓటరు జాబితాల పరిశీలన కొనసాగుతున్నట్లు మండల పీఓపీఆర్డీ ఆనంద్ బాబు తెలిపారు. పంచాయతీ కార్యదర్శుల ద్వారా ప్రతి గ్రామంలో ఓటరు వివరాలను వెరిఫై చేస్తూ, పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన అన్ని పార్ట్ నంబర్లు సరిగా ఉన్నాయా లేదా అనేది పరిశీలించి అవసరమైన సవరణలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రక్రియ పూర్తైన అనంతరం ఏలూరు జిల్లా పంచాయతీ అధికారి ఆమోదం పొందిన తర్వాత ఈ నెల 18వ తేదీన మండలంలోని అన్ని పంచాయతీలలో ఓటరు జాబితాలను ప్రజల పరిశీలన కోసం ప్రదర్శించనున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రజలు తమ వివరాలను పరిశీలించి ఎలాంటి తప్పులు ఉంటే తెలియజేయాలని సూచించారు.

## మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి సమస్యలు తెలియజేయాలి

- మహిళా జన్ సున్వాయి లో పెండింగ్ అర్జులలో 25 అర్జీలు పరిష్కారం
- జన్ సున్వాయ్ లో భాగంగా 14 అర్జీలను స్వీకరించడం జరిగింది
- మహిళా జన్ సున్వాయ్ ద్వారా మహిళలకు సత్వర న్యాయం
- ధైర్యంగా ముందుకు వచ్చి సమస్యలు తెలియజేయాలి
- చైర్ పర్సన్ రాయపాటి శైలజ

**ప్రజాభూమి ప్రతినిధి - రాజమహేంద్రవరం**
మహిళలకు సత్వర న్యాయం అందించాలనే ఉద్దేశంతో మహిళా జన్ సున్వాయి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, మహిళలు ముందుకు వచ్చి తమ సమస్యలను ధైర్యంగా తెలియజేయాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ రాయపాటి శైలజ కోరారు. గురువారం రాజమహేంద్రవరం ఆర్ అండ్ బి అతిథి గృహంలో రాష్ట్ర మహిళా కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా జన్ సున్వాయి కార్యక్రమానికి హాజరైన అనంతరం ఆమె పాత్రికేయులతో మాట్లాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంను సందర్భంగా ఈ నెల 9 నుండి 13 వరకు దేశవ్యాప్తంగా మహిళా జన్ సున్వాయి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా నేడు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికే నెల్లూరు, గుంటూరు, విజయవాడలో కార్యక్రమాలు నిర్వహించామని, శుక్రవారం విశాఖపట్నంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళల ఫిర్యాదుల పరిష్కారానికి జన్ సున్వాయ్ కార్యక్రమం మహిళా సమస్యల పరిష్కారానికి రాష్ట్ర మహిళా కమిషన్ ప్రత్యేక చర్యలు, మహిళల అర్జీలపై సమీక్ష – త్వరిత పరిష్కారానికి చర్యలు మహిళల రక్షణ, న్యాయం కోసం జన్



సున్వాయ్ కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా 13 ఉమ్మడి జిల్లాల పరిధిలో నిర్వహిస్తున్నామని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ రాయపాటి శైలజ తెలియ చేశారు. కమిషన్‌కు వచ్చిన ఫిర్యాదులపై సంబంధిత శాఖలు తీసుకున్న చర్యలను సమీక్షించి, బాధితులతో మాట్లాడి ఆయా సమస్యలను సంతృప్తికరంగా పరిష్కారమైన కేసులను ముగిస్తున్నామని తెలిపారు. కుటుంబ సమస్యలు, మహిళలపై వేధింపులు, పనిచేసే చోట వేధింపులు, ఆస్తి తగాదాలు వంటి అంశాలపై అర్జీలు అందినట్లు తెలిపారు. మహిళలకు మెరుగైన సేవలు అందించేం దుకు వెబ్‌సైట్, క్యూ ఆర్ కోడ్ అందుబాటులోకి తీసుకువస్తున్నామని, సఖి వన్ స్టాప్ సెంటర్ టోల్ ఫ్రీ నంబర్ 181 పై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. పోలీసు, న్యాయ శాఖ, స్త్రీ శిశు సంక్షేమం తదితర శాఖలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి బాధితులకు త్వరితగతిన న్యాయం అందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పీడీ టి . శ్రీదేవి, కోనసీమ అదనపు ఎస్పీ ప్రసాద్, కాకినాడ ఎస్‌బీ డీఎస్పీ కె.వి. సత్యనారాయణ, రాజమహేంద్రవరం ఉమెన్ పోలీస్ స్టేషన్ సీఐ మంగాదేవి, ఇతర సమన్వయ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అమలాపురంలో వైసిపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ప్రజాభూమి ప్రతినిధి - అమలాపురం**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం ప్రజా పక్షాన పోరాటానికై ఎన్నో సవాళ్లను ఎదుర్కొని మహానేత ఆశయ సాధనే లక్ష్యంగా ఆవిర్భవించిన



వైఎస్ఆర్ సీపీ జనం గుండెల్లో నాటుకు పోయిన పార్టీ అని డాక్టర్ పినిపే శ్రీకాంత్ అన్నారు. అమలాపురం నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి జెండా ఎగరవేసి కేకు కట్ చేశారు. డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ పేదల సంక్షేమానికే వైఎస్ఆర్సిపి ఆవిర్భంచందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు ,

## ఇంటి పన్నులు 100 శాతం వసూలు చేయాలి : ఈవోపీఆర్డి ఆనందబాబు

**ప్రజాభూమి ప్రతినిధి - ఆగిరిపల్లి**
ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయతీలలో ఇంటి పన్నులను ఈ నెల 20వ తేదీ లోగా 100 శాతం వసూలు చేయాలని పంచాయతీ కార్యదర్శులకు ఆగిరిపల్లి మండల ఈవోపీఆర్డి ఆనందబాబు ఆదేశించారు. కమిషనర్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామపంచాయతీలో పన్నుల వసూలును వేగవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో బకాయిలు లేకుండా వసూళ్లు పూర్తి చేయాలని తెలిపారు. అందుకోసం గ్రామ పంచాయతీలలోని వివోలను, సచివాలయ సిబ్బందిని వినియోగించుకొని పన్నుల వసూలు చేపట్టాలని కార్యదర్శులకు సూచించారు. మండల ప్రజలందరూ సకాలంలో ఇంటి పన్నులు చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలని ఆనందబాబు కోరారు.

